# పరిచర్యా వరములు

# THE MINISTRY GIFTS

**By:**

రచన :

**ఎ. యల్. గిల్**

# పరిచర్య వరములు

రచన:

**A.L. గిల్** (హూస్టన్ , అమెరికా)

# పాఠము - 1

# పరిచర్యా వరములు

## పరిచయము

### ఐదు విధముల పరిచర్యలు

యేసు ప్రభువు లోకమును విడిచి వెళ్ళినపుడు సంఘముకు ఈవులను అనుగ్రహించెనని పరిశుద్ధుడైన పౌలు ఎఫెసీ పత్రికలో చెప్పియున్నాడు. వీటిని పరిచర్యావరములంటారు.

ఎఫెసీ. 4 : 8, 13 "అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అనుగ్రహించెనని చెప్పబడి యున్నది".

ఆయన "కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను."

ఈ వరములు ఆయన పరమునకు ఆరోహణమైనప్పుడు అనుగ్రహించబడినవి గాబట్టి ఈ ఐదు పరిచర్యలను "క్రీస్తు ఆరోహణ వరములు" అని కూడా పిలుస్తారు.

పరిచర్యావరము లేవనగా :-

అపొస్తలులు

ప్రవక్తలు

సువార్తికులు

కాపరులు

ఉపదేశకులు

ఈ పరిచర్యా వరములను మనుష్యులు పోగొట్టు కోవాలని దేవుని ఏర్పాటుకాదు. అవి ఉపండవలసిన సరియైన స్థానంలోనికి దేవుడు వాటిని పునః స్థాపితము చేయుచున్నాడు. యేసు ప్రభువు సంఘమునకు దయచేసిన ఈ ఐదు పరిచర్యా వరాలనే, అయిదు విధములైన పరిచర్యా ధర్మనములు అని కూడా అంటున్నాము.

## సంఘము చేయవలసిన పని

"నా సంఘమును కట్టుదును" అని ప్రభువు పలికెను. (యేసు సంఘమును కట్టుచున్నాడు గాని మనుష్యులను కాదు.) తరువాత ఆయన తన సంఘాన్ని ఈ విధంగా వర్ణించాడు. అది విజయవంతమైన సంఘము ద్వారము ముందు పాతాళ ద్వారములు (సాతాను రాజ్యమంతా) నిలవ నేరదని చెప్పెను.

మత్తయి 16:18. "మరియు నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములను దాని యెదుట నిలవ నేరవని నేను నీతో చెప్పుచున్నాను." అని యేసు చెప్పెను. ఈనాడు యేసు ప్రభువు తన సంఘమును కట్టుటకై చేయుచున్న ప్రాముఖ్యమైన కార్యమేమంటే ఐదు విధాలైన పరిచర్యా ధర్మములను సంఘములో స్థాపించుటే.

క్రీస్తు శరీరమైన సంఘములో ప్రతి విశ్వాసియు అవయవముగా నున్నాడు. అతడు అన్ని అవయవములలో ఐక్యత చెంది. భూమిపై దేవుని రాజ్యమును బలవంతముగా వ్యాప్తి చెందించుటకై తక్కిన అవయవములన్నిటితో కూడి తన పని చేయుచుండవలెను. అదే జయించే సంఘమని దేవుని వాక్యము వెల్లడించుచున్నది.

రెండు వేల సంవత్సరాల క్రితము యేసు ప్రభువు ఈ భూమిపై ఏయే కార్యములు నెరవేర్చి యున్నాడో, ఆ కార్యములనే సంఘములో ప్రతి విశ్వాసియు జరిగించవలెనని యేసు ప్రభువు ఏర్పరచి యున్నాడు. ఇది దేవుని వాక్యము వెల్లడించే అద్భుత సత్యము! ప్రతి విశ్వాసి పరిచర్యలో ప్రాముఖ్యమైన పనిని కలిగి యున్నాడు. లేదా యేసు కట్టచున్న సంఘసేవలో పనిని కలిగియున్నాడు.

యోహాను 14:12 "నేను నా తండ్రి యొద్దకు వెళ్ళు చున్నాను గనుక, నేను చేయు క్రియలు నా యందు విశ్వాస ముంచువాడును చేయును. వాటి కంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాను".

తాను చేసిన క్రియలు చేయుట కొరకై ఆయన ఈ లోకములో నున్నప్పుడు పన్నెండుమందికి తర్ఫీతునిచ్చి పంపెను.

మత్తయి 10:1 "ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్ళగొట్టుటకును, ప్రతి విధమైన రోగమును, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుటకును, వారికి అధికారమిచ్చెను". మత్తయి 10:7,8, "వెళ్ళుము – పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి. రోగములను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి. ఉచితముగా పొందితిరి. ఉచితముగా ఇయ్యుడి."

## దేవుని ఏర్పాటు

"పరిచారకులు" అని చెప్పబడిన కొద్దిమంది మాత్రమే యేసు ప్రభువు చేసిన క్రియలు చేయగలరని మనం చాలాకాలం తలంచాము. పరిచర్యా కార్యాలన్ని వారి చేతుల ద్వారా మాత్రమే జరగాలని మనము ఎంచాము.

## పరిచర్యా వరములు

అయితే యేసు ప్రభువు అంతకంటే శ్రేష్ఠమైన ఏర్పాటును చేసియున్నాడు. ఆయన తండ్రి యొద్దకు ఆరోహణమైనప్పుడు, అపొస్తలులను, ప్రవక్తలను, సువార్తికులను, కాపరులను, ఉపదేశకులను మనికిచ్చియున్నాడు. ప్రతి పరిచర్యకూ లక్ష్య మొక్కటే. వారు ఈ క్రింది కార్యలు చెయ్యాలి.

పరిచర్య ధర్మశము జరిగించుటకు పరిశుద్ధులను సిద్ధ పర్చుట
క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందునట్లు చేయుట
విశ్వాస విషయములో సంఘము ఏకత్వము పొందునట్లు చేయుట
దేవుని కుమారుని గూర్చిన జ్ఞానమంతటిని బోధించుట.
సంపూర్ణ పురుషత్వలోనికి ప్రతివారిని తెచ్చుట
క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతలోనికి ప్రతి వారిని తెచ్చుట

ఎఫెసి 4:12,13, "మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను, ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగు వరకూ అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును.

## ప్రతి విశ్వాసి

పరిచర్యలన్నిటిని వారు చేయుటకాక, పరిచర్యా ధర్మము జరిగించుటకు దేవుని ప్రజలను సిద్ధపర్చుట వారి పనియై యున్నది.

ప్రతి విశ్వాసి దేవుని సైన్యాములోని సైనికుడని వాక్యము చెప్పుచున్నది. క్రీస్తు సువార్తతో లోకమును జయించుటకై ముందు వరుసల్లో నడిచే సైనికులు ఐదు విధములైన పరిచర్యలకై దేవుని ద్వారా నిలువబడినవారు కారు. వారు డ్రిల్లు నేర్పేవారు. దేవుని సైన్యములో బలమైన వీరులుగా విశ్వాసులకు తర్ఫీదు నిచ్చేవారు.

అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు యొక్క పరిచర్యలను గురించి. నేర్చు కొనేటప్పుడు మనం సమస్త కార్యములను జరిగించుటకై పిలువబడిన "దేవుని పరిచారకులు" వీరే అనే మన ప్రాచీన తలంపులను సాంప్రదాయాలను ఒక వైపుకు త్రోసి క్రీస్తు యేసు నందున్న ప్రతి విశ్వాసిని గూర్చి దేవుని ఉద్ధేశము, ఏర్పాటు ఏమై యున్నవో అనే అంశంపై దృష్టి నుంచుదాము.

ఐదు విధములైన పరిచర్య ధర్మముల ద్వారా బోధింపబడిన విశ్వాసులు సంపూర్ణ పురుషత్వములోని కెదుగుచున్నారు. వారు బలవంతులు, స్థిరులునై ప్రేమతో క్రియచేయుచు, మానవ శరీరం బలపరచ్చబడిన విధంగా ఒకరినొకరు ప్రేమతో బలపర్చుకొంటారు.

ఎఫెసి 4:14-16. "అందువలన మన మిక మీదట పసిపిల్లలమై యుండి. మనుష్యుల మాయోపాయముల చేత వంచనచేతను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొని పోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొని పోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రిస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయి యున్నాడు. ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి తనలో నున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలు వలన గలిగిన బలముచే అతుకబడి, ప్రేమ యందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగ జేసికొనుచున్నది".

ఈ పారములో, ఐదు రకాల పరిచర్యా వరములలోని ఒక్కొక్క పరిచర్యను గురించీ, స్థానిక సంఘములో అవి పని చేయవలసిన విధానమును గూర్చిన దేవుని పద్ధతిని గురించీ మనము తెలిసికొందాము.

సంఘమునకు దేవుని శ్రేష్టమైన ఈవులుగా ఎన్నుకొనబడిన స్త్రీ, పురుషులే ఆ ఈవులు లేక వరములు.

## హోదాలు కావు, ఉద్యోగములు

అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపపరులు, ఉపదేశకులు అనునవి సంఘములో గొప్ప హోదాలు, బిరుదులు లేక స్థానములు కావు. అవి పనిచేయ వలసిన ఉద్యోగ ధర్మములు, క్రీస్తు శరీరమునకు క్షేమాభివృద్ధిని కలిగించుటలో ప్రతి పరిచర్య ఒక ప్రాముఖ్యమైన పనిని కలిగి యున్నది.

ఉదాహరణగా - పౌలు పత్రికలు వ్రాయునప్పుడు, "అపొస్తలుడైన పౌలు" అని తరచుగా ప్రారంభించడం చూస్తున్నాము. ఆ విధంగా క్రీస్తు శరీరంలో తాను పని చేస్తున్నానని లేక అపొస్తలుడనే పరిచర్యా ధర్మాన్ని కలిగి యున్నానని తెలియజేసాడు. (అపొస్తలత్వము తనకొక బిరుదు అయినట్లయితే "పౌలు అపొస్తలుడు" అని చెప్పు కొనేవాడు)

## దేవుని ద్వారా నియ మించబడినవి

మనుష్యుల కోరికను బట్టిగాక, పరిచర్యా వరములు దేవుని ద్వారా నియమించబడినవి. చాలాసార్లు దేవుడు ఒక

పనిని చేయుచున్నాడని ఆత్మలో గ్రహించినప్పుడు అలాగు జరిగించుట ద్వారా తోడ్పడుచున్నాము. కొందరు ఒక చోటి నుండి మరియొక చోటికి వెళ్ళి కొన్ని స్థలాల్లో అపొస్తలులను నియమించినప్పుడు జరిగేది కూడా అదే. ప్రతి పరిచర్యావరమును దేవుడు నియమిస్తున్నాడు. మనుష్యులు ఆత్మ యందు ఆ వరములను గుర్తించి నడచుకొను చున్నారు.

1 కొరింథి 12 : 27, 28 "అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు. మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయు వారిగాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గల వారిని గాను, కొందరిని ప్రభుత్వములు చేయువారిని గాను కొందరిని నానా భాషలు మాటలాడు వారిని గాను నియమించెను."

రోమా 12: 3-8

"తన్ను తాను ఎంచుకొన తగిన దాని కంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కనికి విభజించి యిచ్చిన విశ్వాస పరిమాణ ప్రకారము, తాను స్వస్థ బద్ధి గల వాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని, నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీతో నన్ను ప్రతి వానితోను చెప్పుచున్నాను. ఒక్క శరీరములో మనకు అనేక అవయవము లుండినను, ఈ అవయవము లన్నిటికిని ఒక్కటే పని యోలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. మన కను గ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము. గనుక, ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతుము. పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించు వాడైతే భోదించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగి యుందము. పంచి పెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగించవలెను."

### పనివారుగా పిలువబడిరి

పరిచర్యా పిలుపు - క్రీస్తు శరీరమునకు సేవకుడుగా ఉండుటకై పిలువబడిన పిలుపు సొంత ఘనత కొరకుగాని, గర్వకారణమైన స్థానంగా గాని యెంచుకోగూడదు. ఒక్కడకూడ యేసు ప్రభువే మనకు మాదిరి. యోహాను 13 : 3-5, 14-17.

తండ్రీ తన చేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్దనుండి బయలుదేరి వచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్ళ వలసి యున్నదనియు యేసు యెరిగి, భోజన పంక్తిలో నుండి లేచి, తనపై వస్త్రము అవతల పెట్టి వేసి యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్ళెములో నీళ్ళుపోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొని యున్న తువాలుతో తుడుచుటకును మొదలు పెట్టెను.

కాబట్టి ప్రభువును బొధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒక్కరు కడుగవలసినదే. నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని. దాసుడు తన యజమానుని కంటె గొప్పవాడు కాడు. పంపబడిన వాడు తన్ను పంపిన వాని కంటె గొప్పవాడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసిన యెడల మీరు ధన్యులగుదురు.

## యేసు ప్రభువు ప్రతి విధమైన పరిచర్యా ధర్మమును నెరవేర్చెను

యేసు ప్రభువు ఈ లోకములో నున్నప్పుడు ప్రతి విధమైన పరిచర్యను చేసెను. అయితే ఆయన తండ్రి యొద్దకు వెళ్ళినప్పుడు, తాను ప్రారంభించిన క్రియలను సంపూర్ణము చేయుటకొరకై ఆ ఈవులను మనుష్యులకు

అనుగ్రహించెను.

### అపొస్తలుడు

యేసు "పంపబడినవాడు" అపొస్తలుడు మన ఒప్పుకోలును బట్టి ఆయన అపొస్తలుడు, ప్రధాన యాజకుకుడునని పిలువబడెను.

హెబ్రీ 3 : 1 "ఇందువలన పరలోక సంబంధమైన పిలుపుతో పాలుపొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపోస్తలుడును, ప్రధాన యాజకుడనైన యేసు మీద లక్ష్యముంచుడి."

### ప్రవక్త

ప్రాచీన నిబంధనను బట్టి యేసు ప్రభువు ప్రవక్తయై యున్నాడు.

లూకా 4 : 24 "మరియు ఆయన ఏ ప్రవక్తయు స్వదేశమందు హితుడుకాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

యోహాను 4 : 19 "అప్పుడా స్త్రీ – అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను"

### గొఱ్ఱెల కాపరి

యేసు మంచి గొఱ్ఱెల కాపరి, గ్రీకు భాషలోని ఈ మాటనే పాస్టరు (కాపరి) అని తర్జుమా చేస్తాడు.

యోహాను 10 : 14 " నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును. నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును."

1 పేతురు 5 : 4 "ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ, కిరీటము పొందుదురు."

1 పేతురు 2 : 25 "మీరు గొఱ్ఱెల వలె దారి తప్పి పోయిరి గాని, యిప్పుడు మీ ఆత్మల కాపరియు అధ్యక్షుడునైన ఆయన వైపునకు మళ్ళియున్నారు."

### సువార్తికుడు

యేసు ప్రభువు బోధకుడు – సువార్తికుడు. ఆయన దేవుని రాజ్య సువార్తను బోధించెను

మత్తయి 9 : 35 "యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు, రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతి విదమైన రోగమును, ప్రతి విదమైన వ్యాధిని స్వస్తపరచుచు, సమస్త పట్టణముల యందును గ్రామముల యందును సంచారము చేసెను."

లూకా 4 : 18 "ప్రభువు ఆత్మ నామీద నున్నది, బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలో నున్నవారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును కలుగునని ప్రకటించుటకును ఆయన నన్ను పంపి యున్నాడు."

### ఉపదేశకుడు

యేసు ప్రభువు శ్రేష్టమైన ఉపదేశకుడు, మత్తయి 9:35 "యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు ..... సంచారము చేసెను.

## పరిచర్యా వరములు ఈనాటి కొరకు

### యేసు ఈవులు ఇచ్చెను

యేసు ప్రభువు పరమున కెక్కిపోయినప్పుడు విశ్వాసులకు పరిచర్యా వరములు అనుగ్రహించెను. ఎఫెసి 4 : 8 " అందుచేత ఆయన ఆరోహణమైనప్పుడు చెరను చెరగా పట్టుకొనిపోయి మనుష్యులకు ఈవులను అను గ్రహించెనని చెప్పబడి యున్నది."

### ఆయన వాటిని వెనుకకు తీసికొనలేదు

మనమందరము, విశ్వాసులలో ప్రతివారును, క్రీస్తు యొక్క సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత పొంది, పరిపూర్ణులమగు పర్యంతము క్రీస్తు ద్వారా మనకు పరిచర్యావరములు అనుగ్రహించబడియున్నవి. ఎఫెసి 4 : 13 "మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషుల మగువరకు అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత గల వారమగువరకు ఆయన ఈలాగు నియమించెను."

పరిపూర్ణమున, నిష్కళంకములైన వధువు కొరకై యేసు తిరిగివచ్చు పర్యంతము సంఘములో ఈ పరిచర్యావరములు నిలిచియుండును.

క్రీస్తు సంఘాన్ని మనము చూచినప్పుడు, క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతలో ఎంత లోపము కలిగియున్నదో మనము చూడగలము, ప్రతి స్థానిక సంఘములోను, ఈ పరిచర్యా వరములలో ప్రతి ఒక్కటి సంపూర్ణముగా వాడబడుట ఎంత అవసరమో గుర్తించగలము.

చాలాకాలం నుండి అనేక సంఘాల్లో విశ్వాసులు ఒకటి రెండు, లేదా మూడు పరిచర్యలను మాత్రమే పొందుచున్నారు గాబట్టి మన సంఘాలు అసంపూర్ణంగా ఉండటంలో ఆశ్చర్యం లేదు.

## పాత నిబంధనలో ఐదు విధాలైన పరిచర్యలు

పాత నిబంధనలో అహరోను యాజకత్వపు కాలములో అహరోనుకును, అతని నలుగురు కుమారులకును ఐదు విధాలైన పరిచర్యలు పంచి యివ్వబడ్డాయి.

మానవ శరీరాన్ని కాపాడి పోషించడానికి ఐదు జ్ఞానేంద్రియాలను అమర్చిన దేవుడు, క్రీస్తు శరీరమైన సంఘమును కాపాడి పోషించడానికి ఐదు విధాలైన పరిచర్యలను సిద్ధపర్చాడు. ఎంత అద్భుతమైన సంగతి.

## పరిచర్యా వరముల వివరణము

### అపొస్తలుడు

"అపోస్తోలోన్" అనే గ్రీకు పదము అపొస్తలుడు అని తర్జుమా చేయబడింది. అనగా "పంపబడినవాడు" అని అర్థము.

### ప్రవక్త

"ప్రొఫెట్యో" అనే గ్రీకుపదము ప్రొఫెట్ అని ఇంగ్లీషులోను, ప్రవక్త అని తెలుగులోను తర్జుమా చేయబడింది. అనగా "భవిష్యద్విషయములను చెప్పుట దైవికము దైవావేశముతో పలుకుట" అని అర్థము.

### సువార్తికుడు

"ఇవాంజెలిస్టెన్" అని గ్రీకు పదము మంచి సువార్తను తెచ్చువాడు అని అర్థము

### కాపరి

గ్రీకు బాషలో "పయోమెన్" ఇంగ్లీషులో పాస్టర్, గొఱ్ఱెల కాచువాడు, మందను నడుపువాడు. పైన విచారణ కర్త అని అర్థము.

### ఉపదేశకుడు

గ్రీకు భాషలో "డైడాస్కలో" ఉపదేశించువాడని అర్థము.

## ఐదు రకాల పరిచర్యలకై పిలువబడిన పిలుపును గుర్తించుట

ఐదు విధములైన పరిచర్యలలో మనుష్యులు తమ కిష్టమైన పరిచర్యను తమకు తామై ఎన్నుకొనరు. లేదా యితరులను నియమించరు. నియమించువాడు దేవుడే. అయితే అనేకమార్లు తన అపొస్తలుల ద్వారాను, ప్రవక్తల ద్వారాను దేవుడు మాట్లాడి ఈ పరిచర్యలకై మనుష్యులను నియమించుచున్నట్లు చూచుచున్నాము. 1 కొరింధి 12:28. "మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలు గాను, పిమ్మట కొందరిని బోధకులుగాను......

### అంతరంగ సాక్ష్యములు

అ వ్యక్తికి ఆత్మ యిచ్చు అంతరంగ సాక్ష్య ముండును.

రోమా 8:14, 16 .... ''దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులనబడుదురు."

ఆత్మ తానే మన ఆత్మతో కూడి మనము దేవుని పిల్లలమని సాక్ష్యమిచ్చును.

### ఒక అభిషేకము

దేవుని ఆత్మాభిషేకము దేవుని పిలుపుకు సూచనగా యున్నది. ఆ విశ్వాసి జీవితములో బలమైన ఆత్మాభిషేకమును ప్రత్యకమైన కొన్ని కృపావరముల ప్రత్యక్షతయు నుండును.

### దేవుడే మార్గము సిద్ధపర్చును

ఒక పరిచర్య కొరకై దేవుడు నిన్ను ఏర్పరచుకొనినప్పుడు నీకును, యితరులకును దేవుడు దానిని స్థిరపర్చ నిమ్ము. నీకు నీవుగా ఋజువు చేసికొనవద్దు.

సామెతలు 18:16 "ఒకడు ఇచ్చు కానుక వానికి వీలు కలుగజేయును. అది గొప్పవారి ఎదుటికి వారిని రప్పించును." కీర్తన 37:6 "ఆయన వెలుగును వలె నీ నీతిని, మధ్యాహ్నమునువలె నీ నిర్దోషత్వమును వెల్ల డించును.

### ఐదు విధములైన పరిచర్యలు ఏకముగా కూడ పనిచేయును

ఐదు విధాలైన పరిచర్యలు తరచుగా మానవ హస్తములోని ఐదు వ్రేళ్ళకు పోల్చబడినవి. నాలుగు వ్రేళ్ళతో కలసి పనిచేసే బొటనవేలి వంటివాడు అపొస్తలుడు. చూపుడు వ్రేలి వలె ప్రవక్త "యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడని చూపించుచు, అపొస్తలునికి సమీపముగా ఉండి పనిచేయును. పొడవైన నడిమివ్రేలు, దూరమేగి ప్రకటించి వచ్చు

సువార్తకుడు. ఉంగరపు వ్రేలు కాపరి. ప్రజలకు తనకు నడుమ గల ప్రత్యేకమైన ప్రేమను బాంధవ్యమును తెలియజేయును. చిటికెన వ్రేలు ఉపదేశకుడు. కాపరితో కూడి పనిచేయుచు, కాపరి బాధ్యతలలో అవసరమైన సహ కాపరిగా నుండును.

ఒక చెయ్యి పనిచేయుటకు ఐదు వ్రేళ్ళు అవసరమైనట్లే, పరిశుద్ధులు సంపూర్ణలగుటకును, వారి ఆత్మీయ క్షేమాభివృద్ధి కొరకును పరిచర్యలన్నియు అవసరమై యున్నవి.

**ప్రశ్నలకు జవాబులు వ్రాయము :**

1. ఎఫెసి 4:11 ప్రకారము చెప్పబడిన ఐదు పరిచర్యావరముల పట్టికను వ్రాయుము.

2. ఎఫెసి 4:12-16 ప్రకారము ఈ పరిచర్యావరముల పని ఏమి?

3. 1 కొరింధి 12:27, 28 ప్రకారము ఈ పరిచర్యావరములలో పాలు పొందువారు ఎవరిచే నియమింపబడు చున్నారు?

## పాఠము - 2

# ఐదు విధములైన పరిచర్యలు - పెద్దలు

## పరిచయము

స్థానిక సంఘములో రెండు విధములైన అధికారాలను దేవుడు నియమించి యున్నాడు. ఫిలిప్పి 1 : 1 "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి సకల పరిశుద్ధులకును, అధ్యక్షులకును, పరిచారకులకును ..... క్రీస్తు యేసుదాసులైన పౌలును తిమోతియు శుభమని చెప్పి వ్రాయునది.

**పెద్దలు**

పెద్దను అధ్యక్షుడని పిలిచారు. అతని పని పరిపాలన చేయుట. వారు దేవుని ద్వారా ఎన్నుకొనబడి, అపొస్తలుల ద్వారా నియమింపబడుచున్నారు. అపొ. కార్య. 14 : 23 “మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి, ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారి నప్పగించిరి.” 1 తిమోతి 3 : 1 “ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడనుమాట నమ్మదగినది.”

### పరిచారకులు

పరిచారకుల పని పరిచర్య లేక సేవచేయుట వారు విశ్వాసుల ద్వారా ఎన్నిక చేయబడి, అపొస్తలుల ద్వారా స్థిరపరచ్చబడుచున్నారు. 1 తిమోతి 3 : 10. “మరియు వారు మొదట పరీక్షింపబడవలెను. తరువాత వారు అనిందు్యలైతే పరిచారకులుగా ఉండవచ్చును. అపొ. కార్య. 6 : 2-4, 6.

“అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి, మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచిపెట్టుట యుక్తముకాదు, కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో మేర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము. అయితే మేము ప్రార్థనయందును, వాక్య పరిచర్య యందును ఎడతెగక యుందుమని చెప్పిరి.”..... అనువారిని ఏర్పరచుకొని, వారిని అపొస్తలుల యెదుట నిలువబెట్టిరి. వీరు ప్రార్థన చేసి వారిమీద చేతులుంచిరి.

## పెద్దలు ఐదు విదములైన పరిచర్యలు చేయువారు

ఐదు విదములగు పరిచర్యలన్నీ చేసినవారు పెద్దలే, అయినప్పటికి, ఐదువిధాల పరిచర్యలకై పిలువబడిన వారు మాత్రమే పెద్దలు కాగలరు. అని చెప్పే లేఖ నాధారాలు లేవు.

* పేతురు ఐదు విధములైన పరిచర్యలు చేసాడు అతడు పెద్ద కూడా
1 పేతురు 5 : 1 “తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని బయలుపరచబడబోవు మహిమలో పాలి వాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను.”

* యోహానుకూడా పెద్దయై యుండెను. 3 యోహాను 1:1 “పెద్దనైన నేను సత్యమును బట్టి ప్రేమించు ప్రియుడైన గాయునకు శుభమని చెప్పి వ్రాయునది.

ఐదు విధాలైన పరిచర్యలలో ప్రతి పరిచర్యయు, ఆరోహణ పరమైన పరిచర్యయే గాని, అదియొక ఉద్యోగము గాదు. అయినప్పటికీ ఐదు విధములైన పరిచర్యల నిమిత్తమై పిలువబడిన ప్రతివాడును పెద్ద యనెడి ఉద్యోగము వహించుచున్నాడు.

## గ్రీకు భాషలో చెప్పబడిన పదములను గ్రహించుట

### పెద్ద ప్రస్బుటరోస్ (PRESBUTEROS)

“ప్రెస్బుటరోస్” అనగా పెద్ద వయస్సు మళ్ళినవాడు వృద్ధుడు.

సంవత్సరములు గడచి వృద్ధులైన స్త్రీ, పురుషులు పెద్దలు. తీతు 2 : 2,3

“ఏలాగనగా వృద్ధులు, మితానుభవము గలవారును, మాన్యులును, స్వస్థ బుద్ధి గలవారును, విశ్వాస ప్రేమ సహనముల యందు లోపము లేనివారునై యుండవలెననియు, ఆలాగుననే వృద్ధ స్త్రీలు .... “అందరి కంటె పెద్ద” అనే అర్థంలోకూడా ఈ మాట వాడబడింది.

లూకా 15 :25 "అప్పుడు అతని పెద్ద కుమారుడు పొలములో ఉండెను."

పాత నిబంధన కాలపు పరిశుద్ధులను గూర్చి చెప్పేటప్పుడు కూడా వాడబడింది.

హెబ్రీ 11:2 "దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి."

యెరూషలేము దేవాలయమునకు చెందిన సన్హెద్రీములోని ఉద్యోగులైన నాయకులకును, స్థానికమైన సునీగోగు నాయకులకు కూడా ఈ పదమే వాడబడింది.

అపొ. కార్య. 6 : 12 "ప్రజలను, పెద్దలను, శాస్త్రులను రేపి అతని మీదికి వచ్చి." మార్కు 5:22. "ఆయన సముద్ర తీరమున నుండగా సమాజ మందిరపు (సునగోగు) అధికారులలో యాయీరను నొకడు వచ్చి...." స్థానిక సంఘములో ఏర్పరచబడిన పెద్దలకు కూడా ఈ పదము వాడబడింది.

అపొ. కార్య. 14:23 "పౌలు బర్నబాలు – ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి..." 1 తిమోతి 5:17 "బాగుగా పాలన చేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును, ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను." తీతు 1 : 5.

నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము, నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను, పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని."

యాకోబు 5:14 "మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను".

### ప్రెస్బుటేరియన్

"ప్రెస్బటేరియన్" అనగా పెద్దలు కూడుకొనిన సమాజము అని అర్థము 1 తిమోతి 4 : 14

"పెద్దలు హస్త నిఏపణము చేయగా (పెద్దల సమాజం) ప్రవచన మూలముగా నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము.

పెద్దల సమాజము "ప్రెస్బిటరీ" అని తర్జుమా చేయబడింది.

### సమ్ పెద్ద ప్రస్బుటరోన్ (SUM PRESBUTEROS)

"సమ్ ప్రెస్బుటరోస్" అనగా సహపెద్ద లేక తోటిపెద్ద.

1 పేతురు 5 : 1 "తోటి పెద్లను.... నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను."

### బిషప్ (ఎపిస్కోసోస్) అధ్యక్షుడు

"ఎపిస్కోపోస్" అనగా పైనుండి చూచువాడు, పర్యవేక్షకుడు, లేక రక్షకుడు అని అర్థము.

క్రొత్త నిబంధనలో ఇది ఐదుసార్లు వాడబడింది. కింగ్ జేమ్స్ బైబిల్లో ఒక్క అపొ. కార్యా. 20 : 28 తప్ప మిగిలిన చోట్ల (బిషప్) అధ్యక్షుడు అని చెప్పబడింది. న్యూ ఇంటర్నేషనల్ ప్రతిలో పర్యవేక్షకుడు అని చెప్పబడింది. అపొ. కార్య. 20 : 28.

"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" ఫిలిప్పీ 1 : 1

"ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసు నందలి సకల పరిశుద్ధులకును, అధ్యక్షులకును, పరిచారకులకును..."

1 తిమోతి 3 : 2 "ఎవడైనను అధ్యక్ష పదవి ఆశించిన ..."

తీతు 1 : 7 "ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహ నిర్వాహకుని వలె .. "

1 పేతురు 2 : 25. "మీరు గొఱ్ఱెలవలె దారి తప్పిపోయిరి, గాని యిప్పుడు మీ ఆత్మల కాపరియు, అధ్యక్షుడునైన ఆయన వైపునకు మళ్ళియున్నారు."

### ఎపిస్కోప్

"ఎపిస్కోప్" అనేది ఎపిస్కోపోన్‌కు నామవాచక రూపము. కింగ్ జేమ్స్ పత్రికలో ఇది పెద్ద, అధ్యక్షుడు లేక పర్యవేక్షకుని ఉద్యోగమును తెలుపుచున్నది.

అపో. కార్య. 1 : 20 "ఇందుకు ప్రమాణముగా అతని యిల్లు పాడైపోవును గాక దానిలో ఎవడును కాపుర ముండకపోవును గాక, అతని యుద్యోగము (అధ్యక్ష పదవి) వేరొకడు తీసికొనును గాక అని కీర్తనల గ్రంధములో వ్రాయబడి యున్నది.

1 తిమోతి 8 : 1 "ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డ పనిని అపేక్షించు చున్నాడను మాట నమ్మదగినది."

### ఎపిస్కోపియా

ఎపిస్కోప్‌కు క్రియారూపము ఎపిస్కోపియా అనగా పైనుండి చూచువాడు (పర్యవేక్షకుడు) అని అర్థము.

1 పేతురు 5 : 2 "మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి.

## పెద్ద, అధ్యక్షులకు గల పోలికలు

పెద్ద, పై విచారణ చేయువాడు, అధ్యక్షుడు (బిషప్) అను మాటలకు చాలా దగ్గర సంబంధమున్నది. హెబ్రీ విశ్వాసులను గూర్చి చెప్పునప్పుడు తరచుగా "పెద్ద" అనే పదం వాడబడింది. అది పెద్దలుగా వారి ఉద్యోగాన్ని లేక సమాజ మందిరపు అధికారులుగా వారి స్థితిని తెలిపేది.

గ్రీకు విశ్వాసులను గూర్చి చెప్పినప్పుడు ఎక్కువసార్లు పై విచారణ చేయువానిని అధ్యక్షుడు (బిషప్) అని తర్జుమా చేసారు. అది వారికి సంబంధించిన నాయకులను తెలిపేది.

ఈ రెండు మూల పదాలకూ లేఖ నాధారమైన బేధమేమి లేదు. ఇవి రెండూ సంఘములో ఒకే అధికారాన్ని చెప్పుతున్నాయి. కొంతమంది గ్రీకు అధికారులు, పెద్ద అను మాట వ్యక్తికి సంబంధించినది. పై విచారణ చేయువాడు లేక అధ్యక్షుడు అనేది వారు చేసే ఉద్యోగాన్ని చెప్పేది అన్నారు.

స్థానిక సంఘములో బోధకులకు హెచ్చు తగ్గు అధికారాలు, దేవుని పద్ధతిలో లేవు. ప్రతి స్థానిక సంఘం, ఆ సంఘంలోని పెద్దలద్వారా పరిపాలింపబడుతుంది.

ప్రతి సంఘమూ ప్రత్యేకంగా ఉండి, స్వయం పరిపాలనాధికారాన్ని కలిగి ఉన్నది.

### పౌలు ఉదాహరణ

పౌలు ఎఫెసుకు వర్తమానము పంపి, సంఘపు పెద్దలను పిలిపించెను. అయితే వారు వచ్చినప్పుడు వారిని అధ్యక్షులని పిలిపించెను.

అపొ. కార్య. 20 : 17 "అతడు మిలేతు నుండి ఎఫెసునకు వర్తమానము పంపి పెద్దలను పిలిపించెను"

అపొ. కార్య. 20 : 28 "స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి.

పెద్దలలో కొందరు "కాపరులు" లేక "పాస్టర్లు"గా పని చేయుటకై ప్రత్యేకమైన పరిచర్యావరము పొంది నప్పటికి, పెద్దలు లేక అధ్యక్షులైన వారు కాపరులుగా ఉన్నట్లు కనిపిస్తున్నది.

### అర్హత ఒక్కటే

5వ వచనంలో పౌలు పెద్దలని పిలిచినవారి అర్హతలూ, 7వ వచనంలో అధ్యక్షులని పిలిచినవారి అర్హతలూ ఒక్కటే దీనిని బట్టి అవి రెండూ ఒక విధమైన ఉద్యోగములని తెలియుచున్నది.

తీతు 1: 5, 7 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది, ప్రతి పట్టణములోను, పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని"

ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహనిర్వాహకుని వలె నిందా రహితుడై యుండవలెను అతడు స్వేచ్ఛా పరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లభము అపేక్షించువాడును కాక...."

### పేతురు ఉదాహరణ

దేవుని మందను కాయువారుగా, పై విచారణ చేయువారుగా పరిచర్య చేయుడని, పేతురు తాను పెద్దలని పిలిచిన వారికి వ్రాసాడు.

1 పేతురు 5:1–2 "తోటిపెద్దను క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమి చేతకాక, దేవుని చిత్తప్రకారము యిష్టపూర్వకముగాను, దుర్లబాపేక్షతో కాక, సిద్ధమనస్సుతోను మీ మధ్య నన్ను దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి"

## నూతన నిబంధన సంఘ ప్రభుత్వము

సంఘ ప్రభుత్వమంటే మనుష్యు లేర్పరచుకొనిన ఒక సంస్థ, ఒక అసోసియేషన్, లేక డినామినేషన్ కాదు గాని, స్థానిక సంఘములో అపొస్తలుల, పెద్దలు లేక అధ్యక్షులని పిలువబడిన వారి నడమ ఆత్మ వలన కలిగిన బంధము.

స్థానిక సంఘము ద్వారా పంపబడిన సమయాల్లో – సంఘమునకు బయట పెద్దలు, పై విచారణ కర్తలు, అధ్యక్షులు, లేక బిషప్పులుగా పర్యవేక్షకులుగా తమకు గల ఐదు విధాలైన పరిచర్యలను నేరవేర్చుచున్నారు.

స్థానిక సంఘము "తల్లి సంఘముగా" కాక పంపించే విశ్వాసుల సమాజముగా ఉంటున్నది. "ఐదురకాల పరిచర్యలుగా" తమ పరిచర్యా ధర్మములను జరిగించడానికి వారిని పంపిస్తున్నది.

అపొస్తలులు, ప్రవక్తలు పునాదులు వేయుచు, సంఘములను స్థాపించుచు ప్రతి సంఘములోను పెద్దలను ఏర్పాటు చేయుచు, వాటి ద్వారా లోతైన ఆత్మీయ బంధవ్యాలను నెలకొల్పారు.

ఆత్మ వలన కలిగిన ఈ బంధుత్వాలు స్థానిక సంఘమునకు వెలుపల నున్న ఐదు విధాలైన పరిచర్యలతోనే గాని, మరి యితర సంఘాలతోను, డినామినేషన్లతోనూ కాదు.

## స్థానిక సంఘంలో పెద్దలు

### అపొస్తలుల ద్వారా నియమింపబడ్డారు

ప్రతి పట్టణములోను, ప్రతి సంఘములోను అపొస్తలులు పెద్దలను నియమించి అభిషేకించారు

అపో. కార్య. 14 : 23

"పౌలు – బర్నబాలు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి, ఉపవాసముండి, ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి." తీతు 1 : 4–5, "తీతుకు – నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని."

### ఒక్కరు కాదు

స్థానిక సంఘంలో ఎన్నడూ ఒక్కరు పెద్దగా ఉండలేదు. ప్రతి పర్యాయము స్థానిక పెద్దలని అనేకులను గూర్చియే చెప్పబడింది.

### నిర్ణయములు చేయుటలో సహాయపడ్డారు

అపొస్తలులు సలహా కొరకై పెద్దలతో సమావేశమయ్యారు

అపొ. కార్య. 15:2 "పౌలునకును బర్నబాకును వారితో విశేష వివాదమును తర్కమును కలిగినప్పుడు, ఈ అంశము విషయమై పౌలును, బర్నబాయు తమలో మరికొందును యెరూషలేమునకు అపొస్తలుల యొద్దకును పెద్దల యొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి."

అపొ. కార్య. 15:4

"వారు యెరూషలేమునకు రాగా, సంఘపు వారును, అపొస్తలులును, పెద్దలును వారిని చేర్చుకొనిరి దేవుడు తమకు తోడైయుండి చేసినవన్నియు వారు వివరించిరి."

అపొ. కార్య. 15 : 6 "అప్పుడు అపొస్తలులును, పెద్దలును ఈ సంగతిని గూర్చి ఆలోచించుటకు కూడివచ్చిరి."

స్థానిక సంఘంలో నాయకత్వము, పద్ధతులు, సిద్ధాంతములను గూర్చిన నిర్ణయాలు చేయవలసి వచ్చినప్పుడు, పెద్దలు ప్రాముఖ్యమైన పాత్రను వహించారని తేటపడుచున్నది.

అపొ. కార్య. 15 : 22

"అపొస్తలులకును, పెద్దలకును సంఘమంతటికి తోచెను."

అపొ. కార్య. 16 : 4 "వారు ఆయా పట్టణముల ద్వారా వెళ్ళుచు, యెరూషలేములో నున్న అపొస్తలులును, పెద్దలును

నిర్ణయించిన విధులను గైకొనుటకు వాటిని వారికి అప్పగించిరి.”

### సంఘ పాలన చేసారు

సంఘ కార్య కలాపాలన్నింటిని నడిపించిన వారు పెద్దలే

అపొ. కార్య. 11:29, 30

“అప్పుడు శిష్యులతో ప్రతివాడును, తన తన శక్తి కొలది యూదయలో కాపురమున్న సహోదరులకు సహాయము పంపుటకు నిశ్చయించుకొనెను. అలాగున చేసి బర్నబా పౌలు అనువారి చేత పెద్దల యొద్దకు దానిని పంపిరి.

1 తిమోతి 5 :17 “బాగుగా పాలన చేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును, ఉపదేశమందును ప్రయాసపడువారిని రెట్టింపు సన్మానమునకు పాత్రులనుగా ఎంచవలెను.”

“ఉపదేశము చేయుట” పెద్దలకు గల అర్హతలలో ఒకటి అయినా వాక్యోపదేశ పరిచర్యను అందరూ జరిగించలేదు.

## స్థానిక సంఘములలో నాయకులైన పెద్దలు

స్థానిక సంఘ ప్రభుత్వంలో “ఒక్కరి పరిపాలనకు” ఆధారం లేకపోయినప్పటికి – దేవుడు ప్రతి సమయములోను, తన ప్రజలను నడిపించే నాయకులను లేపియున్నాడు.

నడిపించే పెద్ద, అధ్యక్షుడు లేక కాపరి పరిచర్యను పొందుచున్నాడు. ఈ మనుష్యుడు దేవుని ద్వారా పిలువబడి, అపొస్తలులు ప్రవక్తల ద్వారా స్థిరపర్చబడి, స్థానిక సంఘములోని యితర పెద్దలు, విశ్వాసుల ద్వారా గుర్తించ బడుచున్నాడు. నడిపించే నాయకుడు తన పిలుపును బట్టి, తాను పొందిన వరమును బట్టి, అభిషేకమును బట్టి, దర్శనమును బట్టి, నడిపంచుటకు తనకు గల శక్తిని బట్టి గుర్తింపబడుచున్నాడు.

### వార్తను తెచ్చువాడు (దూత)

ప్రకటనలో ఈ మనుష్యుడు దూత అని చెప్పబడ్డాడు. గ్రీకు భాషలో (**Angeos**) అనగా వార్తను తెచ్చే వాడు లేక ప్రతినిధి.

ప్రకటన 2 : 1 “ఎఫెసులో ఉన్న సంఘపు దూతకు ఈ లాగు వ్రాయుము – ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని యేడు దీప స్తంభముల మధ్య సంచరించువాడు చెప్పు సంగతు లేవనగా.... ”

### సహకారి

ఫిలిప్పీ సంఘములో నడిపించే నాయకుడైన పెద్దను గూర్చి ‘సహకారీ’ అని పౌలు పిలిచినట్లు కనిపించు చున్నది.

ఫిలిప్పీ 4 : 3 “ అవును, నిజమైన సహకారీ, ఆ స్త్రీలు క్లెమెంతుతోను, నా యితర సమకారులతోను, సువార్త పనిలో నాతో కూడ ప్రయాస పడిన వారు గనుక, వారికి సహాయము చేయుమని నిన్ను వేడుకొను చున్నాను. ఆ సహకారుల పేరులు జీవ గ్రంథ మందు వ్రాయబడియున్నవి.”

## తోటి పెద్ద

నాయకుడైన పెద్ద, తోటి పెద్దయై యుండి సంఘములోని యితర పెద్దలకు సమానుడును, లోబడిన వాడునై యుండి, అధికార కార్య క్రమములో యితర సెద్దలకు బదులుగా మాట్లాడువాడై యున్నాడు. స్థానిక సంఘములో పరిపాలన చక్కగా జరుగుటకు అవసరమైన అదుపాజ్ఞలు కట్టుదిట్టము లుండుటకై పెద్దలనేకులుండుట అవసరమైనది.

## యాకోబు ఉదాహరణ

యెరూషలేము సంఘములో అపొస్తలులు, పెద్దల యెదుటికి సిద్ధాంతమును గూర్చిన ప్రశ్న వచ్చినప్పుడు యాకోబు నాయకుడైన పెద్దగా పని చేయుట చూస్తున్నాము.

అపొ. కార్య. 15 : 6, 12, 13 "అప్పుడు అపొస్తలులును, పెద్దలను ఈ సంగతిని గూర్చి ఆలోచించు చుటకు కూడి వచ్చిరి.

అంతట ఆ సమాజమంతయు ఊరకుండి బర్నబాయి పౌలును తమ ద్వారా దేవుడు అన్య జనులలో చేసిన సూచక క్రియలను అద్భుతములను వివరించగా అలకించెను. వారు చాలించిన తరువాత యాకోబు యిట్లనెను – సహోదరులారా, నా మాట ఆలకించుడి."

వారు తర్కించుచున్న అంశమును గూర్చి లేఖనములలోని ప్రకటనను బయలు పర్చిన వాడు యాకోబు, దానిని గూర్చి తన అభిప్రాయమును లేక "తీర్పును" చెప్పిన వాడు యాకోబే.

అపొ. కార్యా. 15:19 "కాబట్టి అన్య జనులలో నుండి దేవునివైపు తిరుగుచున్న వారిని మనము కష్టపెట్టక ....... నా అభిప్రాయము."

అయినప్పటికి చివరి తీర్మానము అపొస్తలులు, పెద్దలు చేసారు.

అపొ. కా. 15: 22, 23

"అప్పుడు సహోదరులలో ముఖ్యమైన బర్సబ్బా అను మారు పేరుగల యూదాను, సీలను తమలో ఏర్పరచుకొని, పౌలుతోను బర్నబాతోను అంతియొకయకు పంపుట యుక్తమని – అపొస్తలులకును, పెద్దలకును, సంఘమంతటికి తోచెను. వీరు వ్రాసి వారిచేత పంపిన దేమనగా, అపొస్తలులును, పెద్దలైన సహోదరులను, అంతియొకయలోను సిరియలోను, కిలికియలోను నివసించుచు అన్యజనులుగా నుండిన సహోదరులకు శుభము."

## పెద్దల యోగ్యతలు

పెద్దలు సంఘమంతటి ద్వారా ఎన్నడూ ఎన్నుకొనబడలేదు. వారు దేవుని ద్వారా ఏర్పరచబడి, అపొస్తలుల ద్వారా నియమింప బడ్డారు. బైబిల్లో చెప్పబడిన యోగ్యతల పట్టిక అపొస్తలులు లేదా పెద్దల ఉపయోగమునకై యివ్వంబడింది. దాని ద్వారా ఒక వ్యక్తిని పెద్దగా నియమించడాఇకి, అతనికి దేవుడు పిలుపు ఉన్నదా లేదా అని నిర్ణయించుకోడానికి పనికి వస్తుంది.

దేవుడు పెద్దగా గానీ, లేక ఐదు విదములైన పరిచర్యలకై గాని ఎన్ను కొన్న ఏ వ్యక్తియైనా సరే దేవుడు నియమించిన ఈ యోగ్యతలను కలిగి ఉంటాడు. ఆ పట్టిక ఈ క్రింది వాక్య భాగములలో యివ్వబడింది.

1 తిమోతి 3 : 1–7

ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల, అట్టివాడు దొడ్డ పనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది. అధ్యక్షుడుగువాడు నిందారహితుడును, ఏకపత్నీ పురుషుడును, మితానుభవుడును, స్వస్థ బుద్ధిగలవాడును, మర్యాదస్థుడును,

అతిథి ప్రియుడు, బోధింప తగిన వాడునై యుండి, మధ్యపానియు, కొట్టువాడును కాక, సాత్వీకుడును, జగడ మాడని వాడును, ధనాపేక్ష లేని వాడునై సంపూర్ణ మాన్యత కలిగి, తన పిల్లలను స్వాధీన పరచుకొనుచు, తన యింటి వారిని బాగుగా ఏలువాడునై యుండవలెను ఎవడైనను తన యింటి వారిని ఏల నేరక పోయిన యెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును. అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షా విధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరినవాడై యుండకూడదు. మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలువటి వారి చేత మంచిసాక్ష్యము పొందినవాడై యుండవలెను."

తీతు 1 : 6-9

"ఎవడైనను నింధా రహితుడును, ఏకపత్నీ పురుషుడును, దుర్వ్యాపార విషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునై యున్న యెడల అట్టివానిని పెద్దగా నియమించవచ్చును. ఎందుకనగా అధ్యక్షుడు దేవుని గృహ నిర్వాహకుని వలె నిందా రహితుడై యుండవలెను. అతడు స్వేచ్ఛాపరుడును, ముక్కోపియు, మద్యపానియు, కొట్టువాడును, దుర్లాభము అపేక్షించువాడును కాక, అతిధి ప్రియుడును, సజ్జన ప్రియుడును, స్వస్థబుద్ధి గలవాడును నీతిమంతుడును, పవిత్రుడును, ఆశానిగ్రహము గలవాడునై యుండి, తాను హితబోధ విషయమై, జనులను హెచ్చరించుటకును, ఎదురాడు వారిమాట ఖండించుటుకును శక్తి గలవాడగునట్లు ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనవాడునై యుండవలెను."

**వ్యక్తిగత జీవితములో**

పౌలు చెప్పిన ప్రకారము అధ్యక్షుడు కాదగినవాడు,
మితానుభవుడు,

స్వస్థబుద్ధి గలవాడును
మర్యాదస్థుడు
సాత్వికుడు
నిందారహితుడు
సజ్జన ప్రియుడు (మంచిని ప్రేమించువాడు)
నీతిమంతుడును అయి యుండవలెను
అతడు
మద్యపాని
కొట్టువాడు
జగడమాడువాడు
ధనాపేక్ష గలవాడు
స్వేచ్ఛాపరుడు
ముక్కోపి
దుర్లభము నపేక్షించువాడు కాగూడదు

**కుటుంబ జీవితములో**

ఏకపత్నీ పురుషుడు
అతిధి ప్రియుడు

తన యింటివారిని బాగుగా పరిపాలించువాడు
తన పిల్లలను స్వాధీన పరచుకొనినవాడు
దుర్వ్యాపారము విషయమై నేరము మోపబడనివారై
అవిధేయులు కాక, విశ్వాసులైన పిల్లలు గలవాడుగా నుండవలెను

**ఆత్మీయ జీవితములో**

బోధింప తగినవాడు
క్రొత్తగా చేరినవాడు కాగూడదు
సంఘమునకు వెలుపలి వారిచేత మంచిసాక్ష్యము పొందినవాడు
పవిత్రుడు,
ఆశానిగ్రహము గలవాడు
నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను.

# పెద్దల పరిచర్య

## పరిపాలన

హెబ్రీ 13 : 17 "మీపైన నాయకులుగా ఉన్నవారు, లెక్క ఒప్పజెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయు చున్నరు. వారు దుఃఖముతో ఆ పని చసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారిమాట విని, వారికి లోబడియుండుడి. 4 థెస్స. 5 : 12, 13 "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు, ప్రభువు నందు మీకు పైవారై యుండి మీకు బుద్ధిచెప్పువారిని మన్నన చేసి వారి పనిని బట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము."

**బోధ**

2 తిమోతి 2 : 2 "నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగించుము."

**మంద పై విచారణ చేయుచు, కాయుట**

అపొ. కార్య. 20 : 28 "దేవుడు స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులునుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి." 1 పేతురు 5 : 2

" మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి."

## ఐదువిధములైన పరిచర్యలు చేయుచున్నవారిని చేర్చుకొనుట

**గుర్తించి చేర్చుకొనుము**

అపొస్తలుడు, ప్రవక్త, సువార్తికుడు, కాపరి, ఉపదేశకుడు అనునవి పేర్లు కావు గదా, అట్టివారినెట్లు గుర్తించ గలము? చేర్చుకొనగలము?

ఐదు విధములైన పరిచర్యలు గలవాడు, పరిచర్యవరములు వారిలో ప్రకియ చేయుటద్వారా వారిని గుర్తించి

చేర్చుకొనవచ్చును.

వారిని చేర్చుకొనుట ద్వారా, వారి పరిచర్యా లాభమును పొందుచున్నాము దేవుడు మనకొరకై పంపిన పరిచర్యవరములను గుర్తించి చేర్చకొనకపోయిన యెడల-దేవుడు మనకై ఉద్దేశించిన సేవా కార్యక్రమము కొరకు సంపూర్ణములుగా ఎదిగి, సిద్ధపడి యుండలేము.

మత్తయి 10:41 "ప్రవక్త యని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును. నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతిమంతుని ఫలము పొందును."

**అదాయ వ్యయముల విషయములో దోషారోపణ**

సంఘము పెద్దలను సన్మానించి, వారికి జీతమియ్యవలెను. ఇద్దరు ముగ్గరు సాక్షులు లేకుండా వారిపై చేయబడు దోషారోపణలు వినగూడదు.

1 తిమోతి 5 : 17 "బాగుగా పాలన చేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాస పడువారిని రెట్టింపు సన్మానమునకు పాత్రులునుగా ఎంచవలెను. ఇందుకు- నూర్చెడి ఎద్దుకు చిక్కము వేయవద్దు అని లేఖనము చెప్పుచున్నది. మరియు, పనివాడు తన జీతమునకు పాత్రుడు. ఇద్దరు ముగ్గరు సాక్షులుంటేనేగాని, పెద్ద మీద దోషారోపణ అంగీకరింపకుము."

పెద్దలు సొమ్ముకొరకు కాక ఇష్టపూర్వకముగా సేవ చేయవలెను

1 పేతురు 5:2 "బలిమి చేతకాక, దేవుని చిత్త ప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాబాపేక్షతో కాక సిద్ధ మనస్సుతోను మీ మధ్య నున్న దేవుని మందను పైవిచారణ చేయుచు దానిని కాయుడి."

## పాఠము - 3

# అపోస్తలుని పరిచర్య

1 కొరింథి 12 : 28

"మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయు వారినిగాను, తరువాత కొందరిని స్వస్థపర్చు కృపావరములు గల వారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయు వారినిగాను, కొందరిని నానా బాషలు మాటలాడు వారినిగాను నియమించెను."

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తకులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశికులనుగాను నియమించెను"

# పరిచయము

**వివరణ**

దేవుని వాక్యమునెడి గట్టి పునాదిపై సంఘములను స్థాపించుటకై అధికారమిచ్చి పంపబడినవాడు అపోస్తలుడు.

అతడు దైవ వాక్యములో నుండి అభ్యాస పూర్వకమైన ఉపదేశములందును, మూల సిద్ధాంతములందును స్థాపించబడి యున్న సంఘములను బలపర్చును.

అతడు ధైర్యముతోను, అధికారముతోను, పరిశుద్ధాత్మ ద్వారా బయలుపర్చబడిన జ్ఞానముతోను పరిచర్య చేయును.

అతడు పరిచర్యావరము లన్నిటియందును, పరిశుద్ధాత్మ వరము లన్నిటియందును క్రియ చేయగలడు.

అతడు, దేవునితో లోతైన వ్యక్తిగత సంబంధము గలిగి పరిచర్య చేయును. తాను పరిచర్యచేయు వారందరికి "తండ్రి"యై యుండును.

అతని పరిచర్యలో సూచక క్రియలు, అద్భుత కార్యములు స్వస్థతలు ఎడతెగక ప్రత్యక్షమగుచుండును. కొన్ని ప్రత్యేకమైన సంఘాలకు, సేవలకు అతని పరిచర్యా వరములు ఆత్మ ద్వారా కలిగి నట్టివిగా గుర్తించబడి అంగీకరించబడుచున్నవి. అది మానవ సంస్థల ద్వారా, డినామినేషన్ల ద్వారా కలిగెడి బంధుత్వము కాదు. ఈ ఆత్మీయ బాంధవ్యము ద్వారా అపొస్తలుడు పరిపాలన చేయుచు, విశ్వాసుల జీవితములలోను, పరిచర్యలలోను, సంఘజీవతము లోను అవసరమైన క్రమశిక్షణను, గృహ నిర్వాహకత్వమును, స్థిరత్వమును నెలకొల్పి, మోసము నుండి కాపాడు చున్నడు.

**పేతురు**

పేతురు పౌలును సహోదరుడనెను.

2 పేతురు 3 : 15

"మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకొనుడి. అలాగు మన ప్రియసహో దరుడైన పౌలు కూడ తన కనుగ్రహించబడిన జ్ఞానము చొప్పున వ్రాసి యున్నాడు."

**అననీయ**

అననీయ పౌలును సహోదరుడా అని పిలిచాడు

అపొ. కార్య. 9 : 17

"అననీయ వెళ్ళి ఆ యింట ప్రవేశించి అతని మీద చేతులుంచి – సౌలా, సహోదరుడా, నీవు వచ్చిన మార్గములో ......"

క్రీస్తు శరీరమైన సంఘములో ఉన్న మన మందరము ఒకరినొకరము పేరుతో పిలుచుకొనగలిగినంతగా తగ్గించు కొనవలసియున్నాము. గర్వము తెచ్చునట్టి వారి హోదాలను, బిరుదులను బట్టి కాక వారికి గల పిలుపును బట్టి, పరిచర్యలను బట్టి ఒకరి నొకరము సన్మానించు కొనవలెను లోకంలో మన హోదాను చూడగోరు వారికి మనం కేవలము "సువార్త సేవకులం"గా కన్పించాలి.

## ప్రశ్నలు – జవాబులు

1. స్థానిక సంఘంలో దేవుడు నియమించిన రెండు రకాల ఉద్యోగాలేవి?

2. పెద్దలు, పై విచారణ కర్తలు, అధ్యక్షులకు లేఖనాల్లో కన్పించే భేదమేమిటి?

3. నూతన నిబంధన సంఘములో పెద్దలు చేయవలసిన విధులేమి?

అపొస్తలుడు ప్రవక్త పరిచర్యతో కూడి పని చేయుచు, పెద్దలను, పరిచారకులను నియమించి అభిషేకించును. ప్రత్యేకమైన విశ్వాసుల జీవితములలో దేవుని పిలుపును స్థిరపర్చి, దేవుడు వారిని పిలిచిన పరిచర్యా వరములలో క్రియ చేయుటకై వారిని నియమించును.

చేతులుంచి ప్రార్థించుట ద్వారా, పరిశుద్ధాత్మ వరములందు క్రియ చేయుటకు విశ్వాసులకు ఉపదేశించి పంపును.

అపొస్తలుడు అధికారముతో మాట్లాడుచు, పరిచర్య చేయును. అయితే, అతడును అధికారమునకు లోబడి యుండును. అతడు తన్ను పంపిన పెద్దలకును, అపొస్తలులకును లెక్క చెప్పవలసినవాడై యుండును.

**అపోస్తలుడు అను పదమునకు మూలము**

"అపోస్తోలోస్" అనే గ్రీకు పదమునకు "పంపబడిన వాడు" అని అర్థము.

ప్రాచీన గ్రీకు రాజ్యములో "అపోస్తలోస్" అను పదము రాయబారికై వాడబడినది. నూతనంగా ఒక వలస రాజ్యాన్ని స్థాపించబడానికి బయలుదేరిన నౌకా సైన్యానికి ఈ పదం వాడబడింది. నౌకా సేనను నడిపంచే నాయకునికి స్థాపించబడిన నూతన వలసనూ చెప్పునప్పుడు ఈ మాట వాడబడింది.

కాబట్టి "అపోస్తలుడు" అనే మాట తన్ను పంపిన వారి యెడల నమ్మకస్తుడగా ఉండుట పంపబడిన పని యందు నమ్మకముగా నుండుట అనే సంబంధము కలిగియున్న వ్యక్తిని తెలియపర్చుచున్నది.

హెబ్రీ 3: 1-2

"ఇందువలన, పరలోక సంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పు కొనిన దానికి అపోస్తలుడును ప్రధాన యాజకుడునైన యేసు మీద లక్ష్యముంచుడి. దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా

ఉండినట్లు, ఈయన కూడ తన్ను నియమించిన వానికి నమ్మకముగా ఉండెను." తన్ను పంపిన వారికి ప్రత్యక్షముగా ప్రదర్శించి చూపించువాడు అపోస్తలుడు. తండ్రి ద్వారా పంపబడిన గొప్ప అపోస్తలుడుగా ప్రభువును చూచుచున్నాము. ఆయన ఒక సంఘమును స్థాపించి, తండ్రి చిత్తమునకు నమ్మకమైన ప్రాతినిధ్యమును చూపించెను.

హెబ్రీ 10 : 7

"అప్పుడు నేను గ్రంథపు చుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని."

## అపోస్తలిక పరిచర్యలో గల అంతస్తులు

### యేసు క్రీస్తు - గొప్ప అపోస్తలుడు

గొప్ప అపోస్తలుడుగా యేసు తనకు తానై వచ్చి యుండలేదు. ఆయన తండ్రి ద్వారా పంపబడెను. ఎందు కొరకై పంపబడెనో దానినే చేసెను. ఆయనను అంగీకరించిన వారు తండ్రిని అంగీకరించిరి. గొప్ప అపోస్తలుడుగా ఆయన ఇతర అపొస్తలు లందరికీ మాదిరి పరిచర్యను చూపెను.

హెబ్రీ 3 : 1

"ఇందువలన, పరలోక సంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధాన యాజకుడైన యేసు మీద లక్ష్యముంచుడి."

యోహాను 5 : 30

"నా అంతట నేను ఏమియు చేయలేను. నేను వినునట్లుగా తీర్పు తీర్చుచున్నాను. నన్ను పంపిన వారి చిత్త ప్రకారమే చేయగోరుదును గాని నా యిష్టప్రకారము చేయగోరను గనుక నా తీర్పు న్యాయమైనది."

యోహాను 6:38 "నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు. నన్ను పంపినవారి చిత్తము నెరవేర్చుటకే పరలోకము నండి దిగి వచ్చితిని."

### పండ్రెండు మంది అపొస్తలులు

యేసు ప్రభువు ఈ లోకములో పరిచర్య చేసిన కాలంలో పండ్రెందుమంది అపొస్తలులు పిలువబడి ప్రభువు ద్వారా నియమించబడ్డారు.

ప్రకటన గ్రంథంలో వారు "గొఱ్ఱెపిల్ల యొక్క పండ్రెండుగురు అపొస్తలులు" అని చెప్పబడ్డారు. ప్రకటన 21 : 14.

"ఆ పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులు గలది. ఆ పునాదులపైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపొస్తలుల పండ్రెండు పేళ్ళు కనబడుచున్నవి."

పౌలు ఈ పండ్రెండుగురిని "శ్రేష్టులైన అపొస్తలులు" అని పిలిచాడు.

2 కొరింథి 11 : 5 "నేనైతే మిక్కిలి శ్రేష్టులైన యీ అపొస్తలుల కంటె లేశ మాత్రమును తక్కువవాడను కానని యెంచుకొనుచున్నాను."

### క్రొత్త నిబంధనలోని ఇతర అపొస్తలులు

ఎఫెసి 4వ అధ్యాయం ప్రకారము - యేసు ప్రభువు తండ్రి యొద్దకు పరమున కారోహణమైన తర్వాత కూడా

అపొస్తలుల పరిచర్యావరాన్ని సంఘమునకు ఇచ్చుట మానలేదు. మొదటి పండ్రెండుమందికాక, ఇంకను అనేక మంది అపొస్తలులున్నటు చూస్తున్నాము.

**అంద్రోనీకు, యూనీయ**

రోమా 16 : 7 “నాకు బంధువులును, నా తోడి ఖైదీలునైన అంద్రోనీకుకును, యూనీయకును వందనములు, వీరు అపొస్తలులంలో ప్రసిద్ధి కెక్కినవారై, నా కంటె ముందుగా క్రీస్తు నందున్నావారు.”

**అపొల్లో**

1 కొరింథి 4:6-9 “సహోదరులారా, మీరు మమ్మును చూచి లేఖనముల యందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింప కూడదని నేర్చుకొని, మీరొకని పక్షమున మరియొక్కని మీద ఉప్పొంగకుండునట్లు, ఈ మాటలు మీ నిమిత్తమై నా మీదను, అపొల్లో మీదను పెట్టుకొని సాదృశ్యరూపముగా చెప్పియున్నాను.”

“మరణ దండన విధింపబడినవారమైనట్టు దేవుడు అపొస్తలులమైన మమ్మును అందరికంటె కడపట ఉంచి యున్నాడని తోచుచున్నది. మేము లోకమునకును దేవదూతలకును మనుష్యులకును వేడుకగా ఉన్నాము.”

**బర్నబాయు, పౌలు**

అపొ. కార్య. 14:4,14 “ఆ పట్టణపు జన సమూహములో భేదములు పుట్టగా కొందరు యూదుల పక్షము గాను, కొందరు అపొస్తలుల పక్షముగాను ఉండిరి.”

“అపొస్తలులైన బర్నబాయు పౌలును ఈ సంగతి విని, తమ వస్త్రములు చించుకొని సమూహములోనికి జొరబడి....”

**ఎపఫ్రొదితు**

ఫిలిప్పీ 2:25

“మరియు నా సహోదరుడును, జత పనివాడును నా తోడి యోధుడును, మీ దూతయు, నా అవసరమునకు ఉపచరించిన వాడునైన ఎపఫ్రొదితును మీ యొద్దకు పంపుట అగత్యమని అనుకొంటిని.”

**ప్రభువు యొక్క సహోదరుడైన యాకోబు**

గలతి 1 : 19 “అతనిని తప్ప అపొస్తలులలో మరి ఎవనిని నేను చూడలేదు గాని, ప్రభువు యొక్క సహోదరుడైన యాకోబును మాత్రము చూచితిని.”

**మత్తీయ**

అపొ. కార్య. 1 : 26 “అంతట వారు వీరిని గూర్చి చీట్లు వేయగా, మత్తీయ పేరట చీటి వచ్చెను గనుక అతడు పదునొకండు మంది అపొస్తలులతో కూడ లెక్కింపబడెను.”

**సిల్వాను, తిమోతి**

1 థెస్స 1 : 1 “తండ్రియైన దేవునియందును, ప్రభువైన యేసు క్రీస్తునందును ఉన్న థెస్సలొనీకయుల సంఘమునకు పౌలును, సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.”

1 థెస్స 2 : 6

“మరియు మేము క్రీస్తుయొక్క అపొస్తలులమై యున్నందున అధికారము చేయుటకు సమర్థులమైయున్నను, మీ

వలననే గాని యితరుల వలననే గాని మనుష్యుల వలన కలుగు ఘనతను మేము కోరలేదు."

2 కొరింథి 8:23

### తీతు

"తీతు ఎవడని యెవరైన అడిగిన యెడల అతడు నా పాలివాడును మీ విషయములో నా జత పనివాడునైయున్నాడనియు మన సహోదరు లెవరని అడిగిన యెడల వారు సంఘముల దూతలును, క్రీస్తు మహిమయునై యున్నారనియు నేను చెప్పుచున్నాను."

### నేటి సంఘములోని అపొస్తలులు

అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు అనబడు ఆరోహణ పరిచర్యావరాలను యేసు ప్రభువు పరమున కారోహణమైనప్పుడు, ఆయన ద్వారా సంఘమునకు అనుగ్రహించబడినట్టివి. పరిచర్యా ధర్మము జరిగించుటకు దేవుని ప్రజలను సిద్ధపర్చుటకై అవి సంఘములో ఎడతెగక పని చేయుచుండవలెను. (పరిచర్యా ధర్మములు) మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను, ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కల వారమగువరకు ఈలాగు ఆయన నియమించెను.

క్రీస్తు శరీరములో ఈ లక్ష్యములు ఇంకా పూర్తిగా సాధించబడలేదు. గాబట్టి క్రీస్తు అనుగ్రహించిన పరిచర్యావరములన్నీ సంఘములో ఈనాడు క్రియ చేయుచు ఉండవలసినయున్నది. అపొస్తలులు, ప్రవక్తల పరిచర్యలు కూడా ఉండవలసినదే.

### అపొస్తలుని యోగ్యతలు

అపొస్తలులందరూ సంగపెద్దలు గాబట్టి 1 తిమోతి 3:1-7, తీతు 1:6-9 చెప్పబడిన పెద్ద యొక్క సాధారణ లక్షణాలన్నింటినీ కలిగి యుండవలసియున్నారు.

### తండ్రీ యొక్క హృదయము - ప్రేమ

అపొస్తలుడు నిజమైన తండ్రి ప్రేమ వంటి ప్రేమయు హృదయమును కలిగి యుండాలి.

1 కొరింథి 4:15,16

"క్రీస్తు నందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు, అనేకులు లేరు. క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నన్ను నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలు కొనుచున్నాను."

1 కొరింథి 13:1, 4-7

"మనుష్యుల భాషలతోను, దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడి కంచును గణగణలాడు తాళమునై యున్నాను.

ప్రేమ దీర్ఘకాలము సహించును. దయ చూపించును, ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు. అది ఉప్పొంగదు. అమర్యాదగా నడువదు. స్వప్రయోజనమును విచారించుకొనదు. త్వరగా కోపపడదు. అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును. అన్నిటిని నమ్మును. అన్నిటికి నిరీక్షించును. అన్నిటిని ఓర్చును."

### సూచక క్రియలు, అద్భుతములు, మహత్కార్యములు చేయుదురు

అపొస్తలుని యొక్క పరిచర్యలో సూచక క్రియలు, అద్భుతములు, మహత్కార్యములు ఎడతెగక కన్పించు చుండును.

2 కొరింథి 12 : 12

"సూచక క్రియలను, అద్భుతములను, మహత్కార్యములను చేయుట వలన, అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనపరచబడెను."

అపొ. కార్య. 2:43

"అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములను సూచక క్రియలను అపొస్తలుల ద్వారా జరిగెను."

**దీనులై నడుచుకొందురు**

అపొస్తలుడైన వాడు దీనుడై నడుచుకొనును

1 థెస్స 2:6-8

"మరియు మేము క్రీస్తు యొక్క అపొస్తలులమై యున్నందున అధికారము చేయుటకు సమర్థులమై యున్నను మీవలననేగాని, యితరుల వలననేగాని మనుష్యుల వలన కలుగు ఘనతను మేము కోరలేదు. అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. మీరు మాకు బహు ప్రియులై యుంటిరి. గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రముగాను మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్దపడియుంటిమి."

1 కొరిథి 4:9-13

"మరణ దండన విధింపబడిన వారమైనట్టు దేవుడు. అపొస్తలులమైన మమ్మును అందరికంటె కడపట ఉంచి యున్నాడని నాకు తోచుచున్నది. మేము లోకమునకును దేవదూతలకును మనుష్యులకును వేడుకగా నున్నాము. మేము క్రీస్తు నిమిత్తము వెఱ్ఱివారము. మీరు క్రీస్తునందు బుద్ధిమంతులు. మేము బలహీనులము. మీరు బలవంతులు, మీరు ఘనులు, మేము ఘనహీనులము. ఈ గడియ వరకు ఆకలిదప్పులు గలవారము. దిగంబరులము. పిడిగుద్దులు తినుచున్నాము. నిలువరమైన నివాసము లేకయున్నాము. స్వహస్తములతో పనిచేసి కష్టపడుచున్నాము. నిందింపబడియు దీవించుచున్నాము. హింసంపబడియు ఓర్చుకొనుచున్నాము. దూషింపబడియు బతిమాలుకొనుచున్నాము. లోకమునకు మురికిగాను అందరికి పెంటగాను ఇప్పటివరకు ఎంచబడియున్నాము.

**అధికారము**

అపొస్తలుడు అవసరమైనప్పుడు సంఘములో గద్దించి బుద్ధి చెప్పి పరిచేయుటకై అధికారము కలిగి మాట్లాడుటకుగాని, వ్రాయుటకుగాని యిష్టపడి యుండవలెను.

1 కొరింథి 10:8-11

"పడద్రోయుటకు కాక, మిమ్మును కట్టుటకే ప్రభువు మాకు అనుగ్రహించిన అధికారములను గూర్చి, నేనొక వేళ కొంచెము అధికముగా అతిశయపడినను నేను సిగ్గుపరచబడును. నేను వ్రాయు పత్రికల వలన మిమ్మును భయపెట్టవలెనని యున్నట్లు కనబడకుండ ఈ మాట చెప్పుచున్నాను. అతని ప్రతికలు ఘనమైనవనియు, బలీయమైనవియునై యున్నవి గాని అతడు శరీర రూపమునకు బలహీనుడు, అతని ప్రసంగము కొరగానిదని యొకడు అనును. మేమెదట లేనప్పుడు పత్రికల ద్వారా మాటలయం దెట్టి వారమై యున్నామో, యెదుట ఉన్నప్పుడు క్రియయందు అట్టివారమై యుందుమని అట్లనువాడు

తలంచుకొనవలెను."

### సేవకుని మనస్సు

అపొస్తలుడు సేవకుని హృదయము కలవాడైయుండి, ప్రభువు వలె శ్రమలను హింసలను సహించుటకు యిష్టపడవలెను.

మత్తయి 20 : 28

"ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని, పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయ ధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను."

రోమా 1 : 1

"యేసు క్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడిన వాడును, దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడిన వాడునైన పౌలు.... "

2 కొరింథి 11:23-28

"వారు క్రీస్తు పరిచారకులా? వెఱ్ఱివానివలె మాటలాడుచున్నాను. నేనును మరి యొక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాస పడితిని. మరి అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని. అపరిమితముగా దెబ్బలు తింటిని. అనేక మారులు ప్రాణాపాయములలో ఉంటిని. యూదులచేత అయిదుమార్లు ఒకటి తక్కువ నలువది దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని ఒకసారి రాళ్ళతో కొట్టబడితిని. ముమ్మారు ఓడ పగిలి శ్రమపడితిని, ఒక రాత్రింబగళ్ళు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను, నదులవలననైన ఆపదలలోను, దొంగల వలననైన ఆపదలలోను, అన్యజనుల వలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యముల ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను, కపట సహోదరుల వలన ఆపదలలోను, ఉంటిని. ప్రయాసతోను, కష్టముతోను, తరచుగా జాగరణములతోను, ఆకలి దప్పులతోను, తరచుగా ఉపవాసములతోను చలితోను దిగంబరత్వముతోను ఉంటిని. ఇంకను చెప్ప వలసినవి అనేకములున్నవి. ఇవియునుగాక సంఘము లన్నిటిని గూర్చిన చింతయు కలదు. ఈ భారము దిన దినమును నాకు కలుగుచున్నది.

## అపొస్తలుని పరిచర్య

### నూతన సంఘములను స్థాపించుట

పరిశుద్ధాత్ముని ఆజ్ఞానుసారముగా, నూతన సంఘములను పరిచర్యలను స్థాపించి, సువార్త ప్రకటించుటకొరకై స్థానిక సంఘమునుండి పంపబడినవాడు అపొస్తలుడు.

అపో. కార్య. 13:2,3

"వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుండగా పరిశుద్ధాత్మ – నేను బర్నబాను, సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారిమీద చేతులుంచి వారిని పంపిరి."

### పునాదులు వేయుట

అపొస్తలుడు ప్రవక్తలతో కూడి పరిచర్య చేయుచు, నేర్పరియైన శిల్పకారుని వలె యేసు క్రీస్తు బోధ, దేవుని

వాక్యములపై గట్టి పునాది వేయుచున్నాడు. అతడు వేసిన పునాదిపై స్థానిక సంఘము కట్టబడుచున్నది.

గట్టి సిద్ధాంతములపై పునాది వేయుటయు, సంఘములలో స్థిరులైన నాయకులను ఎన్నుకొని నియమించుటయు అపొస్తలుని యొక్క ముఖ్య కర్తవ్యము.

1 కొరింథి. 3:9-15

"మేము దేవుని జత పనివారమై యున్నాము. మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు.

దేవుడు నాకనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పకారుని వలె పునాది వేసితిని. మరియొకడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు. ఈ పునాది యేసు క్రీస్తే: ఎవడైనను ఈ పునాది మీద బంగారము, వెండి, వెలగలరాళ్ళు, కఱ్ఱ, గడ్డి, కొయ్య కాలు మొదలైన వాటితో కట్టినయెడల, వాని వాని పని కనబడును. ఆ దినము దానిని తేటపరచును. అది అగ్నిచేత బయలుపరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాదిమీద ఒకడు కట్టిన పని నిలిచిన యెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చి వేయబడినయెడల వానికి కష్టము కలుగును. అతడు తన మట్టుకు రక్షింపబడును గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును."

రోమా 15 : 20

"నేనైతే మరియొకని పునాదిమీద కట్టుకుండు నిమిత్తము – ఆయనను గూర్చిన సమాచార మెవరికి తెలియజేయ బడలేదో వారు చూతురనియు, విననివారు గ్రహింతురనియు, వ్రాయబడిన ప్రకారము క్రీస్తు నామమెరుగని చోట్లను సువార్తను ప్రకటింప వలెనని మిక్కిలి ఆశగలవాడనై యుండి అలాగున ప్రకటించితిని."

1 కొరింథి 9 : 12

"నేను స్వతంత్రుడను కానా? నేను అపొస్తలుడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా? ప్రభువు నందు నా పనికి ఫలము మీరు కారా? ఇతరులకు నేను అపొస్తలుడను కాకపోయినను మీ మట్టుకైనను అపొస్తలుడనై యున్నాను. ప్రభువునందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా?"

ఎఫెసి 2 : 20

"క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులను, ప్రవక్తలను చేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు."

**బైబిలు పాఠశాలలను స్థాపించుట**

క్రైస్తవ జయజీవితము జీవించుటకును, అద్భుతములతో కూడిన సువార్త ప్రచారమునకును, విశ్వాసులను తర్ఫీదు చేయుటకై అపొస్తలుడు బైబిల్ స్కూళ్ళను స్థాపించును. ఐదు విధములైన పరిచర్యలకొరకు కొందరు విశ్వాసులకు గల పిలుపును గుర్తించి, దేవుడు పిలిచిన పరిచర్య కొరకై ఆ విశ్వాసులకు తర్ఫీదునిచ్చును.

అపొ. కార్య. 19 : 11

"శిష్యులను ప్రత్యేక పరచుకొని, ప్రతిదినము తురన్ను అను ఒకని పాఠశాలలో తర్కించుచు వచ్చెను. రెండేండ్ల వరకు ఈలాగున జరిగెను. గనుక యూదులేమి గ్రీసు దేశస్థులేమి ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి. మరియు దేవుడు పౌలుచేత విశేషమైన అద్భుతములను చేయించెను."

పౌలు అనుదినము తురన్ను పాఠశాలలో బోధించినందుచేత – ఆసియాలోని వారందరు ప్రభువు వాక్యము విన్నారు. పౌలు అనేకులకు బోధించి, వారి ద్వారా తనను ఇతరులకు బయలుపర్చుకొన్నాడు. వారు వెళ్ళి ఆ ప్రాంతములో నివసించుచున్న వారికందరికి అద్భుత కార్యములతో పాటు సువార్తను ప్రకటించారు.

## పూర్వముండిన సంఘములను బలపర్చుట

అపొస్తలులందరూ క్రొత్త సంఘాలను స్థాపించలేదుగాని, "పరిశుద్ధులందరికి ఒక్కసారే అప్పగించబడిన విశ్వాసమునందు ఆ సంఘములను స్థాపించుటలో సహాయపడినారని క్రొత్త నిబంధనలో నేర్చుకొంటున్నాము.

యూదా 1 : 3

"పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తము మీరు పోరాడవలెనని మిమ్మును వేడుకొనుచు మీకు వ్రాయవలసి వచ్చెను.

## పెద్దలను నియమించి అభిషేకించుట

వారు స్థాపించిన ప్రతి సంఘములోను అపొస్తలులు, పెద్దలను నియమించి అభిషేకించుచున్నారు.

అపొ. కార్య. 6:1-6

"ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్న చూపు చూచిరని హెబ్రీయుల మీద, గ్రీకు భాష మాట్లాడు యూదులు సణగసాగిరి. అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి – మేము దేవుని వాక్యము బోధించుట మాని ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకొని మంచి పేరుపొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము. అయితే మేము ప్రార్థన యందును, వాక్య పరిచర్య యందును ఎడతెగక యందుమని చెప్పిరి. ఈ మాట తన సమూహమంతటికి ఇష్టమైనందున వారు విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను నిండుకొనిన వాడైన స్తెఫెను, ఫిలిప్పు, ప్రొకోరు, నీకానోరు, తీమోను పర్మెనాసు, యుదాల మత ప్రవిష్టుడును, అంతియొకయు వాడును అగు నికోలాను అనువారిని ఏర్పరచుకొని, వారిని అపొస్తలుల యెదుట నిలువబెట్టిరి. వీరు ప్రార్థనచేసి, వారిమీద చేతులుంచిరి."

## దేవుని పిలుపును స్థిరపర్చుట

కొందరు విశ్వాసులు జీవితములందు గల దేవుని పిలుపును స్థిరపర్చుటకై ప్రవక్తలతో కూడుకొని పరిచరింతును.

1 తిమోతి : 8

"నా కుమారుడవైన తిమోతి. నీవు విశ్వాసమును, మంచి మనస్సాక్షియు కలిగిన వాడవై , నిన్ను గూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటిని బట్టి ఈ అజ్ఞను నీకు అప్పగించుచున్నాను."

## ఆత్మవరముల నందించుట

పెద్దల సమాజముతో కూడుకొని చేతులుంచుట ద్వారా, ఆత్మవరములందు క్రియ చేయునట్టు విశ్వాసుల కందించి అప్పగింతురు.

2 తిమోతి 1 : 6

"ఆ హేతువు చేత నా హస్త నిక్షేపణము వలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప జేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను."

రోమా 1 : 12

"ఆత్మ సంబంధమైన కృపవరమేదైనను మీకిచ్చుటకు మిమ్మును చూడవలెనని మిగుల అపేక్షించు చున్నాను."

### అపొస్తలుని గుర్తించుట

అపొస్తలుడు ఒక మనుష్యుని ద్వారా గాని లేక ఒక సమూహము ద్వారాగాని నియమింపబడడు. అతడు యేసు ప్రభవు వలన నియమింపబడుచున్నాడు. అతడెవరికి పరిచర్య చేయునో వారు అతనిలోని పరిచర్యవరమును గుర్తించి అంగీకరింతురు. ఈ గుర్తింపు, అంగీకారములు లేక ఒక సంస్థ లేక సమాజము లేక డినామినేషను వలన అతడు పొందిన హోదా, అధికార పదవుల వలన వచ్చునది కాదు. అది బలిమిచేత నైనను, రాజకీయ స్థితిని బట్టి కాని వచ్చునది కాదు.

ఈ అంగీకారము, కొన్ని స్థానిక సంఘాలలోని ఆత్మీయ నాయకులైన వారితో ఆత్మయందు కలుగుచున్న లోతైన వ్యక్తిగత బాంధవ్యము ద్వారా వచ్చేది.

### క్రొత్త సంఘముల ద్వారా

ఈ బంధుత్వము అపొస్తలుడు స్థాపించిన సంఘాలలో ఉంటుంది. అపొస్తలుని పరిచర్యా ఫలితము ద్వారా, అతని పరిచర్యా వరములు బయలుపర్చబడి స్థిరపర్చబడతాయి.

### పూర్వమున్న సంఘముల ద్వారా

అపొస్తలుని ద్వారా స్థాపించబడని సంఘాల్లో కూడా ఈ బాంధవ్యము ఉండవచ్చు. లేదా అపొస్తలుని మరణం ద్వారా గాని, సమర్ధత లేనందుచేతగాని, లేదా ఆత్మ నడిపింపు వలన కలిగిన ఇతర కారణాలను బట్టిగాని అపొస్తలునితో సంబంధము లేకుండా ఉన్న సంఘాల్లో కూడా కనిపించవచ్చు.

### ఐక్యత

ఒక అపొస్తలునితో సంబంధము కలిగి, అతని అధికారము క్రింద పని చేయుచున్న ఒక స్థానిక సంఘము పరిశుద్ధులతో పరిచర్యా ధర్మము జరుగుటకు సహాయ పడినట్లయితే మరియొక అపొస్తలుని పరిచర్యను కూడా గుర్తించి అంగీకరించవచ్చును. అయితే ఆ స్థానిక సంఘమందు విశ్వాసుల సమాజము ద్వారా గుర్తింపబడి పరి పాలన చేయుచున్న ఆ మొదటి అపొస్తలుని అధికారము ఈ రెండవ అపొస్తలునికి ఉండదు. స్థానిక సంఘముద్వారా గుర్తించబడి అంగీకరించబడిన ఆ మొదటి అపొస్తలునితో సంపూర్ణ సామరస్యము లేని మాటనైనను క్రియనైనను చేయకుండ యిట్టి అపొస్తలులు జాగ్రత్తు పడవలెను.

## పరిచర్య స్థిరపర్చబడెను

### ప్రవక్త ద్వారా

ప్రతి స్థానిక సంఘమూ అపొస్తలులను గుర్తించక పోవచ్చు వారు అపొస్తలులు పరిచర్యావరములందు మనుష్యుల వలన

కాక, దేవుని వలన నియమింపబడ్డారు. అయినప్పటికీ, అతడు ఏ స్థానిక సంఘములో అపొస్తలుడుగా అంగీకరించబడవలసి యున్నాడో, ఏ విశ్వాసుల సమాజములో అతడు అపొస్తలుని పని నెరవేర్చవలసి యున్నాడో, అక్కడ అతని పరిచర్యావరములు బయలుపర్చబడి అంగీకరించబడును. అప్పుడప్పుడూ, ప్రవచన వరము గల ప్రవక్త ద్వారాగాని, లేక స్థానిక సంఘములోని యొక పెద్ద ద్వారాగాని, దేవుడు మాట్లాడి ఆ పరిచర్యా వరమును స్థిరపర్చును.

పౌలు అపొస్తలుడుగా అందరి వలన గుర్తించబడలేదు. అందరూ పౌలును అపొస్తలునిగా అంగీకరించ లేదు.

1 కొరింథి 9 : 1-3

"నేను స్వతంత్రుడను కానా? నేను అపొస్తలుడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా? ప్రభువు నందు నాపనికి ఫలము మీరు కారా? ఇతరులకు ననే అపొస్తలుడను కాకపోయినను మీ మట్టుకైతే నేను అపొస్తలుడనై యున్నాను. ప్రభువునందు నా అపొస్తలత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా?

నన్ను విమర్శించువారికి నేను చెప్పు సమాధానమిదే."

అపొస్తలుని పంపుచున్న సంఘములోని విశ్వాసులు అపొస్తలుని యొక్క పరిచర్యా వరమును గుర్తించగలరు - ఎందుకనగా ప్రవక్తల, పెద్దల పరిచర్య ద్వారా దేవుడా సంఘములో దీనిని స్థిరపరచియున్నాడు.

**తన ద్వారా**

అపొస్తలుడు కూడా తనకు గల పరిచర్యావరమును గుర్తించును

**అబద్ధికులైన అపొస్తలులను గూర్చి హెచ్చరిక**

అబద్ధ బోధలతో ప్రజలను దారి తప్పించునట్టి, దొంగ అపొస్తలులను గూర్చి దేవుని వాక్యము హెచ్చరించు చున్నాది.

2 కొరింథి 11 : 13

"ఏల యనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారై యుండి, దొంగ అపొస్తలులును మొసగాండ్రగు పనివారునై యున్నారు."

"నీ క్రియలను, నీ కష్టమును, నీ సహనమును నే నెరుగుదును. నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటి వనియు ...." ప్రకటన 2 : 2

## ప్రశ్నలు - జవాబులు

1. అపొస్తలుని గూర్చి సంగ్రహముగా వివరించుము?

2. అపొస్తలుని యొక్క అయిదు ప్రత్యేక లక్షణములను వ్రాయుము?

3. అపొస్తలుని పరిచర్య ఎట్టిదో వర్ణింపుము?

## పాఠము - 4

# అపోస్తలుని పరిచర్య

1 కొరింథి 12 : 28

"మరియు దేవుని సంఘములో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయు వారినిగాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గల వారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయు వారినిగాను, కొందరిని నానా బాషలు మాటలాడు వారినిగాను నియమించెను."

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తకులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను"

## అపొస్తలు డెట్లు పని చేయును ?

### ధైర్యముతోను, అధికారముతోను

అపొస్తలుడు - శ్రమల యందును, ప్రాణాపాయములందును గొప్ప ధైర్యముతోను, అధికారముతోను పరిచర్య చేయును.

అపొ. కార్య. 4 : 29-31

“ప్రభువా ఈ సంమయము నందు వారి బెదిరింపులు చూచి, రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహత్కార్యములను చేయుటకును నీ చెయ్యి చాచి యుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహింపుము.

వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి.”

పాత నిబందన ముఖ్యముగా ప్రవక్తలచే వ్రాయబడినది. క్రొత్త నిబంధన అపొస్తలుల ద్వారా వ్రాయబడినది. సంఘ యుగములో గొప్ప అధికారముతో మాట్లాడి పరిచర్య చేయువారు ప్రవక్తలు కారు అపొస్తలులే.

### బయలు పర్చబడిన జ్ఞానముతో

దేవుని వాక్య సత్యములను గ్రహించి బయలు పర్చబడిన జ్ఞానముతో అపొస్తలుడు పరిచర్య చేయును. గలతి 1 : 11-12.

“సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచన ప్రకారమైనదికాదని మీకు తెలియజేప్పుచున్నాను. మనుష్యుని వలన దానిని నేను పొందలేదు. నా కెవడును దాని బోధింపను లేదు గాని యేసు క్రీస్తు బయలుపరచుట చేతనే అది నాకు లభించినది.”

ఎఫెసి 3 : 5

“ ఈ మర్మమిప్పుడు ఆత్మమూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును, ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్లుగా పూర్వకాలముల యందు మనుష్యులకు తెలియపరచబడలేదు.”

### పరిచర్యా వరములన్నిటి యందును

ఐదు విదములైన పరిచర్య ధర్మములలోనికి పిలువబడిన వారందరి అపొస్తలుడు కూడా, తన పరిచర్యా ధర్మములోనికి దేవుని వలన పిలువబడి యున్నాడు. అయితే, అపొస్తలుడుగా అతని పరిచర్యావరము గుర్తింపబడి, స్థానిక సంఘము ద్వారా అపొస్తలుని ధర్మము నెరవేర్చుటకై పంపబడి, పని చేయుటకు మొదలు పెట్టు వరకు అతడు ఎదుగుచు పరిపూర్ణత పొందవలసియున్నాడు. ఈ కాలమందు ప్రవక్త, బోధకుడు, కాపరి, సువార్తికుడు మొదలైన యితర పరిచర్యా వరములతో పని చేయుచుండవచ్చును.

అపొస్తలుని పరిచర్యా ధర్మము ప్రారంభమైన పిదప, అపొస్తలుని ప్రత్యేక పరిచర్యా కార్యములతోపాటు, ప్రవక్తగా, కాపరిగా, బోధకుడుగా, సువార్తికుడుగా కూడ పని చేయును.

### ఒక మాదిరిగా

దేవునితో లోతైన అనుభవము గలిగి యుండుటకు అపొస్తలుడు మాదిరిగా నుండును. “నేను ప్రభువును చూచితి” నని పౌలు చెప్పుచున్నాడు. వ్యక్తిగతముగా దేవునితో లోతైన సంబంధము గలవారై పౌలు నడచుకొని, విశ్వాసులందరికి ఎల్లప్పటికి ఒక మాదిరిగా నుండెను.

1 కొరింథి 9 : 1

“నేను స్వతంత్రుడను కానా? నేను అపొస్తలుడను కానా? మన ప్రభువైన యేసును నేను చూడలేదా? ప్రభువు

నందు నా అపొస్తలతత్వమునకు ముద్రగా ఉన్నవారు మీరే కారా?

1 కొరింథి 11 : 1

“నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి.”

2 కొరింథి 6 : 3-10

“మా పరిచర్య నిందింపబడకుండు నిమిత్తము ఏ విషయములోనైనను అభ్యంతరమేమియు కలుగజేయక శ్రమల యందును, ఇబ్బందుల యందును, ఇరుకుల యందును, దెబ్బల యందును, చెరసాలలోను, అల్లరులలోను ప్రయాసములలోను, జాగరములలోను, ఉపవాసములలోను మిగుల ఓర్పుగల వారమై, పవిత్రతోను, జ్ఞానముతోను, దీర్ఘ శాంతముతోను, దయతోను, పరిశుద్ధాత్మ వలనను నిష్కపటమైన ప్రేమతోను, సత్య వాక్యము చెప్పుట వలనను, దేవుని బలము వలనను, కుడి యెడమల నీతి అయుధములు కలిగి ఘనతా ఘనతల వలనను, సుకీర్తి దుష్కీర్తుల వలనను, దేవుని పరిచారకులమై యుండి, అన్ని స్థితులలో మమ్మును మేమే మెప్పించుకొనుచున్నాము. మేము మోస గాంద్రమైనట్లుండియు సత్యవంతులము తెలియబడినవారమై నట్టుండియు ఇదిగో బ్రతుకు చున్నవారము, శిక్షింపబడిన వారమై నట్లుండియు చంపబడని వారము. దుఃఖపడినవారమై నట్టుండియు ఎల్లప్పుడు సంతోషించువారము, దరిద్రులమైనట్లుండియు అనేకులకు ఐశ్వర్యము కలిగించువారము ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగిన వారము.”

### తండ్రి బాంధవ్యములో

అపొస్తలుని పరిచర్యా ధర్మము పొందినవాడై తానెవరికి పరిచర్య చేయునో అట్టి వారికి “తండ్రి” యనెడి ఒక ప్రత్యేకమైన బాంధవ్యమును అపొస్తలుడు కలిగియుండును. ఐదు విధములైన ఇతర పరిచర్యా ధర్మములు గల వారితోను, స్థానిక సంఘములోని విశ్వాసులతోను అపొస్తలుడు దగ్గర సంబంధము గలిగి యుండును.

అపొస్తలుడు ప్రేమ గల తండ్రి హృదయము గలిగి యుండును సంఘములోని విశ్వాసులను పెద్దలను అతడు ప్రేమించి, పోషించి, ధైర్యపరచి, బోధించి, బుద్ది చెప్పి పరిపాలించును. వారు నడువ వలసిన మార్గములలో చక్కగా నడ పించును స్వంత కుటుంబ సభ్యుల విషయమై ప్రేమ గల తండ్రి శ్రద్ధ తీసికొని విధముగా అతడు వారి యెడల నడుచుకొనును. అతడు తన జీవితము ద్వారా, పరలోకమందున్న ప్రేమ గల తండ్రిని తాను పరిచర్య చేయువారికి బయలుపరచును.

1 కొరింథి 4 : 14-17

“మిమ్మును సిగ్గుపరచవలెనని కాదు గాని, నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి చెప్పుటకు ఈ మాటలు వ్రాయుచున్నాను. క్రీస్తు నందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని గనుక మీరు నన్ను పోలి నడుచుకొనువారై యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇందు నిమిత్తము ప్రభువు నందు నాకు ప్రియుడును, నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీ యొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తు నందు నేను నడుచుకొను విధమును అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విదమును మీకు జ్ఞాపకము చేయును.”

ఫిలిప్పీ 2 : 22

“అతని యోగ్యత మీరెరుగుదురు. తండ్రికి కుమారుడేలాగు సేవ చేయునో ఆలాగే అతడు నాతో కూడ సువార్త వ్యాపకము నిమిత్తము సేవ చేసెను.”

1 థెస్స 2 : 6-12

“మీ వలననే గాని, యితరుల వలననే గాని, మనుష్యుల వలన కలుగు ఘనతను మేము కోరలేదు.

అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంతబిడ్డను గారవించునట్లుగా మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి. మీరు మాకు బహు ప్రియులై యుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గల వారమై దేవుని సువార్తను మాత్రముగాక, మా ప్రాణములను గూడ మీకిచ్చుటకు సిద్ధపడి యుంటిమి. అవును సమక్షదరులారా, మా ప్రయాసమును, కష్టమును మాకు జ్ఞాపకమున్నది గదా, మేము మీలో ఎవనికైనను భారముగా ఉండకూడదని రాత్రింబగళ్ళు కష్టము చేసి జీవనము చేయుచు మీకు దేవుని సువార్త ప్రకటించితిమి. మేమే విశ్వాసులైన మీ యెదుట ఎంత భక్తిగాను, నీతిగాను, అనింద్యముగాను, ప్రవర్తించితిమో దానికి మీరు సాక్షులు. దేవుడు సాక్షి, తన రాజ్యమునకు, మహిమకును మిమ్మును పిలుచుచున్న దేవునికి తగినట్లుగా మీరు నడుచుకొనవలెనని మేము మీలో ప్రతి వానిని హెచ్చరించుచు, ధైర్యపరచుచు సాక్ష్య మిచ్చుచు తండ్రి తన బిడ్డల యెడల నడచుకొను రీతిగా మీలో ప్రతివాని యెడల మేము నడుచు కొంటిమని మీకు తెలియును.”

## సూచక క్రియలు అద్భుతములలో

అపొస్తలుని పరిచర్యలో గొప్ప సూచక క్రియలు, అద్భుతములు, స్వస్థతలు ఎడతెగక ప్రత్యక్షమగుచుండును.

రోమా 15 : 17-19

“కాగా క్రీస్తు యేసును బట్టి దేవుని విషయమైన సంగతులలో నాకు అతిశయ కారణము కలదు. ఏలాగనగా, అన్యజనులు విధేయులగునట్లు, వాక్యము చేతను, క్రియచేతను, గురుతుల బలము చేతను, మహత్కార్యముల బలము చేతను, పరిశుద్ధాత్మ బలము చేతను, క్రీస్తు నా ద్వారా చేయించిన వాటిని గూర్చియే గాని మరి దేనిని గూర్చియు మాట లాడ తెగింపను. కాబట్టి యెరూషలేము మొదలుకొని చుట్టుపట్లనున్న ప్రదేశములందు, ఇల్లూరికు ప్రాంతము వరకు క్రీస్తు సువార్తను పూర్ణముగా ప్రకటించియున్నాను.”

2 కొరింధి 12 : 12

“సూచక క్రియలను అద్భుతములను మహత్కార్యములను చేయుటవలన, అపొస్తలుని యొక్క చిహ్నములు పూర్ణమైన ఓరిమితో మీ మధ్యను నిజముగా కనుపరచబడెను.”

అపొ. కార్య. 2 : 42-43

“వీరు అపొస్తలుల బోధ యందును, సహవాసమందును, రొట్టె విరచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి.”

అప్పుడు ప్రతి వానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములను సూచక క్రియలను అపొస్తలుల ద్వారా జరిగెను.”

అపొ. కార్య. 5 : 12

“ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలును, మహత్కార్యములను అపొస్తలుల చేత చేయబడు చుండెను.’
’

## తగ్గింపు గల ఆత్మ

దీన స్వభావము గలిగియుండుట అపొస్తలుని లక్షణము, అతని పరిచర్య నియంత పరిపాలనవలె ఉండదు.

2 కొరింథి 1 : 24

“మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని ఈలాగు చెప్పుట లేదుగాని, మీ ఆనందమునకు సహకారులమైయున్నాము విశ్వాసము చేతనే మీరు నిలుకడగా ఉన్నారు.”

గొఱ్ఱెలపై ప్రభువువలె అధికారము చేయక, వారితో తాను ఆత్మీయముగా ఎంతో శ్రద్ధతోను, ఓపికతోను ఏర్పరచుకొన్న సంబంధమును బట్టి తండ్రివలెను పరిచారకుని వలెను ఉండును.”

1 పేతురు 5 : 2

“బలిమి చేతగాక, దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో గాక సిద్ధ మనస్సుతోను మీ మధ్య నున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి.”

అపొస్తలుడు మానవ సాంప్రదాయానుసారమైన ప్రభుత్వములో ఉన్నత స్థానమందుండు ఉద్యోగివలె ఉండునని పొరపాటుగా తలంచుచున్నారు. అధికారముతో తన క్రింద నుండు వారిని నడిపించే గొప్ప ఉద్యోగి వంటి వాడని చాలామంది అభిప్రాయము.

అట్లుకాక, అందరికంటె క్రింద స్థానములో నుండునది అపొస్తలుని పరిచర్య. అతడు ప్రవక్తతో కలిసి పునాదులు వేయును. గొప్ప ఆత్మీయాధికారముతోను, బయలు పర్చబడిన గొప్ప జ్ఞానముతోను అతడు మాట్లాడి పరిచర్య చేయును. అయితే ఈ అధికారము తన్నుతాను సేవకునివలె తగ్గించుకొన్న వాని హృదయములో నుండి బయలుదేరునట్టిది. అపొస్తలుని పరిచర్యపై నుండి క్రిందికి వచ్చునది కాక, క్రింది నుండి పైకి పోవునదిగ ఉండును. సంఘ పరిపాలనలో అపొస్తలుడును పేరును బట్టిగాక, క్రీస్తు శరీరములో అతడు చేయు పనులను బట్టి అతని అధికార క్రియలు గుర్తింపబడును.

## సేవకులుగా

### పౌలు

ఆది అపొస్తలులు తమ్మును తాము సేవకులమని చెప్పుకొనిరి.

తీతు 1 : 1

“దేవుడు ఏర్పరచుకొనిన వారి విశ్వాసము నిమిత్తమును, నిత్యజీవమును గూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికి ఆధారమగు సత్య విషయమైన అనుభవ జ్ఞానము నిమిత్తమును, దేవుని దాసుడును, యేసు క్రీస్తు అపొస్తలుడైన పౌలు.... ”

రోమా 1 : 1

“యేసు క్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడినవాడును, దేవుని సువార్త నిమిత్తము ప్రత్యేకింపబడిన వాడునైన పౌలు.”

### పౌలు, తిమోతి

ఫిలిప్పీ 1 : 1

“ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసు నందలి సకల పరిశుద్ధులకును, అధ్యక్షులకును, పరిచారకులకును క్రీస్తుయేసు దాసులైన పౌలును తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది.

### యాకోబు

“దేవుని యొక్కయు ప్రభువైన యేసు క్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్య దేశముల యందు చెదరియున్న

పంద్రెండు గోత్రముల వారికి శుభమని చెప్పి వ్రాయునది.

**పేతురు**

2 పేతురు 1 : 1

"యేసు క్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సిమోను పేతురు మన దేవుని యొక్కయు, రక్షకుడైన యేసు క్రీస్తు యొక్కయు నీతిని బట్టి, మా వలెనే అమూల్యమైన విశ్వాసము పొందిన వారికి శుభమని చెప్పి వ్రాయునది."

**యోహాను**

ప్రకటన 1 : 1

"యేసు క్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడైన యూదా, తండ్రియైన దేవుని యందు ప్రేమింపబడి, యేసు క్రీస్తు నందు భద్రము చేయబడి పిలువబడిన వారికి శుభమని చెప్పి వ్రాయునది."

క్రీస్తు శరీరమైన సంఘములో అహంకారమునకు తావు లేదు. కొన్ని కార్యములు జరిగించుటకై దేవుడొక వ్యక్తిని వాడుకొనవచ్చును. అయితే అతడు అతిశయముతో నెన్నడు నడుచుకొనగూడదు.

## అపొస్తలుని అధికారము

అపొస్తలుడు "తండ్రి" అధికారముతో మాట్లాడినప్పటికిని తాను కూడా అధికారమునకు లోబడియుండును. సంత్యంబంధము గలిగి. అధికారమునకు లోబడియుండువాడే, అధికరాముతో మాట్లాడగలడు. తన్ను పంపిన పెద్దలకును ఇతర అపొస్తలులకును లెక్క అప్పగించవలసినవాడై యుండును.

మత్తయి 8 : 9,10

"నేను కూడా అధికారమునకు లోబడిన వాడును, నా చేతి క్రింద సైనికులున్నారు. నేను ఒకని పొమ్మంటే పోవును. ఒకని రమ్మంటే వచ్చును. నా దాసుని ఈపని చేయుమంటే చేయును అని యుత్తర మిచ్చెను."

యేసు  మాట విని ఆశ్చర్యపడి, వెంట వచ్చుచున్న వారిని చూచి ఇశ్రాయేలులో నెవనికైనను నే నింత విశ్వాసమున్నట్లు చూడలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను."

పేతురు పౌలుల పరిచర్యలలో అపొస్తలుల అధికారానికి సరియైన ఉదాహరణలు మనకు కనిపించును. నియంతలవలె వారెన్నడూ శాసించక, క్షేమాభివృద్ధికై తమ అధికారాన్ని వినియోగించారు.

2 కొరింథి 1 : 24

"మీ విశ్వాసము మీద మేము ప్రభువులమని యీలాగు చెప్పుట లేదు గాని మా ఆనందమునకు సహకారులమై యున్నాము. విశ్వాసము చేతనే మీరు నిలుకడగా ఉన్నారు."

2 కొరింథి 10 : 8

"పడద్రోయుటకు కాక మిమ్మును కట్టుటకే ప్రభువు మాకు అనుగ్రహించిన అధికారమును గూర్చి నేనొక వేళ కొంచెము అధికముగా అతిశయపడినను నేను సిగ్గు పరచబడను."

లూకా 22 : 24-27

“తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారలో పుట్టగా ఆయన వారితో ఇట్లనెను – అన్యజనములలో రాజులు వారి మీద ప్రభుత్వము చేయుదురు. వారి మీద అధికారము చేయువారు ఉపకారులను బడుదురు. మీరైతే ఆలాగు ఉండరాదు. మీలో గొప్పవాడు చిన్నవాని వలెను. అధిపతి పరిచారకుని వలెను ఉండవలెను. గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా? పరిచర్య చేయువాడా పంక్తిని కూర్చుండు వాడే గదా  అయినను నేను మీ పరిచర్య చేయువాని వలె ఉన్నాను.”

## అపొస్తలుని అధికారము యొక్క ఉద్ధేశ్యము

### పరిపాలించుటకు

అపొస్తలుల స్థానిక సంఘములను పాలన చేయుచు, వారిని కట్టుచు, అవసరమైన క్రమశిక్షణ నిచ్చుచు. వారు స్థిరులై, భద్రపరచబడునట్లుగా ప్రతి వారి కొరకు లెక్క అప్పగించువారగుచున్నారు.

### క్రమశిక్షణ నిచ్చుటకు

ఒక స్థానిక సంఘమును దాని నాయకులను, అవసరమని తోచిన యెడల పెద్దలు, కాపరుల చేత అదుపు చేయబడని విశ్వాసులను, క్రమశిక్షణలో పెట్టుటకు అపొస్తలులు తమ అధికారమును వినియోగించుదురు.

1 కొరింథి 4 : 14, 15, 21

“మిమ్మును సిగ్గు పరచవలెనని కాదుగాని నా ప్రియమైన పిల్లలని మీకు బుద్ధి చెప్పుటకు ఈ మాటలు వ్రాయచున్నాను. క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేల మంది యున్నను తండ్రులు అనేకులు లేరు.”

మీరేది కోరుచున్నారు? బెత్తముతో నేను మీ యొద్దకు రావలెనా? ప్రేమతోను సాత్వికమైన మనస్సుతోను రావలెనా?”

1 కొరింథి 5 : 1–5

“మీలో జారత్వమున్నదని వదంతి కలదు. మీలో ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట. అట్టి జారత్వము అన్యజనులలోనైనను జరుగదు. ఇట్లుండియు మీ రుప్పొంగుచున్నారే గాని మీరెంత మాత్రము దుఃఖపడి యిలాటి కార్యము చేసిన వానిని మీలో నుండి వెలవేసినవారు కారు. నేను దేహ విషయమై దూరముగా ఉన్నను ఆత్మ విషయమై సమీపముగా ఉండి, మీతోకూడ ఉండినట్లుగానే యిట్టికార్యము ఈలాగు చేసిన వానిని గూర్చి యిదివరకే తీర్పుతీర్చియున్నాను. ఏమనగా ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు, శరీరేచ్ఛలు నశించుటకై మన ప్రభువైన యేసు క్రీస్తు నామమున మీరును నా ఆత్మయు మన ప్రభువైన యేసు క్రీస్తు బలముతో కూడి వచ్చినప్పుడు, అట్టి వానిని సాతానుకు అప్పగింపవలెను.”

2 కొరింథి 13 : 2–4

“నేను మునుపు చెప్పితిని, నేనిప్పుడు మీయొద్ద లేకున్నను రెండవసారి మీ యొద్ద నున్నట్లుగానే మునుపటినుండి పాపము చేయుచుండిన వారికిని మిగిలిన వారికందరికిని ముందుగా తెలియజేయును దేమనగా నేను తిరిగి వచ్చిన యెడల కనికరము చూపను. క్రీస్తు నా యందు పలుకుచున్నాడని ఋజువు కోరుచున్నారా? ఆయన మీ యెడల  బలహీనుడు కాడుగాని, మీయందు శక్తివంతుడై యున్నాడు. బలహీనతను బట్టి ఆయన సిలువ వేయబడెను గాని, దేవుని శక్తిని బట్టి జీవించుచున్నాడు. మేమును ఆయన యందుండి, బలహీనులమై యున్నాముగాని, మీ యెడల దేవుని శక్తిని బట్టి ఆయనతో

కూడ జీవము గలవారము."

### పశ్చాత్తాపము తెచ్చుటకు

అపొస్తలుని పరిచర్య ద్వారా ప్రజల నడుమ పశ్చాత్తాపము, విడుదల, ఉజ్జీవము, సమర్పణ కలుగుచున్నది.

అపో. కార్య. 19 : 17-20

"ఈ సంగతి ఎఫెసులో కాపురమున్న సమస్తమైన యూదులకును, గ్రీకు దేశస్థులకును తెలియవచ్చినప్పుడు వారి కందరికి భయము కలిగెను. కనుక ప్రభువైన యేసు నామము ఘనపరచబడెను. విశ్వాసించిన వారు అనేకులు వచ్చి తాము చేసిన వాటిని తెలియజేసి యొప్పుకొనిరి. మరియు మాంత్రిక విద్య అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములు తెచ్చి అందరి యెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్క చూడగా వాటి వలె యేబది వేల వెండి రూకలాయెను. ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను."

### గృహ నిర్వాహకత్వమును ఏర్పరచును

స్థానిక సంఘములో అర్థిక సంబంధమైన లెక్కలను అప్పగించు పరిస్థితిని ఏర్పాటు చేయును.

1 కొరింథి 16 : 1-4

"పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘమునకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండ ప్రతి ఆదివారమున, మీలో ప్రతి వాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చయవలెను. నేను వచ్చినప్పుడు మీరెవరిని యోగ్యులని యెంచి పత్రిక నిత్తురో వారి చేత మీ ఉపకార ద్రవ్యమును యెరుషలేమునకు పంపుదును. నేను కూడ వెళ్ళుట యుక్తమైన యెడల వారు నాతో కూడ వత్తురు."

### స్థిరపర్చుటకు

అపొస్తలుడు సంఘములో స్థిరత్వమును నెలకొల్పి, అబద్ధ బోధల నుండి రక్షింపబడునట్లు దేవుని వాక్య మందు వేరు పారిన వారిగా చేయును.

ఎఫెసి 4 : 14

"అందువలన మన మిక మీదట పసిపిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయముల చేత, వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకును ఇటు ఆటు కొట్టుకొనిపోవుచు అలల చేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక .... "

కొలస్సి 2 : 6, 7

"కావున మీరు ప్రభువైన క్రీస్తు యేసును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరు పారినవారై, యింటి వలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి."

### కాపుదలను సిద్ధపర్చుటకు

అపొస్తలుడు తాను స్థాపించిన సంఘములకును, తన పరిచర్య నంగీకరించిన సంఘములకును కావలిగా నుండును.

హెబ్రీ 13 : 17

“మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్ప చెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు. వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడి యుండుడి.”

## పరిచర్యకు మూల స్థానములు

అపొస్తలుడు తానున్న స్థానిక సంఘములో పెద్దగా పని చేయును. తన స్థానిక సంఘములో పరిచర్య చేయు వారందరితో నొకడుగా నుండి పని చేయును. అయితే ఈ పరిచర్య చేయు గుంపుకు, కాపరివరము గల ఒక సంఘ పెద్ద నాయకుడై నడిపించును.

### పరిచర్యా గుంపులు

అపొస్తలుల గుంపును సాధారణముగా ఒక అపొస్తలుడే నడిపించును.

ఈ గుంపులో విశ్వాసులతో, ఐదు విధములైన పరిచర్యా ధర్మములలో పని చేయుచున్న యితరులు కూడ చేర్చబడవచ్చును. ఐదు విధములైన పరిచర్యలుకై పిలుపును పొంది. ఇంకను అభిషేకించి పంపబడక, సిద్ధపడుచున్న వారిని కూడ ఈ గుంపులో చేర్చుకొనవచ్చును. ఉపకారము చేయుట యనెడి పరిచర్యలో నున్న వారిని కూడ ఈ గుంపులో చేర్చుకొనవచ్చును.

ప్రతి గుంపులోని ప్రతి సభ్యులందరు, ఒక స్థానిక సంఘముతోను, సభ్యులందరితోను సామీప్య సంబందము కలిగియుండి, అపొస్తలుని యొక్క ఆత్మీయ నాయకత్వమును అంగీకరించి అనుసరించువారై యుండవలెను. సువార్త ప్రారంభము, నూతన సంఘములను బైబిలు పాఠశాలల స్థాపన, ఉన్న సంఘములను కట్టి అభివృద్ధి పరచుట వంటి కార్యక్రమములన్నిటిలో వారందరు కూడి జత పని వారుగా శ్రమించవలెను. వారు దేవుని ద్వారా ఎన్నుకొనబడి, పెద్దలచే గుర్తింపబడి, పిలుపును, ప్రోత్సహమును, దర్శనమును కలిగినవారైయుండి, సర్వలోకమందు దేవుని రాజ్యమును వ్యాపింపజేయుటకై పరిశుద్ధాత్మ ద్వారా శక్తి పొందిన విశ్వాసులై యున్నారు.

### వృద్ధిపరచు ఉపాయములు

అపొస్తలుడు స్థానిక పెద్దలతో కలిసి కొన్ని కీలక స్థానాలో పరిచర్య చేయుచుండును. స్థానిక సంఘావసరతలను అప్పటికప్పుడు కావలసినవి. చాలా కాలము వరకు అవసరమైన వాటి విషయములోను పర్యవేక్షణ చేయును. ఒక ప్రత్యేకమైన స్థానిక సంఘము ఆత్మీయముగా ఎదుగుటకు తర్వాత కాలంలో అవసరమైన పరిచర్యా పద్ధతిని కూడా ముందుగానే చూచుకొనుచు, సంఘమునకు మంచివనుకొనిన కొన్ని పరిచర్యలను ఆహ్వానించుటకై సలహాలిచ్చును.

దేవుడు తన సంఘములో ఈనాడు చేయుచున్న కార్యములను ఆధారముగా గైకొని, స్థానిక సంఘ పరిచర్యా కార్యక్రమములను, ప్రణాళికలను అభివృద్ధి పరచుటకై సహాయపడును.

### నాయకులనేర్పరచును

నాయకుల నియామక మందును, స్థానిక సంఘముందు మొదట ఉండిన నాయకులను స్థిరపచ్చుట యందును అపొస్తలుడు స్థానిక సంఘ పెద్దలతో కూడ పనిచేయును.

అపో. కార్య. 14 : 23

"మరియు ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి ఉపవాసముండి ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి."

**తర్ఫీతు నిచ్చును**

పరిచర్య కొరకై సిద్ధపడు పెద్దలకును, సంఘ విశ్వాసులందరికిని అపొస్తలుడు తర్ఫీతునిచ్చి మార్గము చూపును.

2 తిమోతి 2 : 2

"నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము."

**బైబిల్ పాఠశాలలు స్థాపించును**

అపొస్తలుడు బైబిల్ పాఠశాలలను స్థాపించి వాటియందు బోధించును

అపో. కార్య. 19 : 10

"శిష్యులను ప్రత్యేక పరచుకొని ప్రతి దినము తురన్ను అను ఒకని పాఠశాలలో తర్కించుచు వచ్చెను. రెండేండ్ల వరకు ఈలాగున జరిగెను. గనుక యూదులేమి గ్రీసు దేశస్థులేమి, ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి."

**బోధన సరిచేయును**

అపొస్తలుడు సరియైన బోధలు, సిద్ధాంతములను గూర్చి శ్రద్ధగలవాడై, ఈ దినాల్లో దేవుడు సంఘములో మాట్లాడుచున్న విధముగాను, ఆయన జరిగించుచున్న కార్యముల ప్రకారము సంఘము నడుచుకొనునట్లు చూచును.

**సమస్యలను పరిష్కారము చేయును**

అతడు సమస్యలను పరిష్కరించుచు, సంఘమును, క్రమబద్ధము చేయును.

అపో. కార్య. 5 : 3

"అప్పుడు పేతురు – అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోస పుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?

1 కొరింథి 3 : 1-3

"సహోదరులారా! ఆత్మ సంబంధమైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని, శరీర సంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తు నందు పసి బిడ్డలే అనియు మీతో మాటలాడవలసి వచ్చెను. అప్పటిలో మీకు బలము చాలక పోయినందున పాలతోనే మిమ్మును పెంచితిని గాని అన్నముతో మిమ్మును పెంచలేదు. మీరింకను శరీరసంబంధులై యుండుటవలన ఇప్పుడును మీరు బలహీనులై యున్నారుకారా?"

**స్థాపించి, విడుదలచేయును**

అపొస్తలుని పని పునాది సంబంధమైనది. సాంప్రదాయానుసారమైన "అధ్యక్షుని" గా గాని, 'పర్యవేక్షకుని' గాని

అతనిని ఎంచరాదు. ప్రతిస్థానిక సంఘములోను అతడు పెద్దలను నియమించి వారికి నాయకత్వము నప్పగించిన కొలది, తన కాపరి బాధ్యతను తగ్గించుకొనును. ఇక స్థానిక సంఘములో నాయకులను తయారు చేయుట పూర్తియైన పిదప, పరిశుద్ధాత్మ నడిపింపు ప్రకారము దానిని విడిచి, "మరియొక సంఘమును స్థాపించుట సామాన్యముగా జరుగును. ఆయినను, అతడు మొదటి సంఘముతో తన సంబ:దమును నిలుపుకొనును.

అతని పరిచర్య ఒకదాని కొకటి చేర్చబడుట గాక, రెండంతలుగా హెచ్చింపబడుచు వ్యాప్తించును. ఇతరుల జీవితములలో దేవుని పిలుపును గుర్తించినవాడై, వారు పిలువబడిన పరిచర్యకై తర్ఫీదు నిచ్చి, దాని యందు వారిని నియమించును. తాను స్థాపించిన సంఘములను సొంతము చేసికొని వాటిపై అదికారము చేయడు. సాంప్రదాయకమైన మరియొక "డినామినేషన్" గాని లేక మరియొక "సంస్థ"ను గాని కట్టడు. అతని సంబంధము పరిశుద్ధాత్మ వలన కలిగినది. ప్రతి సంఘము వేరు వేరుగా ఉండి, పరిశుద్ధాత్మపైనను, ప్రభువైన యేసుపైనను ఆధారపడి యుండును.

## స్థానిక సంఘముతో అపొస్తలుని సంబంధము

అపొస్తలుని పంపుచున్న సంఘము, అపొస్తలుని పంపుటలో వెనుక అసరాగా నిలిచి ఉండునే గాని, అతడు స్థాపించు సంఘములకు "తల్లి సంఘముగా" ఉండదు. సంఘములు అపొస్తలుని పరిచర్య ద్వారా ఆక్రమించబడుచున్నవే గాని, ఇతర స్తానిక సంఘములవలన కాదు.

అపొస్తలునికి, స్థానిక సంఘములో గల వ్యక్తిగత సంబంధమును బట్టి హృదయ పూర్వకమైన స్వచ్ఛంద సహాయమ సంఘము చేయుచున్నది.

అపొస్తలునికి, స్థానిక సంఘ పెద్దలకు నడుమ సమ్మతి యుండవలెను వీరి సత్సంబంధము ద్వారా అపొస్తలుని పరిచర్య వరమును, అపొస్తలుని పరిచర్యా ప్రభుత్వమును బయలు వెడలుచున్నవి.

అపొస్తలుని సంబంధము, కుటుంబములో పనిచేయుచున్న "తండ్రి" సంబంధము వంటిది గనుక, అతడా స్థితిలోనే పనిచేయవలెను. అయితే పిల్లలు "పరిపూర్ణ" లైనట్లే, అపొస్తలునికి స్థానిక సంఘమునకు నడుమ గల సంబంధము కూడ మార్పు చెంది, పరిపూర్ణమగుచుండును.

అపొస్తలుడును, స్థానిక సంఘమును ఒకరి యెడల మరియొకరు సమర్పణ గలవారైయుండి, వారి సంబందమేలాటిది, ఒక్కక్కరు ఏమేమి చేయవలసినయున్నారను విషయములు స్పష్టముగా గ్రహించి యుండవలెను. అపొస్తలుని పరిచర్యను స్థానిక సంఘము గుర్తించి అంగీకరించుటకు యిష్టపడి యుండవలెను. ఆ విధముగానే సంఘ ప్రభుత్వమందు దేవుడు నియమించిన అతని స్థానమును కూడా గుర్తించుటకు సిద్ధపడి యుండవలెను.

అపొస్తలునికి గాని, అపొస్తలుల గుంపునకు గాని అర్థిక సహాయము చేయుట, సేవకిచ్చుటకు గూర్చి క్రొత్త నిబందనలో చెప్పబడిన బైబిల్ పద్ధతి. ఒక అపొస్తలుని పరిచర్య ద్వారా, నూతనముగా ప్రారంభమైన సంఘాలకు ఇతర సంఘాల ఆర్థిక సహాయము చేసినవి. అవి స్థిరపడిన తర్వాత, మరికొన్ని సంఘాల స్థాపించబడునట్లు అపొస్తలుని పరిచర్య ద్వారా సహాయపడుచున్నవి.

అపొస్తలులతో కూడి పరిచర్య చేసే యితరులు, లేదా, స్థానిక సంఘమునకు వెలుపల ప్రవక్తలుగా, సువార్తికులుగా, బోధకులుగా పరిచర్య చేసే వారందరూ, తాము పంపబడిన స్థానిక సంఘము నుండి సహాయమును పొందవలెను.

స్థానిక సంఘాలలో ఆర్థికావసరతలు, అర్థిక సహాయములు అవసరమైనప్పుడు, అపొస్తలులడు తాను పరిచర్య చేయుచున్న యితర సంఘములలో వారి అవసరతను తెలియజేయవలెను.

## ప్రశ్నలకు జవాబులు వ్రాయుము :

1. అపొస్తలుడు మాత్రమే చేయతగిన కార్యాలలో ఒక అపొస్తలుడు తన పరిచర్యలో ఎట్లు చేయునో తెలుపుటకు రెండు ఉదాహరణ లిమ్ము.

2. అపొస్తలుని అధికారముయొక్క ఉద్ధేశ్యమేమి? అపొస్తలుని అధికారము చెల్లు స్థానాలను కొన్నింటిని వ్రాయుము. (నీకు తోచినవి)

3. సంఘ ప్రభుత్వములో తనకు గల అధికారాన్ని బట్టి, అపొస్తలుడు పని చేయవలసిన రెండు పరిచర్యా స్థానాలను తెలియజేయుము.

## పాఠము - 5

# ప్రవక్త పరిచర్య

ఎఫెసి 4 : 11-13

"మనమందరమును విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తును కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తికులను గాను కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను."

**ఉపోద్ఘాతము**

ప్రవక్త పరిచర్యను చాలా సంవత్సరాల నుండి నిర్లక్ష్యం చేయ్యడమో లేక, గ్రహించ లేక పోవడమో జరిగింది. ప్రవక్త పరిచర్య పాతనిబంధనకే పరిమితమని చాలామంది అనుకొన్నారు. పరిశుద్ధులు పంపూర్ణులగుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, మనము, మనము పరిపూర్ణులమగుటకును ఈ రెండవ పరిచర్యావరము మన కవసరమని పౌలు ఎఫెసి 4వ అధ్యాయంలో తెలియపర్చుచున్నాడు.

ప్రవక్తను, ప్రవక్తయని చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందునని యేసు ప్రభువు తెలియజేసెను.

మత్తయి 10 : 41

"ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును. నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొనువాడు నీతి మంతుని ఫలము పొందును."

దేవుని మాటలను పలుకు వాడు ప్రవక్త, మనుష్యుల యెదుట దేవునికి ప్రతినిధిగా నిలుచు ప్రత్యేక పరిచర్య ప్రవక్త కప్పగింపబడింది. అతని ప్రవచన వాక్యానుసారమైనదై యుండి ఈ క్రింది వానిని తెలుపును.

* మార్గము చూపును
* నడిపించును, దర్శనమును స్థిరపర్చును
* దేవుని వాక్యమును తేటపర్చును
* ప్రజల జీవితములను గూర్చి సత్యములను చెప్పును
* గద్దించును
* తీర్పు తీర్చును
* బుద్ధి చెప్పును
* హెచ్చరించును

* భవిష్యద్విషయములను బయలు పర్చును.

ప్రవచన వరము గల వారికంటె ప్రవక్త మరి యెక్కువ ప్రవచన శక్తితోను, సంపూర్ణ వివరములతోను, సరిగాను ప్రవచించును.

ఒక విశ్వాసి ప్రవచించినప్పుడు కలుగు క్షేమాభివృద్ధి కంటెను, హెచ్చరిక, అదరణ కంటెను మించిన గొప్పదైన ప్రవచన ప్రత్యక్షత, ప్రవక్త ప్రవచనము ద్వారా కలుగును.

**దేవుని మాటలు పలుకును**

మోషే కొరకు అహరోను మాట్లాడిన విధముగా, ప్రవక్త దేవుని మాటలు మన కందించువాడై యున్నాడు.

నిర్గమ 4 : 15, 16

"నీవు అతనితో మాటలాడి అతని నోటికి మాటలు అందించవలెను. నేను నీ నోటికి అతని నోటికి తోడైయుండి మీరు చేయవలసిన దానిని మీకు బోధించెదను. అతడు నీకు బదులు జనులతో మాటలాడును. అతడే నీకు నోరుగా నుండును, నీవు అతనికి దేవుడవుగా నుందువు."

మోషే ఉపదేశములను అహరోను ప్రజల కందించిన విధముగా ప్రవక్తలు దేవుని ప్రజలకు దేవుని మాటలను అందించువారై యున్నారు.

**ప్రవచన వాక్యమునకుమూలము**

ప్రవక్త తన తలంపులను బట్టి కాని, తన జ్ఞానము చొప్పున కాని మాట్లాడగూడదు దేవుడు అతని ద్వారా మాట్లాడునప్పుడు అతడు ప్రవక్తవలె ఆ మాటలను అందించవలెను.

2 పేతురు 1 : 20-21

"ఒకడు తన ఉహను బట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను, ఏలయనగా ప్రవచనము ఎల్లప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదు గాని, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి."

**మూలపదములు**

ప్రవచనమునకు సంబంధించిన హెబ్రీ పదములు అనేకములు కలవు. వానిలో రెండు పదములు ప్రవక్త పరిచర్యను గురించి, ఆత్మవరమైన ప్రవచన వరమును గురించి వివరించుచున్నవి.

"రాబా" అను పదము 100 పర్యాయములు వాడబడినది. అనగా "ఉబుకు, పైకివచ్చు, లేక క్రుమ్మరించు" అను అర్థమిచ్చుచున్నది. ఈ పదము అవేశముతో ధారాళముగా వెలువడుచున్న ప్రవచన పద్ధతిని తెలుపు చున్నది.

"నటాఫ్" లనగా "పడుచున్న" "వర్షపు చుక్కలవలె రాలుచున్న" అని అర్థము. ఈ పదము ప్రవచనము యొక్క దైవికమైన మూలాధారమును తెలుపుచున్నది.

నూతన నిబంధనలో వాడబడిన "ప్రొఫెట్యో" అనే గ్రీకు పదమునకు రాబోవు దానిని చెప్పుట. ముందుగా చెప్పుట

లేక మాట్లాడుట” అని అర్ధము. ఈ పదము ప్రవచనము యొక్క రెండు లక్షణములను తెలుపుచున్నది.

ముందుగా చెప్పుట అనగా దేవుని యొద్దనుండి వచ్చుచున్న సందేశమును చెప్పుట.

హెబ్రీ 1 : 1

“పూర్వకాలమందు నానాసమయములలోను, నానావిదములగాను ప్రవక్తల ద్వారా మనపితరులతో మాటలాడిన దేవుడు.”

రాబోవు దానిని చెప్పుట అనగా రాబోవు కాలములో జరుగనైయున్న వాటిని చెప్పుట

యిర్మీయా 28 : 9

“అయితే క్షేమము కలుగునని ప్రకటించు ప్రవక్తయున్నాడే, అతని మాట నెరవేరిన యెడల యెహోవా నిజముగా అతని పంపెనని యొప్పుకొనదగును.

యెహెజ్కేలు 33 : 33

“అయినను ఆ మాట నెరవేరును అది నెరవేరగా ప్రవక్త యొకడు తన మధ్య నుండెనని వారు తెలిసి కొందురు.”

## ప్రవచనములలోని రకములు

### ప్రవచనాత్మ (సారము)

ప్రకటన 19 : 10

“అందుకు నేను అతనికి నమస్కారముచేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు – వద్దు సుమీ నేను నీతోను, యేసును గూర్చిన సాక్ష్యముచెప్పు.నీ సహోదరులతోను సహదాసుడను. దేవునికే నమస్కారము చేయుము. యేసుని గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను.”

ప్రవచనాత్మ యనగా – దేవుని మాటలను ప్రవచించుటకు విశ్వాసికి శక్తినిచ్చునట్టి ప్రవక్త వస్త్రమును ధరింపజేయుట. ఇది పరిశుద్ధాత్మ యిష్టము చొప్పున అనుగ్రహించబడుచున్నది ఇంతకు పూర్వమెన్నడూ ప్రవచింపక పోయినప్పటికిని, ప్రవచనాత్మ మీదికి వచ్చినప్పుడు విశ్వాసులు ప్రవచించుట కారంబింతురు తమ సాధారనానుభవము కంటె ఎక్కువగా – పూర్తివివరములతో ఉన్నది ఉన్నట్లుగా ప్రవచింతురు.

ఒక ప్రవక్త బలమైన ఆత్మాభిషేకముతో ఒక కూటములో ప్రవచించుచున్నప్పుడు తక్కిన విశ్వాసులపైకి కూడా ప్రవచనాత్మ దిగివచ్చును.

### ప్రవచనవరము

1 కొరింథి 12 : 10

మరియొకనికి అద్భుతకార్యములను చేయు శక్తియు, మరియొకనికి ప్రవచనవరమును, మరియొకనికి ఆత్మల వివేచనము, మరియొకనికి నానావిధ బాషలను, మరియొకనికి భాషల అర్ధముచెప్పు శక్తియు అనుగ్రహింప బడి యున్నవి.”

ఏ విశ్వాసి జీవితములోనైనా ప్రవచనవరము పని చేయవచ్చును అయితే ప్రవక్త కాని ఒక వివ్వాసి ద్వారా, లేదా ఏదో యొక పరిచర్యావరము లేని విశ్వాసి ద్వారా ప్రవచనవరము పనిచేసినప్పుడు, అప్రవచనవరము ఏ ప్రత్యేక కార్యము నిమిత్తమై అనుగ్రహించబడినదో, దానిని మించి మరియొక అంశమును బయలుపర్చుటలేదు, అది బలపర్చి, ప్రోత్సహించి, ఆదరించుటకై పని చేయుచున్నది.

1 కొరింథి 14 : 3

క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు, అదరణయు కలుగునట్లు, ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడు చున్నాడు.”

### ప్రవక్త యొక్క పరిచర్యావరము

యేసు ప్రభువు తండ్రి యొద్దకు ఆరోహణమైనప్పుడు – ఆయన ప్రజలు పరిపూర్ణులగుటకును, పరిచర్యా ధర్మము జరుగుట కొరకును, తన సంఘమునకు కొన్ని పరిచర్యావరములను (ఈవులను) అనుగ్రహించెను. ప్రవక్త, ఆ పరిచర్యావరములలో నొకటి.

### ప్రవక్త ద్వారా ఇవ్వబడిన లేఖనము

దేవుడు ప్రవక్తల ద్వారా అనుగ్రహించుటకు నియమించిన లేఖనములన్నిటిని మనము పొందిచున్నాము గనుక, ఈ రకమైన ప్రవచనము ఈనాడు మనకు లభించుటలేదు. మరి యింకేదియు చేర్చబడదు ఏ ప్రవచనమున కైనను లేఖనములకు గల అధికారము నివ్వగూడదు.

ప్రకటన 22 : 18, 19

“ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతి వానికి నేను సాక్ష్య మిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలోఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండ చేయును.”

బైబిలు సంపూర్ణమైనది గనుక – ఇతర ప్రవచనము లన్నిటిని అవి నిర్దోషమైన దేవుని వాక్య ప్రకారముగా ఉన్నవో లేవో అని సరిచూచుకొని గ్రహించవలెను.

## బైబిలులో నున్న ప్రవక్తల చరిత్ర

చరిత్ర యంతటిలో దేవుడు తన ప్రజలతో ప్రవక్తల ద్వారా మాట్లాడెను.

యిర్మీయా 7 : 25

“మీ పితరులు ఐగుప్తుదేశములో నుండి బయలుదేరివచ్చిన దినము మొదలుకొని, నేటి వరకు మీరు వెనుక దీయుచు వచ్చిన వారే, నేను అనుదినము పెందలకడ లేచి ప్రవక్తలైన నా సేవకులనందరిని మీ యొద్దకు పంపుచు వచ్చితిని.”

### పాత నిబంధన ప్రవక్తలు

దాదాపు పాత నిబంధన గ్రంథమంతయు ప్రవక్తల ద్వారా వ్రాయబడినది వారు వ్రాసిన గ్రంధ పరిమాణమును ఇట్టి వారిని పెద్ద ప్రవక్తలనియు, చిన్న ప్రవక్తలనియు మనము పిలుచుచున్నాము. హేబెలు, ఏనోకు, నోవాహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు అహరోను మొదలైన వారినందరిని మనము ప్రవక్త లనుచున్నాము. ప్రవక్త్రిలు కూడా నుండిరి.

### ప్రవక్తకు మాదిరియైన మోషే

ప్రవక్త పరిచర్యకు మాదిరి పద్ధతి మోషేకు అనుగ్రహించబడినది. తరువాత కాలములో వచ్చిన పాత నిబంధన ప్రవక్తలందరు అతని మాదిరిని బట్టి పరీక్షించబడిరి. అటువంటి ప్రవక్త మరియొకడు లేడని చెప్పబడినది.

ద్వితీయోప 34 : 12

“యెహోవాను ముఖాముఖిగా ఎరిగిన మోషేవంటి యింకొక ప్రవక్త ఇశ్రాయేలీయులలో ఇదివరకు పుట్ట లేదు.”

### దర్శనములు, కలలు

సంఖ్యా 12 : 6

“వారిద్దరు రాగా ఆయన 1 నా మాటలు వినుడి. మీలో ప్రవక్త యుండిన యెడల యెహోవానగు నేను దర్శన మిచ్చి అతడు నన్ను తెలిసికొనునట్లు కలలో అతనితో మాటలాడుదును.”

### నోటియందు దేవుని మాటలు

ద్వితీ 18 : 15, 22

“హోరేబులో ఆ సమాజ దినమున నీవు – నేను చావక యుండునట్లు మళ్ళీ నా దేవుడైన యెహోవా సర్వము నాకు వినబడకుండును గాక. ఈ గొప్ప అగ్ని నాకు ఇకను కనబడకుండును గాక అని చెప్పితిని. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నా వంటి ప్రవక్తను నీ సహోదరులతో నీ కొరకు పుట్టించును. ఆయన మాట నీవు వినవలెను.”

మరియు యెహోవా నాతో యిట్లనెను వారు చెప్పినమాట మంచిది వారి సహోదరులలో నుండి నీ వంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదరు.అతని నోట నా మాటల నుంచెదను. నేను అతని కాజ్ఞాపించినది యావత్తును అతడు వారితో చెప్పును.”

### ప్రవక్తల మాట వినవలెను

“అతడు నా నామమున చెప్పు నా మాటలను వినని దాని గూర్చి విచారణ చేసెదను.”

### ప్రవచనమునకు పరీక్ష

అంతేకాదు. ఏ ప్రవక్తయు అహంకారము పూని, నేను చెప్పుమని తన కాజ్ఞాపించని నా నామమున చెప్పునో, యితర దేవతల నామమున చెప్పునో, ఆ ప్రవక్తయును చావవలెను.

మరియు – ఏదోకమాట యెహోవా చెప్పినది కాదని మేమెట్లు తెలిసికొనగలమని మీరనుకొనిన యెడల, ప్రవక్త యెహోవా నామమును చెప్పినప్పుడు, ఆ మాట జరుగకపోయిన యెడలను ఎన్నడు నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాట కాదు. ఆ ప్రవక్త అహంకారము చేతనే దాని చెప్పెను. గనుక దానికి భయపడవద్దు.”

### సమూయేలు ప్రవక్తల తరగతి

సమూయేలు నాయకత్వములో ప్రవక్తల పరిచర్య పరిపూర్ణత నొందినది

అపొ. కార్య. 13 : 20

"ఇంచుమించు నాలుగు వందల యేబది సంవత్సరములు ఇట్లు జరిగెను. ఆటు తరువాత ప్రవక్తయైన సమూయేలు వరకు ఆయన వారికి న్యాయాధిపతులను దయచేసెను."

అపొ. కార్య. 3 : 23-26

"ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వనాశనమగుననెను.

మరియు సమూయేలు మొదలుకొని యెందరు ప్రవక్తలు ప్రవచించిరో వారందరు ఆ దినమున గూర్చి ప్రకటించిరి. ఆ ప్రవక్తలకును దేవుడు అబ్రహాముతో నీ సంతానమందు భూలోక వంశములన్నియు ఆశీర్వధింపబడనని చెప్పి మీ పితరులతో చేసిన నిబంధనకును మీరు వారసులై యున్నారు. దేవుడు తన సేవకుని పుట్టించి మీలో ప్రతివానిని వాని దుష్టత్వము నుండి మళ్ళించుట వలన మిమ్ము నాశీర్వదించుటకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను."

**ప్రవక్తల తరగతి క్రమమును స్థాపించెను**

సమూయేలు ప్రవక్తల తరగతిని స్థాపించుట ద్వారా వాక్యము నందు నిపుణులును, దేవునితో లోతైన ఆత్మీయ సంబంధము కలిగి దేవుని స్వరము వినగలిగిన వారును ఆయన ఒక నూతన ప్రవక్తల క్రమమును స్థాపించెను.

1 సమూయేలు 19 : 20

"దావీదును పట్టుకొనుటకై సౌలు దూతలను పంపెను. వీరు వచ్చి ప్రవక్తలు సమాజముగా కూడుకొని ప్రకటించుటయు, సమూయేలు వారి మీద నాయకుడుగా నిలుచుటయు చూడగా, దేవుని ఆత్మ సౌలు పంపిన దూతలమీదికి వచ్చెను గనుక వారును ప్రకటింప నారంభించిది."

సమూయేలు నాలుగు స్థలములలో ఈలాంటి క్రమమును స్థాపించునట్లు కనబడుచున్నది.

*** రామా**

1 సమూయేలు 19 : 8, 22, 23

"అలాగున దావీదు తప్పించుకొని పారిపోయి రామాలో నున్న సమూయేలు నొద్దకు వచ్చి సౌలు తనకు చేసినది అంతటిని అతనికి తెలియజేయగా, అతడును సమూయేలును బయలుదేరి నా మోతుకు వచ్చి అచట కాపురముండిరి. దావీదు రామా దగ్గర నాయోతులో ఉన్నాడని సౌలునకు వర్తమానము రాగా, దావీదును పట్టుకొనుటకై సౌలు దూతలను పంపెను వీరు వచ్చి ప్రవక్తలు సమాజముగా కూడుకొని ప్రకటించుటయు, సమూయేలు వారిమీద నాయకుడుగా నిలుచుటయు చూడగా దేవుని ఆత్మ సౌలు పంపిన దూతల మీదికి వచ్చెను గనుక వారును ప్రకటింపనారంభించిరి, ఈ సంగతి సౌలునకు వినబడినప్పుడు అతడు వేరు దూతలను పంపెనుగాని వారును అటువలెనే ప్రకటించుచుండిరి. సౌలు మూడవసారి దూతలను పంపెనుగాని వారును ప్రకటించుచుండిరి.

అతడు రామా దగ్గర నున్న నాయోతునకు రాగా, దేవుని ఆత్మ తన మీదికి వచ్చెను గనుక అతడు ప్రయాణము చేయుచు రామా దగ్గరనున్న నాయోతునకు వచ్చువరకు ప్రకటించుచుండెను."

*** బేతేలు**

2 రాజులు 2 : 3

"బేతేలులో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి .... "

*** యెరికో**

2 రాజులు 2 : 5

"యెరికోలో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి .... "

*** గిల్గాలు**

2 రాజులు 4 : 33

"ఎలీషా గిల్గాలునకు తిరిగి రాగా ఆదేశమందు క్షామము కలిగియుండెను. ప్రవక్తల శిష్యులు అతని సమక్షము నందు కూర్చుండి యుండగా"

సమూయేలు ప్రవక్తల శిష్యుల క్రమమును స్థాపించిన తరువాత, చాలామంది ఇశ్రాయేలు, యూదా రాజులకు వారిని తిన్నని మార్గములలో నడిపంచుటకై ఒక్కొక్క ప్రవక్త అప్పగించబడెను.

సమూయేలు పరిచర్యకు ముందు కాలములో జనులు దేవుని చిత్తమును గూర్చి యాజకుని యొద్ద విచారణ చేయుచుండిరి ప్రజలు ప్రవక్తద్వారా దేవుని మాటలు వినుట సమూయేలుతో అరంభమైనది.

## ప్రవక్తల హోదా

### దైవజనుడు

ప్రవక్తలు దేవునితో సన్నిహితులై యుండి, తమ దైనందిన జీవితమందును, పరిచర్య యందును దేవునికి ప్రతినిధిగా నుండిరి.

1 సమూయేలు 19 : 6

"వాడు – ఇదిగో ఈ పట్టణములో దైవజనుడు ఒకడున్నాడు. అతడు బహు ఘనుడు. అతడు ఏ మాట చెప్పునో ఆ మాట నెరవేరును. మనము వెళ్ళవలసిన మార్గమును అతడు మనకు తెలియజేయునేమో అతని యొద్దకు వెళ్ళుదము రండని చెప్పెను."

### దీర్ఘదర్శి

దేవుడు తన ప్రజలకు బయలుపర్చువానిని గూర్చిన దర్శనము, ముందుచూపు అంతర్ దృష్టి గలవారు గనుక ప్రవక్తలను దీర్ఘదర్శులని పిలిచెడివారు.

1 సమూయేలు 9 : 9

"ఇప్పుడు ప్రవక్తయును పేరు నొందువాడు పూర్వము దీర్ఘదర్శి యనిపించుకొనెను. పూర్వము ఇశ్రాయేలీయులలో దేవుని యొద్ద విచారణ చేయుటకై ఒకడు బయలుదేరిన యెడల – మనము దీర్ఘదర్శకుని యొద్దకు పోవుదము రండని జనులు చెప్పుకొనుట వాడుక."

2 సమూ 24 : 11

"ఉదయమున దావీదు లేచినప్పుడు దావీదునకు దీర్ఘదర్శియగు గాదునకుయెహోవా వాక్కు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను."

### మధ్యవర్తులు

ప్రవక్తలు మధ్యవర్తులైన ధర్మశాస్త్రోపదేశకులు లేదా, ధర్మశాస్త్రము యొక్క అర్ధమును వివరించి చెప్పు వారు. వారు అక్షరార్ధమును గాక, భావార్ధమును గ్రహించుటకై తమ్మను అప్పగించు కొనినవారు. వేధవాక్యపు వెలుగులో జనాంగముల చరిత్రకు అర్ధము చెప్పినవారు.

యెషయా 42 : 27

"నీ మూల పీతరుడు పాపము చేసినవాడే నీ మధ్యవర్తులు నామీద తిరుగుబాటు చేసినవారే."

### దూతలు

దేవుడు తన ప్రజలకు ఒక వార్తను పంపగోరినప్పుడు తన ప్రవక్తల ద్వారా పంపించెను.

మలాకీ 3 : 1

"ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను. మీరు వెదకుచున్న ప్రభువు అనగా మీరు కోరు నిబంధన దూత తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును. ఇదిగో ఆయన వచ్చుచున్నాడని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు."

### ప్రవక్తలు

ఇది వారికి సర్వసాధారణమైన హోదా

మత్తయి 10 : 41

"ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును."

## యేసు ప్రభువు ప్రవక్తగా ఆయన పరిచర్య

క్రొత్త నిబంధనలో యేసు ప్రవక్తగా బయలుపరచబడెను. ప్రవక్తగా ఆయన చేసిన సేవ నేటికాలపు ప్రవక్తల సేవకు మాదిరికరమైన పద్ధతిని చూపించుచున్నది.

### మోషే ద్వారా ప్రవచింపబడెను

ప్రవక్తగా రానైయున్న యేసును గూర్చి మోషే ప్రవచించెను

అపొ. కార్య. 3 : 22

"మోషే యిట్లనెను – ప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను."

### ప్రవక్తనని చెప్పుకొనెను

యేసు ప్రభువు తన్ను గురించి ప్రవక్తనని చెప్పుకొనెను

లూకా 4 : 24

"మరియు ఆయన ఏ ప్రవక్తయు స్వదేశమందు హితుడు కాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

మార్కు 6 : 4

"అందుకు యేసు – ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన యింటి వారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను."

### ప్రవక్తగా గుర్తించబడెను

అనేకులు యేసు ప్రభువును ప్రవక్తయని గుర్తించిరి

యోహాను 6 : 14

“ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి – నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి.”

యోహాను 9 : 17

“కాబట్టి వారు మరల ఆ గ్రుడ్డవానితో అతడు నీ కన్నులు తెరచినందుకు నీవతని గూర్చి యేమనుకొను చున్నావని యడుగగా వాడు – ఆయన ఒక ప్రవక్త అనెను.

**యేసు ప్రవక్తవలె మాటలాడెను**

యేసు ప్రభువు ఈ లోకములో ప్రవక్తవలె తండ్రితో మాటలాడెను.

హెబ్రీ 1 : 1,2

“పూర్వకాలమందు నాన ఆసమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారునిద్వారా సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మాంచెను.”

యోహాను 12 : 19

“ఏలయనగా నా అంతట నేను మాటలాడలేదు. నేను ఏమనవలెనో ఏమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్నుపంపిన తండ్రియే నా కాజ్ఞయిచ్చి యున్నాడు.”

యోహాను 17 : 7

“నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికిచ్చి యున్నాను. వారామాటలను అంగీకరించి నేను నీ యొద్దనుండి బయలుదేరి వచ్చితినని నిజముగా ఎరిగి నీవు నన్ను పంపితివని నమ్మిరి.”

జరుగుబోవు సంగతులను తెలియజెప్పెను

ప్రవక్తగా యేసు ప్రభువు దేవుని వర్తమానమును తెలియపర్చుట మాత్రమేగాక, జరుగబోవు సంగతులను కూడ తెలియజేసెను.

## నూతన నిబంధన ప్రవక్తలు

*** బాప్తిస్మ మిచ్చు యోహాను**

పాత నిబందనలో చిట్టచివరి ప్రవక్త యోహాను ప్రజలు తమ మెస్సియను అంగీకరించునట్లు వారిని సిద్ధపరచుట యోహానుకు అప్పగించబడిన పరిచర్య

మత్తయి 3 : 3

“ప్రభువు మార్గము సిద్ధపరచుడి ఆయన త్రోవలు సరళము చేయుడని అరణ్యములో కేకవేయు నొకని శబ్దము – అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినవాడితడే.”

**అగబు**

అంతి యొకయలో సేవ చేయుచున్న అగబు అను ప్రవక్తయొక్క పరిచర్య మూలముగా యూదయలో కాపురమున్న విశ్వాసులు కరవు బాదను తప్పించుకొనిరి.

అపొ. కార్య. 11 : 27-30

" ఆదినముల యందు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి. వారితో అగబు అను ఒకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరవు రాబోవుచున్నదని ఆత్మ ద్వారా సూచించెను... "

అగబు అపొస్తలుడైన పౌలుకు కూడా వ్యక్తిగతమైన పరిచర్య చేసెను.

అపొ. కార్య. 21 : 10, 11

మేమనేక దినములక్కడ ఉండగా అగబు అను ఒక ప్రవక్త యూదయనుండి వచ్చెను. అతడు మా యొద్దకు వచ్చి పౌలు నడికట్టు తీసికొని తన చేతులను కాళ్ళును కట్టుకొని – యెరూషలేములోని యూదులు ఈ నడికట్టు గల మనుష్యుని ఈలాగు బంధించి, అన్యజనుల చేతికి అప్పటింతురని పరిశుద్ధాత్మ చెప్పుచున్నాడనెను."

అగబుతో కూడ మరికొందరు ప్రవక్తలు యెరూషలేమునుండి అంతియొకయకు వచ్చిరి గాని వారి పేరులు వ్రాయబడలేదు.

అపొ. కార్య. 11 : 27

"ఆ దినముల యందు ప్రవక్తలు యెరూషలేము నుండి అంతియొకయకు వచ్చిరి."

### అంతియొకయలోని అరుగురు ప్రవక్తలు

అపొ. కార్య. 13 :1

"అంతియొకయలో నున్న సంఘములో బర్నబానిగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియ, చతుర్థాధిపతియైన హేరోదుతో కూడ పెంచబడిన మన యేసు, సౌలు అను ప్రవక్తలను బోధకులను ఉండిరి. "

పౌలు బర్నబాలు అన్యజనులకు అపొస్తలులుగా పంపబడక పూర్వము ప్రవక్తలుగాను, బోధకులగాను నమ్మకముగా సేవించుచుండిరి.

### యూదా, సీలలు

యూదాయ, సీలయు ప్రవక్తలుగా పరిచర్య చేసి విశ్వాసులను ఆదరించి స్థిరపరచిరి

అపొ. కార్య. 15 : 32

"మరియు యూదాయు సీలయు ప్రవక్తలై యుండినందున పెక్కుమాటలతో సహోదరుల నాదరించి స్థిరపరచిరి."

### ప్రవక్త్రి పరిచర్య

ప్రవచించిన స్త్రీలు, లేక దేవుని ప్రవక్త్రీలుగా గుర్తించబడిన స్త్రీల ఉదాహరణ లెన్నోఉన్నవి.

పాత నిబందనలో మిర్యాము, దెబోరా, హుల్దాలేక యెషయా భార్యను గూర్చి చదువవచ్చును.

### అన్న

పాత నిబంధనలో చివరి ప్రవక్త అన్న, శిశువైన యేసు తన ప్రజలకు విమోచన తెచ్చునని అమీ ఎరిగి యుండెను.

లూకా 2 : 36 , 38

"..... హన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి యెరుషలేములో విమోచన కొరకు మాటలాడుచున్న వారందరితో ఆయనను గూర్చి మాటలాడుచుండెను."

### యోవేలు ప్రవచనము

స్త్రీల ప్రవచన పరిచర్యను గురించి యోవేలు ప్రవచించెను, యోవేలు ప్రవచనము యొక్క నెరవేర్పును పౌలు

దృఢపరచెను.

అపో. కార్య. 2 : 16-18

"యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే ఏమనగా - అంత్యదినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచించెదరు, మీ యౌవనస్థులకు దర్శనములు కలుగును, మీ వృద్ధులు కలలు కందురు ఆ దినములలో నా దాసులు మీదను నా దాసురాండ్రమీదను నా ఆత్మను కుమ్మరించెదను గనుక వారు ప్రవచించెదరు.

**ఫిలిప్పు కుమార్తెలు**

అపో. కార్య. 21 : 8,9

"మరునాడు మేము బయలుదేరి కైసరయకు వచ్చి, యేడుగురిలో నొకడును, సువార్తకుడునైన ఫిలిప్పు యింట ప్రవేశించి అతని యొద్ద ఉంటిమి. కన్యకలగా ఉన్న నలుగురు కుమార్తెలు అతని కుండిరి వారు ప్రవచించువారు."

స్త్రీలకు, ప్రవక్తయొక్క పరిచర్యావరము అను గ్రహించబడినట్లు క్రొత్త నిబంధనలో స్పష్టముగా కాకపోయినను, వారు ప్రవచనాత్మ వరము గలవారై ప్రవచించు చుండిరనియు, వారు సంఘము ద్వారా గుర్తింపబడిరనియు తేటపర్చబడినది.

ప్రవక్తయైన యెషయా, ప్రవక్త అని పిలువబడిన అతని భార్యయు కలిసి సేవించిన విధముగా, భార్య భర్తలిద్దరు సేవించవచ్చును. ఈ విధముగా జరిగినప్పుడు సేవకు గొప్ప బలము కలుగుచున్నది భార్యభర్త లిరువురు "ఒక్క శరీరమై" ఒక పరిచర్యా వరము నందు గొప్ప శక్తితో ఏకముగా కూడి పని చేయుదురు.

## ప్రశ్నలు - జవాబులు

1. ప్రవక్తను గూర్చి నీ సొంత మాటలలో వివరించుము.

2. "ప్రవచనాత్మ" అనగా అర్థమేమి? విశ్వాసి జీవితములో ఇది ఎట్లు పనిచేయును?

3. పాత నిబంధనలో "ప్రవక్త" కొరకు వాడబడిన ఇతర హోదాలను వ్రాయుము.

## పాఠము - 6

# ప్రవక్త పరిచర్య

ఎఫెసి 4 : 11-13

“మనమందరమును విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏక్తము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు అనగా క్రీస్తును కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగు వరకు ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తకులను గాను కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను.”

## నేటి కాలంలో ప్రవక్త పరిచర్య

క్రొత్త నిబంధన పద్ధతిలోని ప్రవక్తకు, అతని పరిచర్యకు సరియైన ఉదాహరణలు, నేటికాలంలో చాలా తక్కువ ప్రవక్త పరిచర్యను సంపూర్ణంగా అర్థం చేసికోవాలంటే బైబిలులో వెదకాలి.

ఎఫెసి 4 : 12

“పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుట కును....’
’

క్రీస్తు శరీరము క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతను పొందాలంటే ప్రవక్త గుర్తించబడి, అతడు ప్రవక్తగా తన పరిచర్యను జరిగించుటకు అనుమతించబడవలెను.

### అతడు ప్రకటించును

ప్రవక్త పరిచర్య ద్వారా ప్రకటనలు బయలు పర్చబడును ఒక ప్రత్యేకమైన మార్గంలో ప్రవక్త దేవుని మాటలు వినుటలో సమయము గడుపవలెను. అతడు దేవుని వాక్యమును ధ్యానించుట యందును, చదువుటయందును కాలము గడుపవలెను. ప్రవక్త తాను పరిచర్య చేయుచున్నవారికి సంబంధించిన వాటిని గూర్చియు, దేవుడు తన సంఘమును పునఃస్థాపించుటకై చేయుచున్న వాటిని గూర్చియు దేవుని వాక్యములో నుండి ప్రత్యేకమైన ప్రకటనను, లోతైన జ్ఞానమును పొందుచున్నాడు.

ఎఫెసి 3 : 5

“ఈ మర్మమిప్పుడు ఆత్మ మూలముగా, దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును, ప్రవక్తలకును బయలు పరచబడ ి యున్నట్లుగా పూర్వకాలముల యందు మనుష్యులకు తెలియపరచబడలేదు.

ప్రజల జీవితములోని యదార్థ విషయములను, వివరములను ప్రవక్త పరిచర్య బయలుపర్చును. వారి జీవితాల్లో జయము పొందకుండా చేసే వారి పాపాలను, వారి సమస్యలను కూడా తెలియపర్చును. వారు పరిపూర్ణులుకాకుండా ఆట ంకపర్చే వానిని తెలియజేయును. ఈ విధమైన పరిచర్య ఒకనికి దేవుని గూర్చిన జ్ఞానము నిచ్చునేగాని వారిని నేరస్థులుగా తీర్చుట లేదు.

1 కొరింథి 14 : 25

“అప్పుడతని హృదయ రహస్యములు బయలుపడును ఇందువలన దేవుడు నిజముగా మీలో ఉన్నాడని ప్రచారము చేయుచు అతడు సాగిలపడి దేవునికి నమస్కారము చేయును.”

### దర్శనము నందించుట

దేవుని ప్రజలకు నడిపింపును, ఉద్దేశ్యమును గూర్చిన దర్శనము ప్రవక్త పరిచర్య ద్వారా అందించబడుచున్నది.

సామెతలు 29 : 18

"దర్శనము లేక ప్రజలు నశింతురు." (దేవోక్తి లేని యెడల జనులు కట్టు లేక తిరుగుదురు.)

### హెచ్చరిక నిచ్చును

దేవుని ప్రజలకు రక్షణ కలుగునట్లుగా ప్రవక్త హెచ్చరిక నిచ్చును. ముందు జరుగబోవు వాటికై ఈ హెచ్చరికలు మనలను సిద్ధపర్చును.

అపొ. కార్య. 21:10-11

"మేమనేక దినము లక్కడ ఉండగా అగబు అను ఒక ప్రవక్త యూదయ నుండి వచ్చెను. అతడు మా యొద్దకు వచ్చి పౌలు నడికట్టు తీసికొని, తన చేతులను కాళ్ళను కట్టుకొని - యెరూషలేములోని యూదులు ఈ నడికట్టు గల మనుష్యుని ఈలాగు బంధించి, అన్యజనుల చేతికి అప్పగింతురని పరిశుద్ధాత్మ చెప్పుచున్నాడనెను."

అపొ. కార్య. 11 : 27-28

"ఆ దినముల యందు ప్రవక్తల యెరూషలేమునుండి అంతియోకయకు వచ్చిరి వారిలో అగబు అనునొకడు నిలువబడి, భూలోకమంతట గొప్ప కరవు రాబోవుచున్నదని ఆత్మద్వారా సూచించెను. అది కౌదియ చక్రవర్తికాల మందు సంభవించెను."

## క్షేమాభివృద్ధిని కలిగించును, హెచ్చరించును, ఆదరించును

ప్రవక్త పరిచర్య క్షేమాభివృద్ధిని, ప్రోత్సాహమును ఆదరణను కలిగించునట్టిది.

1 కొరింథి 14 : 3

"క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు, ఆదరణయు కలుగునట్లు ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడు చున్నాడు."

జెకర్యా, హగ్గయి వంటి ప్రవక్తలు శిధిలమైన వాటిని తిరిగి కట్టుటకై జనులను ప్రోత్సహించిన విధముగా నేటి ప్రవక్తలు కూడా దేవుని పనిని సంపూర్ణము చేయుటకై ప్రజలను ఎడతెగక హెచ్చరిక లిచ్చి ప్రోత్సహించవలెను.

ఎజ్రా 5 : 1

"ప్రవక్తలైన హగ్గయియు, ఇద్దో కుమారుడైన జెకర్యాయు యూదా దేశమందును, యెరూషలేము నందును ఉన్న యూదులకు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామమును ప్రకటింపగా"

ఎజ్రా 6 : 14

"యూదుల పెద్దలు కట్టించుచు ప్రవక్తయైన హగ్గయియు ఇద్దో కుమారుడైన జెకర్యాయు హెచ్చరించు చున్నందున పని బాగుగా జరిపిరి."

### పునాది వేసి స్థాపించును

పునాది వేసి సంఘములను స్తాపించుట ప్రవక్త పరిచర్యలో నొక భాగము, నూతన సంఘములకు, పరిచర్యలకు ఆత్మీయమైన పునాదులు వేయుటలో ప్రవక్త అపొస్తలునితో ఏకీభవించి పని చేయును.

ఎఫెసి 2 : 20

"క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు."

ఎఫెసి 3 : 5

“ ఈ మర్మమిప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలులకును ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్లుగా పూర్వకాలములయందు మనుష్యులకు తెలియపరచబడలేదు.”

### పిలుపును స్థిరపరచును

ప్రవక్త, పరిచర్య చేయు సమాజముతో కూడుకొని చేతులుంచుట ద్వారా, విశ్వాసుల జీవితములలో పరిచర్యా వరములను స్థిరపర్చి పరిశుద్ధాత్మ వరములు వారిలో క్రియ చేయుటకు అప్పగించును ఇటువంటి ప్రత్యేకమైన పరిచర్యా సమయములలో ప్రవక్తగాని, ప్రవక్తలుగాని ప్రవచనము చెప్పుదురు.

అపొ. కార్య. 13 : 1-3

“అంతియొకయలో నున్న సంఘములో బర్నబా నీగెరనబడిన సుమెయోను, కురేనియుడైన లూకియ, చతుర్థాధిపతియైన హేరోదుతో కూడ పెంచబడిన మన యేసు, సౌలు అను ప్రవక్తలును బోధకులను ఉండిరి. వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ – నేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేక పరచుడని వారితో చెప్పెను. అంతట వారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారిమీద చేతులుంచి వారిని పంపిరి.”

1 తిమోతి 4 : 14

“పెద్దలు హస్త నిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడిన నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము.”

### ఇతరులతో కలిసి పనిచేయును

ప్రవక్త పరిచర్య స్వభావ సిద్ధముగా కొంతవరకు అదుపులో నుండవలసినది గాబట్టి, సంపూర్ణులైన యితర పెద్దలతో కలిసి పనిచేయుట ద్వారా కొన్ని ప్రాముఖ్యమైన హద్దులు పరిమితులు ఏర్పరచబడినవి. ఇది సంఘ భద్రతకును, మోసమునుండి కాపాడుటకును అవసరము, సంఘ పెద్దలతో ఆత్మల వివేచన వరము కూడా పనిచేయుట అవసరము.

1 కొరింథి 14 : 29

“ప్రవక్తలు ఇద్దరు ముగ్గురు మాటలాడ వచ్చును. తక్కినవారు వివేచింపవలెను.”

## ప్రవక్తలు పరిశుద్ధాత్మ వరములతో క్రియ చేయుదురు

### ప్రకటించువరములు

ప్రవక్త పరిశుద్ధాత్మ వరములలో ధారాళముగాను, సరిగాను పని చేయును. ఆత్మ పొందిన విశ్వాసులందరిలో ప్రకటన వరములు పనిచేసినప్పటికి, ప్రవక్త పరిచర్యలో అవి మరింత హెచ్చు స్థాయిలోను, ధారాళముగా పని చేయును.

1 కొరింథి 12 : 7-10

“అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింప బడుచున్నది. ఏలాగనగా, ఒకనికి ఆత్మ మూలముగా బుద్ధి వాక్యమును. మరియొకనికి ఆ ఆత్మ ననుసరించిన జ్ఞాన వాక్యమును, మరి యొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును, మరి యొకనికి ఆ ఒక్క ఆత్మవలననే స్వస్థపరచు వరములను, మరి యొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు మరి యొకనికి ప్రవచన వరమును, మరియొకనికి నానావిధ భాషలను మరియొకనికి భాషల అర్థము చెప్పుశక్తియు అనుగ్రహింపబడియున్నవి.”

ప్రవక్త తరచుగా రానున్న వాటిని గూర్చిన ప్రవచనమును పొంది అందించును.

**అంతఃస్వరము, దర్శనములు, కలలు**

అంతరంగములో స్వరము వినుట ద్వారాగానే, దర్శనము వలనగాని, కల ద్వారాగాని, దూత వర్తమానము వలనగాని, లేదా ఆకస్మికమైన తలంపు మూలముగా గాని, జ్ఞానమును పొందుచున్నాడు.

దానియేలు 2 : 19

"అంతట రాత్రియందు దర్శనము చేత ఆ మర్మము దానియేలునకు బయలుపరచబడెను. గనుక దానియేలు పరలోకమందున్న దేవుని స్తుతించెను."

అపొ. కార్య. 27 : 23, 24

"నేను ఎవని వాడనో, యెవనిని సేవించుచున్నానో, ఆ దేవుని దూత గడచిన రాత్రి నా యొద్ద నిలిచి.... "

**ఆరాధనను వెంబడించును**

ఈ ప్రకటనలు సాధారణముగా మనము దేవుని నారాధించు నప్పుడు, ఆత్మయందు సంపూర్ణముగా లీనమై నప్పుడు వచ్చును."

ప్రకటన 1 : 10

"ప్రభువు దినమందు నేను ఆత్మవశుడనై యుండగా బూర ధ్వని వంటి గొప్ప స్వరము ... చెప్పుట నా వెనుక వింటిని.

ప్రకటన 4 : 2

"వెంటనే నేను ఆత్మవశుడనైతిని అదిగో .... "

ప్రకటన 17 : 3

"అప్పుడుతడు ఆత్మవశుడనైన నన్ను అరణ్యమునకు కొనిపోగా ..."

ప్రకటన 21 : 10

" ఆత్మవశుడనై యున్న నన్ను యెత్తయిన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి ... "

**అనుకొననితలంపులు**

ప్రవచనము చెప్పునప్పుడు ప్రవక్త ఆత్మావేశముతో, స్వాభావికముగా తానెరుగని విషయములు తరచుగా చెప్పుచుండును.

కొన్నిసార్లు, విశ్వాసిగాని, ప్రవక్తగాని ఆత్మలో ఎన్నడెరుగని క్రొత్త మాటలు విందురు. ఈ మాటలు, మనస్సులోనికి ధారాళముగా చొప్పించిన రీతిగా స్వాభావికమైన ఆలోచనా ప్రవంతిని అడ్డగించును."

యెషయా 30 : 21

"మీరు కుడి తట్టయినను ఎడమ తట్టయినను తిరిగినను – ఇదే త్రోవ దీనిలో నడుపుడి అని నీ వెనుక నుండి యొక శబ్దము నీ చెవులకు వినబడును."

**స్వరవరములు**

దైవావేశముగల స్వర వరములందు ప్రవక్త ధారాళముగాను, సరిగాను క్రియ చేయును

### బలపర్చి క్షేమాభివృద్ధిని కలిగించును

ప్రవక్త సంఘమును బలపర్చి క్షేమాభివృద్ధిని కలిగించును. "బలపర్చుట" "క్షేమాభివృద్ధి కలిగించుట" అనగా కట్టుట, నిలబెట్టుట అని అర్థము.

1 కొరింథి 14 : 4, 5

"భాషతో మాటలాడువాడు తనకే క్షేమాభివృద్ధి కలుగ జేసికొనును గాని ప్రవచించువాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును. మీరందరు భాషలతో మాటాడవలెనని కోరుచున్నానుగాని మీరు ప్రవచింప వలెనని మరి విశేషముగా కోరుచున్నాను. సంఘము క్షేమాభివృద్ధి పొందు నిమిత్తము భాషలతో మాటలాడువాడు అర్థము చెప్పితేనే గాని వానికంటె ప్రవచించువాడే శ్రేష్ఠుడు."

### హెచ్చరించును

ప్రవక్త సంఘమును హెచ్చరిక నిచ్చును.

1 కొరింథి 14 : 3

"క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు, ఆదరణయు కలుగునట్లు, ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడు చున్నాడు."

హెచ్చరిక అనే మాటకు గ్రీకు భాషలో "దేవునికి సమీపముగా రమ్మని పిలుచుట." అని అర్థమున్నది. ప్రవక్త యెల్లప్పుడు సంఘమును దేవునికి సన్నిహిత బాంధవ్యములో నుండుటకై పిలుచుచున్నాడు.

### ఆదరించును

ప్రవక్త దేవుని ప్రజలను ఆదరించును. ఆదరించుట అనే మాటకు గ్రీకు భాషలో "ఎవరికైనను సన్ని హితముగా మాట్లాడుట" అని అర్థమున్నది. సన్నిహితమైన సంబందముతో వ్యక్తిగతముగా మాట్లాడుచు దేవుని ప్రజలను ఆదరించును. వారి జీవితములలోని వ్యక్తిగతమైన అవసరత లన్నిటిలోను, కార్యములలోను దేవుడు జోక్యము కలిగించు కొనగోరుచున్నాడని తెలియపర్చును.

### వాక్యజ్ఞానము

ప్రవక్త దైవ వాక్యమునందు నిష్ణాతుడై యుండవలెను.

అతిశ్రేష్టమైన ప్రవచన మేదనగా – ఒక వ్యక్తి తాను వెదకుచున్న దానికి జవాబుగా ఒక ప్రత్యేక లేఖనము నందించుట ద్వారా దైవ వాక్యము ప్రవచింపబడుటయే.

సామెతలు 2 : 1–6

"నా కుమారుడా నీవు నా మాటలు నంగీకరించి, నా ఆజ్ఞలను నీ యొద్ద దాచుకొనిన యెడల, జ్ఞానమునకు నీ చెవి యొగ్గి హృదయ పూర్వకముగా వివేచన నభ్యసించిన యెడల, తెలివికై మొఱ్ఱ పెట్టిన యెడల, వివేచనకై మనవి చేసిన యెడల, వెండిని వెదకినట్లు దానిని వెదకిన యెడల దాచబడిన ధనమును వెదకినట్లు దాని వెదకిన యెడల యెహోవా యందు భయభక్తులు కలిగి యుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు. దేవుని గూర్చిన విజ్ఞానము నీకు లభించును.

"యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు వివేచనము ఆయన నోటనుండి వచ్చును."

### క్రీస్తు రెండవ రాకడకు ప్రవక్తలు మార్గము సిద్దపరచుచున్నారు

ఈలోకములోనికి ప్రభువు మొదట వచ్చినప్పుడు ఆయన పరిచర్య కొరకు బాప్తీస్మమిచ్చు యోహాను ప్రవక్త వలె మార్గము సిద్ధపరచినట్లుగా, నేటి కాలపు ప్రవక్తలు ఆయన రెండవ రాకడకుమార్గము సిద్ధపరచుచున్నారు.

ప్రకటన 10 : 7

“యేడవ దూతన పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.”

ప్రకటన 11 : 15

“ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్ధములు పుట్టెను. ఆ శబ్ధములు – ఈ లోకరాజ్యము మన ప్రభువు రాజ్యమును, ఆయన క్రీస్తురాజ్యము నాయెను. ఆయన యుగయుగముల వరకు ఏలుననెను.”

నూతన నిబంధనలోని ప్రత్యక్షత, ప్రయోజనముల ప్రకారముగా సంఘమును సంపూర్ణముగా పునరుద్దరించి, ఆయన తన రాకడకై దానిని సిద్దపరచుకొనుచున్నాడు. ఈ దినములలో తన్ను గూర్చియు, తన ఏర్పాట్లనుగూర్చియు, ఉద్ధేశ్యములను గూర్చియు, క్రియలను గూర్చియు, దేవుడు ప్రవక్తల పరిచర్య ద్వారా బయలు పర్చుకొనుచున్నాడు.

### ప్రవక్తలకు మొదట చెప్పబడుచున్నది

తన వధువు సిద్దపడు నిమిత్తమై, ప్రభువు అని గొప్ప కార్యములను తెలియజేసిన విధముగా, తన రెండవ రాకడను గూర్చిన సంభవములను తెలియజేయును. దేవుడు తన ప్రవక్తల ద్వారా తన ఏర్పాట్లను గూర్చి తన ప్రజలకు బయలుపరచుచున్నాడు.

ఆమోసు 3 : 7

“తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండ ప్రభువైన యెహోవా యేమియు చేయడు.”

### నూతనమైన పునాదులు వేయును

సంఘములో ప్రవక్త పరిచర్య పునఃస్థాపితమైనప్పుడు నూతనమైన పునాధులు వేయబడును. పాతవి బలపర్చ బడును. అపొస్తలులు ప్రవక్తలతో కూడుకొని కాపరులు, సువార్తకులు, ఉపదేశకులు ఆత్మీయమైన గట్టి పునాదులపై పరిచర్య చేయుదురు. సంఘము పరిపూర్ణత యందు నూతన స్థాయికి వచ్చును.

అపొస్తలుల కార్యములలో చెప్పిన విధముగ విశ్వాసులు బలమైన సైన్యమువలె మరియొకసారి లేచి, క్రీస్తు చేసిన కార్యములను జరిగింతురు. ఆయన రాకడకు ముందుగా సర్వసృష్టికి క్రీస్తు సువార్త ప్రకటించబడును.

యెహాను 14 :12

“నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాస ముంచువాడును చేయును. వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.”

మత్తయి 24 : 14

“మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్ధమై ప్రకటింపబడును. అటు తరువాత అంతము వచ్చును.”

## ప్రవక్తలను గూర్చిన హెచ్చరికలు

ప్రవచనమును గూర్చి, ప్రవక్తలను గూర్చి బైబిల్లో ఎన్నో హెచ్చరిక లివ్వబడినవి ఈ దినాల్లో దేవుడు తన సంఘంలో ప్రవచనాన్ని పునఃస్థాపించుచున్నాడు. గాబట్టి, మనం దేవుని ప్రవచన వాక్యములను అంగీకరించునప్పుడు ఆయన హెచ్చరికలను కూడ పుచ్చుకొనవలసియున్నాము.

## ప్రవక్తలను చేర్చుకొనవలెను

మొట్టమొదట దేవుని ప్రజలు ఆయన ప్రవక్తలను చేర్చుకొని ప్రవక్తల పరిచర్య నంగీకరించవలెనని చెప్పబడినది.

మత్తయి 10 : 41

“ప్రవక్త అని ప్రవక్తను చేర్చుకొనువాడు ప్రవక్త ఫలము పొందును. నీతిమంతుడని నీతిమంతుని చేర్చుకొను వాడు నీతిమంతుని ఫలము పొందును.”

సంఘమునకు హానికరముగ చాలామంది ప్రవక్తలు తమ స్వదేశమందును, తమ యింటివారి మధ్యను గౌరవము పొందకున్నారు సాధారణముగా ప్రవచన సందేశముతో దేవుడు వారిని పంపిన సొంత సంఘములో గాని లేక యితర సంఘములలో గాని ఈలాగు జరుగుచున్నది.

మత్తయి 13 : 57

“ఆయన విషయమై అభ్యంతరపడిరి. అయితే యేసు ప్రవక్త తన దేశములోను తన యింటను తప్పమరి ఎక్కడనైనను ఘనహీనుడు కాడని వారితో చెప్పెను.”

ప్రవక్త మాటలను వినక తిరస్కారము చేయకూడదని మనము హెచ్చరింపబడ్డాము.

ద్వితియోపదేశ 18 : 19

“ఆయన నా నామమును చెప్పు నా మాటలను వినని వానిని దాని గూర్చి విచారణ చేసెదను.”

## అబద్ద ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడవలెను

అబద్ద ప్రవక్తలను గూర్చి మనము జాగ్రత్తగా ఉండవలెనని దేవుని రెండవ హెచ్చరిక. పాత నిబంధన గ్రంథములో ఈలాంటి హెచ్చరిక లియ్యబడినవి.

యిర్మియా 5 : 30, 31

“ఘోరమైన భయంకర కార్యము దేశములో జరుగుచున్నది. ప్రవక్తలు అబద్ధ ప్రవచనములు పలికెదరు. యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు. అలాగు జరుగుట నా ప్రజలకు యిష్టము దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు.”

యిర్మియా 14 : 14

“యెహోవా నాతో ఇట్లనెను ప్రవక్తలు నా నామమును బట్టి అబద్ధములు ప్రకటించుచున్నారు. నేను వారిని పంపలేదు. వారికి ఆజ్ఞ యియ్యలేదు. వారితో మాటలాడలేదు. వారు ఆసత్య దర్శనమును శకునమును మాయతంత్రమును తమ హృదయమున పుట్టిన వంచనను ప్రకటన చేయుచున్నారు.”

క్రొత్త నిబంధనలో కూడా హెచ్చరిక లియ్యబడినవి.

మత్తయి 7 : 15

"అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి, వారు గొఱ్ఱెల చర్మమును వేసికొని మీ యొద్దకు వత్తురు, కాని లోపలవారు క్రూరమైన తోడేళ్ళు."

మత్తయి 24 : 11

"అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు."

### దురుద్దేశములు

అనేకులు తమ యిష్టమును జరిగించుకోనుటకు గాని లేదా యితరులపై పెత్తనము చేయుటకు గాని, దేవుని కొరకు మాట్లాడుచున్నట్లు నట్టించుటకు తెగించుచున్నారు. మరికొందరు దేవునితో లోతైన వ్యక్తి గత సంబంధము లేకుండగానే దురుద్దేవముతో ప్రవచనములు చెప్పుచున్నారు.

## కర్ణపిశాచి

కొందరు కర్ణపిశాచి ద్వారా తెలిసొన్న వాటిని ప్రవచించుచున్నారు. ఈలాటిది జరిగినప్పుడు ఈ "ప్రత్యక్షతలు" లేక "ప్రవచనము" లన్నియు "ఆత్మల సంబంధమైన సోదె చెప్పుట"గా బట్టబయలు చేయునట్లుగా ఆత్మల వివేచన వరము పని చేయుట ముఖ్యము.

### పరిశుద్ధాత్ముని అడుగుము

మొట్టమొదట మనకు పరిశుద్ధాత్ముడిచ్చు అంతరంగ సాక్ష్యము కొరకై వేడుకొనకుండ, ఎన్ని గొప్ప అద్భుతములు సూచక క్రియలు జరిగినప్పటికిని ఏ ఒక పరిచర్యనైనను అంగీకరించకూడదు ఒకని పరిచర్యను గూర్చి మనయంతట మనముగా వివేచించుటకై జాగ్రత్త పడవలెను. నీవు ఘనులని యెంచుకొన్నవారు. ఒక వ్యక్తి పరిచర్యను అంగీకరించిన సరే, నీ ఆత్మ యిచ్చుచున్న అంతరంగ సాక్ష్యమును నిర్లక్ష్యం చేయవద్దు.

మార్కు 13 : 22

"ఆ కాలమందు అబద్ధపు క్రీస్తును, అబద్ధపు ప్రవక్తలును వచ్చి, సాధ్యమైన యెడల ఏర్పరచబడిన వారిని మోస పుచ్చుటకై సూచక క్రియలను మహత్కార్యములను అగపరచెదరు."

### స్వాధీనములో నుండును

తమ్మును తాము స్వాధీనములో నుంచుకొనుట యందును, ఆత్మల వివేచనయందును, ప్రవక్తలను అభ్యాసము చేసికొన వలెనని దేవుడు వారిని హెచ్చరించెను.

1 కొరింథి 14 : 32

ప్రవక్తల ఆత్మ ప్రవక్తల స్వాధీనములో నుండును.

ప్రవచనము ధారాళముగా ఆగక వచ్చుచుండినప్పటికి ప్రవక్తల ఆత్మయు, ఆత్మవరములు పని చేయుటయు ప్రవక్తల స్వాధీనంలో నుండును. దేవుడు తన ప్రజలతో మాట్లాడుటకు పరిశుద్ధమును, పవిత్రమును, నిర్మలమునైన పాత్రగా యందు లాగున ప్రవక్త దేవునితో సన్నిహితమైన సహవాసమును నిలుపుకొనుటకు సంపూర్ణ బాధ్యత కలిగియున్నాడు.

ప్రవక్తలందరు తమ ప్రవచనములను యితరులు పరీక్షించబడునని ఎదురుచూడవలెను. అట్లు పరీక్షించు అవకాశములను వారి కివ్వవలెను.

1 కొరింథి 14 : 29

"ప్రవక్తల ఇద్దరు ముగ్గురు మాటలాడవచ్చును, తక్కినవారు వివేచింపవలెను.

1 యెహాను 4 : 1

“ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్ళియున్నారు. గనుక ప్రతి ఆత్మను నమ్మక, అయా ఆత్మలు దేవుని సంబంధమైనవో, కావో పరీక్షించుడి.”

ఆత్మీయ జీవితములందును, పరిశుద్ధాత్మవరములు క్రియ చేయు విధానము నందును మనమందరము నేర్చుకొనుచు, ఎదుగుచు, పరిపూర్ణలముగుచున్నామని జ్ఞాపకముంచుకొందుము. మానవ మాత్రులమైన మనమందరము బలహీనులమై పొరపాటులు చేస్తుంటాము. సరియైనది కాని ప్రవచనము నొకడు చెప్పినంత మాత్రము చేత, అతడు అబద్ధ ప్రవక్తయని యెంచుకోగూడదు.

## అడుగదగిన ప్రశ్నలు

ఒక ప్రవచనమును పరీక్షించునప్పుడు అడుగదగిన ప్రశ్నలు

**అది దైవ వాక్యమునకు సరిపడుచున్నదా?**

వ్రాయబడిన వాక్యమునకు భిన్నమైన సందేశమును దేవుడెన్నడు యివ్వడు. పరిశుద్ధాత్ముడు తనకు తాను విరోధముగా నుండడు.

**నేరారోపణలేనిదై మంచి మనస్సుతో చెప్పబడిన ప్రవచనమేనా?**

దేవుడు నేరారోపణ చేయడు. నేరారోపన చేయువాడు సాతాను, దేవుడు పాపమును చూపించుట సాధారణముగా రహస్యందు జరుగును. పాపి కది విడుదల తెచ్చేది. మనము పశ్చాత్తాప పడవలెనని దేవుని కోరిక, శిక్షించుటకు కాదు.

రోమా 8 : 34

“శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే, అంతేకాదు మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడి పార్శ్యమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడ చేయువాడును ఆయనే.

**ఆమె/లేక అయన ప్రవచనము లింతకుముందు నెరవేరినవా?**

ద్వితిమోప 18 : 22

“ప్రవక్త యెహోవా నామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగకపోయిన యెడలను ఎన్నడును నెరపోయిన యెడలను అది యెహోవా చెప్పినమాట కాదు. ఆ ప్రవక్త అహంకారము చేతనే దాని చెప్పెను గనుక దానికి భయపడవద్దు.”

అమె లేక ఆయన క్రీస్తును కలిగియుండిన భక్తిగల జీవితము జీవించుచున్నారా?

యిర్మీయా 23 : 15, 16

“కావున సైన్యముల కధిపతియగు యెహోవా ఈ ప్రవక్తలను గూర్చి సెలవిచ్చినదేమనగా – యెరూషలేము ప్రవక్తల అపవిత్రత దేశమంతట వ్యాపించెను. గనుక తినుటకు మాచి పత్రియు, త్రాగుటకు చేదు నీళ్ళును నేను వారి కిచ్చుచున్నాను. సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – మీకు ప్రవచనములు ప్రకటించు ప్రవక్తల మాటలను అలకింపకుడి. వారు మిమ్మును శ్రమపెట్టుదురు.”

ఆమె లేక ఆయన పరిచర్యను గూర్చి లేదా ఈ ఒక్క ప్రత్యేక సందేశమును గూర్చి పరిశుద్ధాత్ముడిచ్చుచున్న అంతరంగ సాక్ష్యము నీకున్నదా?

1 యెహోను 2 : 20, 21

“అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు. మీరు సత్య మెరుగనివారైనందున నేను వ్రాయలేదు గాని మీరు దానిని ఎరిగియున్నందునను, ఏ అబద్ధమును సత్యసంబంధమైనది కాదని ఎరిగియున్నందునను మీకు వ్రాయుచున్నాను.

ఇద్దరు లేక ముగ్గురు సాక్షులనోట అది స్థిరపర్చబడినదా?

2 కొరింథి. 13 : 1

"ఈ మూడవసారి నేను మీ యొద్దకు వచ్చుచున్నాను. ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాటయు స్థిర పరచబడవలెను."

**ప్రశ్నలు - జవాబులు**

1. ఈనాటి విశ్వాసము కొరకు ప్రవక్త యొక్క పరిచర్య చేయగల మూడింటిని తెలుపుము?

2. ప్రవచనము చెప్పుచున్న విశ్వాసికిగాని, ప్రవక్తకుగాని ప్రవచన వాక్యము గాని, సందేశముగాని ఏలాగు వచ్చుచున్నదో వర్ణింపుము.

3. ప్రవచనములు సరియైనవా కావా అని పరీక్షించుటకు వానిని గూర్చి మనము అడుగదగిన ప్రశ్నలలో కనీసము మూడింటిని వ్రాయండి?

## పాఠము - 7

# సువార్తికుని పరిచర్య

ఎఫెసి 4 : 11-13

"ఆయన కొందరిని అపొస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తకులను గాను కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను."

అపొ. కార్య. 21 : 8

"మరునాడు మేము బయలుదేరి కైసరయకు వచ్చి, యేడు గురిలో నొకడును, సువార్తకుడునైన ఫిలిప్పు యింట ప్రవేశించి అతని యొద్ద ఉంటిమి."

2 తిమోతి 4 : 5

"అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తకుని పనిచేయుము. నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.

**ఉపోద్ఘాతము**

ఈనాడు దేవుని సైన్యానికి ముందు భాగంలో నడిచేవాడు సువార్తికుడు. కనిపించిన ప్రతి వారికి క్రీస్తును గూర్చి

చాటించాలనే మంట గలిగినవాడు. ఈ లోకంలో నశించుచున్న వారికై ఎడతెగని ఆవేదన కలిగినవాడు.

సువార్తికుడు, తన స్థానిక సంఘములో నాలుగు గోడల మధ్య సుఖంగా కూర్చుండాలని కోరడు. తన ఊరు లోనే గాక, లోకంలో ఏ మూలనైనా నశించిపోవుచున్న వారిని చేరాలనే తహ తహ ఎల్లప్పుడు కలిగి ఉంటాడు. అతడు వెళ్ళిన ప్రతిచోటా, క్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తూ, బోధిస్తూ ఉంటారు.

ప్రభువు అతనితో కలసి పని చేయుచు, అతని వాక్యమును స్థిరపర్చుచుండును గాబట్టి, సువార్తికుని దైనందిన జీవితంలోనూ, పరిచర్యలోను సూచక క్రియల అద్భుత కార్యములు, ఆశ్చర్యకరమైన స్వస్థతలు ప్రత్యక్షమవు తుంట ాయి.

నూతన నిబంధనలోని నిజమైన సువార్తికుడు ప్రభువు కొరకు ప్రజలను సంపాదించుట మాత్రమేగాక, ఇతర విశ్వాసులను కూడా అద్భుతాలు చేసే సువార్త సేవకై తర్ఫీతు నిచ్చి, వారిని సువార్త దండయాత్రకై లేవదీస్తాడు.

ప్రాచీన పద్ధతుల ప్రకారము సువార్తికుడు, స్థానిక సంఘంలో సువార్త కూటాలను ఏర్పరచుట మాత్రమే చేయడు. అతడు సువార్త వినవలసిన ప్రజలు పనిచేసి సంత వీధులలోను, పల్లెలలోను, అడవులలోను, రోడ్ల మీదను తిరుగుతుంటాడు.

స్థానిక సంఘములో ఉన్నప్పుడు – ప్రజల హృదయాలలో స్థానిక, జాతీయ, ప్రాపంచిక సువార్తసేవా దర్శనాన్ని కలిగింపజేయడం సువార్తకుని పని అంతేగాక, అద్భుత కార్యముల ద్వారా క్రీస్తు సువార్తను నశించుచున్న వారికి ప్రకటించునట్లు, సంఘములోని విశ్వాసులకు తర్ఫీతును కూడ ఇచ్చుట అతని పని.

వ్యక్తిగతంగా సువార్త వ్యాపింప జేసే శక్తివంతమైన పద్ధతులను సువార్తికుడు ఎడతెగకుండా విశ్వాసులకు బోధిస్తుంటాడు. రోగులకు స్వస్థతను, బాధింపబడు వారికి విడుదలను కలిగించే పరిచర్యలో వారికి తర్ఫీతునిస్తాడు.

నశించు వారికి ప్రకటించే సువార్తదళాలను తయారు చేస్తాడు. అతడు వీధులలో ధైర్యముగా బోధించుట మాత్రమేగాక, నశించు ఆత్మలను ఒక్కొక్కరినిగాను, అనుదినమే చేసే వ్యక్తిగతమైన సువార్త సేవలో కూడా బలంగా పని చేస్తాడు.

నశించువారికి సువార్తను విస్తరింప జేయడానికి, అందినంత వరకు అధునికమైన వార్తా పరికరాలనూ, ప్రయాణ సాధానాలనూ వినియోగించుకొనుట మాత్రమేగాక, "ప్రజలు, ప్రజలకు బోధించు" కొనునట్లు చూస్తాడు. సువార్త ప్రకటించిన ప్రతి స్థలమందును దేవుడు తన వాక్యమును స్థిరపరచునట్లు అద్భుత కార్యములకై ఎదురుచూచి, పొందుతాడు.

సువార్త ప్రకటన ప్రతి విశ్వాసియొక్క బాధ్యత అయినప్పటికీ, ఈ కార్యంలో సువార్తికుని పరిచర్య మరింత ఉన్నతమైన ఆత్మాభిషేకం కలిగి ఉంటుంది. సువార్త సేవయందు యితడు ప్రత్యేక నిపుణుడు. విశ్వాసులందరిని సువార్త సేవకై సిద్ధపర్చుట అతని మొదటి కర్తవ్యము.

## గ్రీకు పదముల నిర్వచనము

సువార్తకుని గూర్చి అతని పనిని గూర్చి మూడు గ్రీకు పదములు వాడబడినది. ఈ మూడు ఒకే మూలపదం నుండి వచ్చినవి. దాని నుండి "ఇవాంజలిస్టు" అనే ఆంగ్లపదం వచ్చింది.

### ఇవాగ్గెరిజో – పరిచర్య

ఇవాగ్గెరిజో అనే పదం పరిచర్యను తెలుపుతుంది. "శుభవార్తను, లేక సువార్తను చెప్పుట" అని దానికి అర్ధము.

ఇది సువార్తికుని పరిచర్యను తెలిపేది ఇది క్రొత్త నిబంధనలో అనేకమార్లు వాడబడింది

సువార్తికుడుగా యేసు ప్రభువు పరిచర్యను గూర్చి కూడ తెలియజేసింది.

### యేసుని గూర్చి

లూకా 4 : 18

"ప్రభువు ఆత్మ నామీద నున్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలో న్నువారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును కలుగునని ప్రకటించుటకును నలిగినవారికి విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు."

### దూతలను గూర్చి

లూకా 1 : 10

"దూత – నేను దేవుని సముఖమందు నిలుచు గబ్రియేలును నీతో మాటలాడుటకును ఈ సువార్త మానము నీకు తెలుపుటకును పంపబడితిని."

లూకా 2 : 10

"అయితే ఆ దూత – భయపడకుడి, ఇదిగో ప్రజలందరికిని కలుగుబోవు మహాసంతోషకరమైన సువార్తమానము నేను నీకు తెలియజేయుచున్నాను."

### బాప్తిస్మమిచ్చు యోహాను గూర్చి

లూకా 3 : 18

"ఇదియుగాక అతడింకను (యోహాను) చాలా సంగతులు చెప్పి ప్రజలను హెచ్చరించుచు వారికి సువార్త ప్రకటించుచుండెను."

### ఆదిమ విశ్వాసులను గూర్చి

అపొ. కార్య. 3 : 4

"కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి."

### ఫిలిప్పును గూర్చి

అపొ. కార్య. 8 : 12

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసు క్రీస్తు నామమును గూర్చియు, సువార్త ప్రకటించు చుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తీస్మ పొందిరి."

అపొ. కార్య. 8 : 35

"అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను."

### పేతురు యోహానుల గూర్చి

అపొ. కార్య. 8 : 25

"అంతట వారు సాక్ష్యమిచ్చుచు ప్రభవు వాక్యము బోధించి యెరూషలేమునకు తిరిగి వెళ్ళుచు సమరయుల అనేక గ్రామములలో సువార్త ప్రకటించుచు వచ్చిరి."

### పౌలును గూర్చి

అపొ. కార్య. 13 : 32

"దేవుడు యేసును లేపి, పితరులకు చేసిన వాగ్ధానమును మన పిల్లలకు నెరవేర్చి యున్నాడని మేమును మీకు సువార్త ప్రకటించుచున్నము."

2 కొరింథి 10 : 16

"మీ ఆవలి ప్రదేశములలో మూడ సువార్త ప్రకటించునట్లుగా మేము మీ మూలముగా ఘనపరచబడుదుమని నిరీక్షించుచున్నామే గాని, మరి యొకని మేరలో చేరి, సిద్ధమైయున్నవి మావియైనట్టు అతిశయింప గోరము."

ఎఫెసి 3 : 11

"శోధింప శక్యముకాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకు ... పరిశుద్ధులందరిలో అత్యల్పుడనైన నాకు ఈ కృప అనుగ్రహించెను."

### విశ్వాసులందరిని గూర్చి

రోమా 10 : 15

"ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదరు? ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబడియున్నది.

### ఇవాగ్గెలియన్ వర్తమానము

"ఇవాగ్గెలియన్" అను పదము వర్తమానమును తెలుపుచున్నది. "సువార్త లేక శుభవార్త" అని దీనికి అర్ధము.

సువార్తికుడు అందించేవర్తమానమును వర్ణించే పదం ఇది ఎన్నో విషయాలను గురించిన "శుభవార్త" ఉండవచ్చును. కాని, ఈ పదం ప్రత్యేకంగా, యేసు క్రీస్తు సువార్తను గూర్చిన శుభవర్తమానము కొరకు ప్రత్యేకంగా వాడబడినది.

### దేవుని రాజ్య సువార్త

మత్తయి 2 : 14

"మరియు ఈ రాజ్యసువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. అటు తరువాత అంతము వచ్చును."

### దేవుని కృపా సువార్త

అపొ. కార్య. 20 : 24

"అయితే దేవుని కృపా సువార్త గూర్చి సాక్ష్యమిచ్చుట యందునా పరుగును, నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుదముట్టింపవలెనని నా ప్రాణమును నా కెంత మాత్రము ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు.

### దేవుని శక్తి సువార్త

రోమా 1 : 16

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడును కాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి, గ్రీసు దేశస్తునికి కూడ రక్షణ కలుగు జేయుటకు అది దేవుని శక్తియై యున్నది."

### రక్షణ సువార్త

ఎఫెసి 1 : 13

"మీరును సత్యవాక్యమును అనగా మీ రక్షణ, సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి వాగ్ధానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి."

### ఇవాగ్గెలిస్టేన్ దూత (రాయబారి)

శుభవార్తను తెచ్చువాడు, లేక బోధించువాడు అను అర్థమిచ్చు ఒక మనుష్యుని గూర్చి "ఇనాగ్గెలిస్టెస్" అనే పదము తెలుపుచున్నది.

ఇది వ్యక్తిని తెలుపు పదము, సాధారణంగా ఇవాంజెలిస్టు అని తర్జుమా చేయబడింది.

ఎఫెసి 4వ అధ్యయంలో 5 విధాల పరిచర్యలలో ఒక దానిని గూర్చి చెప్పడానికి మాత్రమేగాక, సువార్తకుడైన ఫిలిప్పను గూర్చి చెప్పినప్పుడు పౌలు తిమోతికి వ్రాసిన పత్రికలో, సువార్తికుని పని చేయుమని ఉప దేశించినప్పుడు కూడా వాడబడింది.

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపొస్తులులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులునుగాను ఉపదేశకులను గాను నియమించెను."

అపొ. కార్య. 2 : 8

"మరునాడు మేము బయలుదేరి కైసరయుకువచ్చి, యేడుగురిలో నొకడును సువార్తికుడునైన ఫిలిప్పు యింట ప్రవేశించి అతనియొద్ద ఉంటిమి."

2 తిమోతి 4 : 5

"అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము శ్రమపడుము సువార్తకుని పని చేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము."

### సువార్తకుడైన యేసు పరిచర్య

యేసు ప్రభువు యొక్క సువార్త పరిచర్య యెషయా ప్రవక్తద్వారా ప్రవచింపబడినది.

యెషయా 6 : 1

"ప్రభువగు యోహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది. దీనులకు సువార్తమానము ప్రకటించుటకు, యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయము గలవారిని దృఢ పరచుటకును, చెరలోనున్న వారికి విడుదలను, బంధింపబడిన వారికి విముక్తిని ప్రకటించుటకును, యెహోవా హితవత్సరమును, మన దేవుని ప్రతి దండన దినమును ప్రకటించుటకును, దుఃఖా క్రాంతులందరిని ఓదార్చుటకును... ఆయన నన్ను పంపియున్నాడు.

### యేసు ప్రభువు దానిని దృఢపరచెను

ఈ లోకములో ఆయన తన పరిచర్యను ప్రారంభం చేసినప్పుడు నజరేతులోని సమాజ మందిరములో ఈ భాగమును చదివెను.

లూకా 4 : 18

"ప్రభువు ఆత్మ నా మీద నున్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై, ఆయన నన్ను అభిషేకించెను, చేరలో నున్నవారికి విడుదలను, గ్రుడ్డి వారికి చూపును కలుగునని ప్రకటించుటకును, నలిగిన వారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు. అని వ్రాయబడిన చోట ఆయనకు దొరికెను."

### అరు లక్షణాలు

ఈ లేఖనముల ప్రకారము, సువార్తికుడుగా ప్రభువు పరిచర్యలో ఆరు గుణాలున్నావి.

* సువార్త ప్రకటించుట
* నలిగిన హృదయము గలవారిని బలపరుచుట
* చెరలో నున్న వారికి విడుదల ప్రకటించుట
* గ్రుడ్డి వారికిని, ఆత్మీయ చీకటిలో నున్నవారిని స్వస్థత పరచుట
* బంధింపబడిన వారికి విడుదల నిచ్చుట
* ప్రభువు హిత వత్సరమును ప్రకటించుట
* (ప్రభువు హితవత్సరమనగా – దాస్యము, అప్పు వ్వపోవునట్టి సునాద సంవత్సరముతో సంబంధమున్నది.)

## సువార్తికుడైన యేసు

లూకా సువార్త గ్రంథమంతటిలో యెషయా ప్రవక్త ప్రవచించిన రీతిగా యేసు ప్రభువు సువార్తికుడుగా తన పరిచర్యను నెరవేర్చినట్లు కనిపించుచున్నది.

లూకా 4 : 43

"ఆయన – నేనితర పట్టణములలోను దేవుని రాజ్య సువార్తను ప్రకటింపవలెను. ఇందు నిమిత్తము నేను పంప బడితినని వారితో చెప్పెను."

లూకా 7 : 22

"అప్పుడాయన – మీరు వెళ్ళి కన్నవాటిని, విన్నవాటిని యోహానుకు తెలుపుడి, గ్రుడ్డివారు చూపు పొదుచున్నారు. కుంటివారు నడుచుచున్నారు. కుష్టరోగులు శుద్ధులగుచున్నారు చెవిటివారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది."

లూకా 8 : 1

"వెంటనే ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచు, ప్రకటించుచు, ప్రతి పట్టణములోను, ప్రతి గ్రామములోను సంచారము చేయుచుండగా పండ్రెండుమంది శిష్యులును ... ఆయనతో ఉండిరి."

లూకా 20 : 1

" ఆ దినములలో ఒకనాడు ఆయన దేవాలయములో ప్రజలకు బోధించుచు సువార్తను ప్రకటించుచున్నప్పుడు ప్రధాన యాజకులను, శాస్త్రులను, పెద్దలతో కూడ ఆయన మీదికి వచ్చి "

## మాదిరిగా యేసు

సువార్త లన్నిటిలో యేసు ప్రభువు యొక్క పరిచర్య – ఈనాటి సువార్తికునకు మాదిరి పరిచర్యగా కనబడు చున్నది.

మత్తయి 9 : 35

"యేసు వారి సమాజమందిరములలో బోధించుచు, రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన రోగమును ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు సమస్త పట్టణముల యందును గ్రామముల యందును సంచారము చేసెను."

మత్తయి 11 : 5

"గ్రుడ్డివారు చూపు పొందుచున్నారు కుంటివారు నడుచుచున్నారు. కుష్ఠరోగులు శుద్ధులగుచున్నారు, చెవిటి వారు వినుచున్నారు, చనిపోయిన వారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది."

ఈనాడు దేవుని సంఘములో దేవుడు జరిగించు కార్యక్రమాల్లోనూ, ఉద్దేశములోను సువార్తికుని పరిచర్య ఎంతో ప్రాముఖ్యమైనది.

## సువార్తికుని పిలుపు

### ప్రత్యేకమైన పిలుపు

ఐదు విదములైన పరిచర్యా ధర్మములకు కలిగినట్లే, సువార్తికునకు కూడా దేవుని యొద్దనుండి పిలుపు నిశ్చయముగా వచ్చి యుండవలెను.

ఈ పిలుపు ప్రవక్తలు, అపొస్తలులు, పెద్దలు మొదలగువారి ప్రవచనముల ద్వారా దృఢపర్చబడి, పెద్దల సమాజము చేతులుంచుట ద్వారా అంధీయబడుచున్నది. ఈ పరిచర్యావరము క్రీస్తు శరీరము ద్వారా గుర్తించబడును.

సువార్తికుడు స్థానిక సంఘము ద్వారా సువార్తకుడని గుర్తింపబడవలెను. అతడు ఆర్థికముగాను, ప్రార్థన పూర్వకముగాను స్థానిక సంఘము యొక్క సహాయము పొందవలెను. దేవుని నడిపంపును బట్టి, స్థానిక సంఘము ద్వారా ఇతర స్థలములకు కూడా పంపబడవలెను.

### విశ్వాసులందరికి గల పిలుపు

సువార్తికుడుగా ఉండుటకై ప్రత్యేకమైన పరిచర్యావరము అనుగ్రహించబడు చుండినప్పటికిని, పౌలు తిమోతికి ఉపదేశించిన రీతిగా విశ్వాసులందరు సువార్తికుని పని చేయవలసి యున్నరు.

2 తిమోతి 1 : 5

"అయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము. శ్రమపడుము, సువార్తకుని పని చేయుము, నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము."

ప్రతి విశ్వాసియు ఆయనకు సాక్షియై యుండవలెను.

అపొ. కార్య. 1 : 8

" అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి నొందెదరు, గనుక మీరు యూదయ సమరయ దేశముల యందంటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను."

విశ్వాసులందరూ సువార్త ప్రకటించవలసి యున్నప్పటికిని – సువార్త ప్రకటించుటకై సువార్తికుడు ప్రత్యేకమైన అభిషేకమును పొందియున్నాడు. గాబట్టి, ఆ కార్యములో అతడు మరింత నిపుణుడుగా నుండును.

### ఫిలిప్పు ఉదాహరణ

సువార్తకుని నూతన నిబంధన ఉదాహరణ ఫిలిప్పు

అపొ. కార్య. 21 : 8

"మరునాడు మేము బయలుదేరి కైసరయకు వచ్చి, యేడుగురిలో నొకడును సువార్తికుడునైన ఫిలిప్పు యింట ప్రవేశించి అతని యొద్ద ఉంటిమి."

సువార్తికుని పరిచర్యా వరములో పనిచేయుటకు ముందుగా ఫిలిప్పు కొంతకాలము సిద్ధపడియున్నాడు.

## మొదట – పెద్ద (అధ్యక్షుడు)

అపొ. కార్య 6 : 1 – 6

“ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించుచున్నప్పుడు, అనుదిన పరిచర్యలో తమలోని విధవరాండ్రను చిన్న చూపు చూచిరని హెబ్రీయుల మీద గ్రీకు భాష మాట్లాడు యూదులు సణుగసాగిరి. అప్పుడు పండ్రెండుగురు అపొస్తలులు తమ యొద్దకు శిష్యుల సమూహమును పిలిచి – మేము దేవుని వాక్యము బోధించుట మాని, ఆహారము పంచి పెట్టుట యుక్తము కాదు. కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచిపేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి, మేము వారిని ఈ పనికి నియమింతుము అయితే మేము ప్రార్థనయందును, వాక్య పరిచర్య యందును ఎడతెగక యుందుమని చెప్పిరి. ఈ మాట జన సమూహమంతటికి యిష్టమైనందున వారు విశ్వాసములోను, పరిశుద్ధాత్మతోను నిండుకొనిన వాడైన సైఫను, ఫిలిప్పు, ప్రొకొరు, నీకానోరు, తీమోను, పర్మెనాను, యూదుల మత ప్రవిష్టుడును అంతియొకయ వాడును అగు నీకొలాను అను వారిని ఏర్పరచుకొని, వారిని అపొస్తలుల యెదుట నిలువబెట్టిరి, వీరు ప్రార్థన చేసి వారి మీద చేతులుంచిరి.”

ఈ వాక్య భాగములో – ఫిలిప్పు జీవితాన్ని గూర్చిన అనేక అంశాలను, సువార్తికుని పరిచర్యా వరములో ప్రవేశించుటకు ముందుగా అతని సిద్ధపాటును చూడగలము.

### అప్పగించుకొనిన వాడు

ఫిలిప్పు యెరూషలేములోని స్థానిక సంఘమునకు చెంది, దానికి సమర్పించుకొన్నవాడు తరువాత కైసరయ సంఘము అతని సంఘమైనది.

### అతని గుణములు పరీక్షించబడినవి

ఫిలిప్పు తన సంఘములో నమ్మకస్థుడని, గుణవంతుడని ఋజువు చేసికొన్నాడు.

### ఆత్మతో నిండుకొనినవాడు

అతడెల్లప్పుడు పరిశుద్ధాత్మతో నిండుకొని యుండువాడు.

### జ్ఞానము గలవాడు

అతడు జ్ఞానము గలవాడని ఋజువు పర్చుకొన్నాడు.

### దాసుని హృదయము గలవాడు

అతనికి దాసుని హృదయమున్నది అవసరతలో న్ను వారి అవసరములను తీర్చు కినికరము గల హృధయము అతనికికున్నది. ఇతరులకు సేవ చేయుటకు ఇష్టపడే దీన మనస్కుడు.

### సేవ ఎన్నిక చేయబడినది

ఫిలిప్పు సువార్త పరిచర్య ప్రారంభించుటకు ముందే తన స్థానిక సంఘమునందు పెద్దగా ఎన్నిక చేయబడి నాడు.

### అధికారమునకు లోబడెను

మొదట పెద్దల అధికారమునకు లోబడుట ద్వారా ఫిలిప్పు అధికారము చేయుటకు నేర్చుకొనెను

### పెద్దల ద్వారా యోగ్యుడుగా ఎంచబడెను

ఫిలిప్పు తన స్థానిక సంఘ పెద్దల యొక్క ఆత్మీయ మద్దతును కలిగినవాడు

అపొ. కార్య. 8 : 14

"సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి."

### హింసలతో ప్రారంభించెను

అతని జీవితములో హింస కలిగినందున తాను పిలువబడిన పరిచర్యలోనికి బలవంతముగా లాగబడెను

అపొ. కార్య. 8 : 1

" ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశముల యందు చెదరిపోయిరి."

అపొ. కార్య. 8 : 4, 5

"కాబట్టి చెదరిపోయిన వారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి, అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకు వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను."

## సువార్తకుని వర్తమానము

సువార్తికుడు ఒకే ముఖ్యమైన వర్తమానమును ప్రకటించును. అది క్రీస్తు యొక్క సువార్త ఫిలిప్పు వెళ్ళిన ప్రతిచోట క్రీస్తు యేసును ప్రకటించెను.

అపొ. కార్య. 8 : 5

"అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకు వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను."

అపొ. కార్య. 8 : 12

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులను స్త్రీలను బాప్తిస్మము పొందిరి."

అపొ. కార్య. 8 : 35

"అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి, అతనికి యేసును గూర్చి సువార్త ప్రకటించెను."

అపొ. క్యా. 8 : 40

"అయితే ఫిలిప్పు ఆజోతులో కనబడెను. అక్కడనుండి కైసరయకు వచ్చు వరకు అతడు పట్టణములన్నిటిలో సంచరించుచు సువార్త ప్రకటించుచు వచ్చెను."

### సువార్తికుడు - నీటి బాప్తిస్మము

సువార్తికుని వర్తమానముతో పాటు బాప్తిస్మమిచ్చుట కూడ చేర్చబడినది. క్రీస్తు నంగీకరించిన వారు, క్రీస్తు నందలి తమ విశ్వాసమునకు సాక్ష్యముగాను, ముద్రగాను నీటి బాప్తిస్మము పొందిరి."

అపొ. కార్య 8 : 32

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసు క్రీస్తు నామమును గూర్చియు, సువార్త ప్రకటించుచుండగా

వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తీస్మము పొందిరి."

అపో. కార్య. 8 : 36

"వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు ఇదిగో నీళ్ళు నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను."

## సువార్తికుడు – పరివుద్ధాత్మతో బాప్తిస్మము

సమరయలోని ఫిలిప్పు అనుభవము ద్వారా నూతనముగా విశ్వసించిన వారు వెంటనే నీటిలో బాప్తిస్మము పొందుట మాత్రమే గాక, పరిశుద్ధాత్మ యందు కూడ బాప్తీసమ్మము పొందవలసి యున్నారని తెలిసికొనుచున్నాము.

అపో. కార్య. 8 : 14 – 17

"సమరయవారు దేవుని వాక్యమును అంగీకరించిరని యెరూషలేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారి యొద్దకు పంపిరి, వీరు వచ్చి, వారు పరిశుద్ధాత్మను పొందవలెనని, వారి కొరకు ప్రార్థన చేసిరి. అంతకు ముందు వారిలో ఎవని మీదను ఆయన దిగియుండలేదు. వారు ప్రభువైన యేసు నామమున బాప్తీస్మము మాత్రమే పొందియుండిరి. అప్పుడు పేతురును, యోహానును, వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి."

ఈ నూతన విశ్వాసులు పరిశుద్ధాత్మా బాప్తీస్మము పొందినప్పుడు ఇంతకు పూర్వము వినని వారి యొద్దకు సువార్త తీసుకొని వెళ్ళునట్టి బలమైన సాక్షులుగా ఉండుటకు శక్తిని పొందిరి."

అపో. కార్య. 1 : 8

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదకి వచ్చినప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యూదయ సమరయ దేశముల యందంతటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను."

### ప్రశ్నలు – జవాబులు:

1. సువార్తికుని పరిచర్య ఏమి?

2. ప్రతి విశ్వాసి సువార్త ప్రకటించవలసిన పిలుపునకు – సువార్తికుని పరిచర్యకును గల భేధమేమి?

3. సువార్తికుడుగా పని చేయుటకు ముందుగా ఒక విశ్వాసి జీవితంలో కనిపించే సిద్ధపాటు గుణస్వభావాదుల అభివృద్ధిని వర్ణించుము.

## పాఠము - 8

# సువార్తికుని పరిచర్య

ఎఫెసి 4 : 13

“ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తకులను గాను కొందరిని కాపరులను గాను ఉపదేశకులనుగాను నియమించెను.”

అపొ. కార్య. 21 : 8

“మరునాడు మేము బయలుదేరి కైసరయకు వచ్చి, యేడు గురిలో నొకడును, సువార్తకుడునైన ఫిలిప్పు యింట ప్రవేశించి అతని యొద్ద ఉంటిమి.”

2 తిమోతి 4 : 5

“ఆయితే నీవు అన్ని విషయములలో మితముగా ఉండుము, శ్రమపడుము, సువార్తకుని పనిచేయుము. నీ పరిచర్యను సంపూర్ణముగా జరిగించుము.

### సామూహిక సౌవార్తీకరణమునకు మాదిరి

సమరయలోని ఫిలిప్పు పరిచర్య, సువార్తికులకు సామూహికమైన సౌవార్తీకరణమున కొక మాదిరి పద్ధతిగా నున్నది.

అపొ. కార్య. 8 : 5 - 8

“అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జన సమూహములు విని

ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏక మనస్సుతో లక్ష్యముంగా అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్దకేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయువు గలవారును, కుంటివారును, అనేకులు స్వస్థత సొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను."

ఫిలిప్పు సమరయకు వెళ్ళినప్పుడు ఆత్మ నడిపింపు ప్రకారము వెళ్ళినాడు. సమరయలోని వారు కోతకు సిద్ధముగా నున్నారు. సువార్తికుడనగా పంటకోయువాడు. యేసు ప్రభువు విత్తిన పొలములో పిలిప్పు పంట కోసాడు.

## గొప్ప ఆజ్ఞను నెరవేర్చుట

ఫిలిప్పు సమరయకు వెళ్ళినప్పుడు యేసుప్రభు విచ్చిన గొప్ప ఆజ్ఞను నేరవేర్చినందుకు చక్కని ఉదాహరణ యున్నది.

మార్కు 16 : 15 - 18

"మరియు - మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి నమ్మి బాప్తీస్మము పొందిన వాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధించబడును. నమ్మినవారి వలన సూచక క్రియలు కనబడును. ఏవనగా నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్త భాషలు మాటలాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు. మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొదుదురని వారితో చెప్పెను."

యూదులైన వారు సాధారణ పరిస్థితులలో ఎన్నడు వెళ్ళనిస్థలము సమరయ ఫిలిప్పు అక్కడికి వెళ్ళినప్పుడు ప్రభువు చెప్పిన మాటలకు ఉన్నవి ఉన్నట్లుగ లోబడెను.

అపొ. కార్య. 1 : 8

"ఆయినను, పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చినప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక, మీరు యూదయ, సమరయ దేశముల యందంటను, భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని చెప్పెను."

ఫిలిప్పు సువార్త ప్రకటించినప్పుడు యేసు మాటలకు లోబడెను కాబట్టి, అతని సువార్త ప్రకటనను అనుసరించి యేసు ప్రభువు వాగ్ధానము చేసిన సూచిక క్రియలు వెనువెంట జరిగెను.

అపొ. కార్య. 8 : 8, 7

"జన సమూహములు విని, ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా అనేకులను పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలి పోయెను. పక్షవాయువు గలవారును, కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి."

యేసు ప్రభువు పరమునకు చేర్చుకొన బడిన వెంటనే ఆయన యిచ్చిన గొప్ప ఆజ్ఞయొక్క నెరవేర్పు అరంభమైనట్లు మార్కు వర్ణించియున్నాడు.

మార్కు 16 : 20

"శిష్యులు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను."

సూచక క్రియల ద్వారా వాక్యము స్థిరపర్చబడి యున్నది. కాబట్టి, ఫిలిప్పు ప్రకటించిన సువార్తను సమరయ జనులు అంగీకరించిరి.”

## అద్భుతమైన సువార్త ప్రకటన

అద్భుతములతో చేయు సువార్త ప్రకటన యొక్కటే, నిజమైన శక్తివంతమైన సువార్త ప్రకటన అద్భుతములు సూచక క్రియల ద్వారా దేవుడు వాక్యమును స్థిరపర్చవలెనని ఎదురుచూడకుండా, సంఘము తన సాంప్రదాయక పద్ధతులతోను, సాంకేతిక జ్ఞానముతోను లోకమంతటికి సువార్త ప్రకటించాలని ఏండ్ల తరబడిగా కృషి చేస్తూనే ఉన్నది. మనము కరపత్రాలను, కాగితాలను వాడుకొన్నాము. చాలామార్లు భక్తిగలవారముగా కృషి చేస్తాముగాని, దాని శక్తిని ఆశ్రయించ లేదు.

2 తిమోతి 3 : 5

“భక్తి గలవారమని చెప్పుకొనుచు దాని శక్తిని ఆశ్రయించని వారు” సువార్తికుడు గొప్ప సూచక క్రియలతోను, అద్భుతములతోను, స్వస్థత కార్యములతోను పరిచర్య చేయుటకై అభిషేకము పొందవలసియున్నాడు. దేవుడు స్వస్థత కార్యముల ద్వారా తన వాక్యమును స్థిరపరచినప్పుడు అనేకులు ప్రభువు నొద్దకు నడిపించబడతారు.

## అపొస్తలుల కార్యముల సంఘము

అపొస్తలుల కార్యములలోని సంఘము అద్భుత కార్యముల సువార్త ప్రకటన మూలమున వేలాదిగా విస్తరించింది.

అపొ. కార్య. 2 : 43

“అప్పుడు ప్రతివానికి భయము కలిగెను, మరియు అనేక మహత్కార్యములను, సూచక క్రియలను అపొస్తలుల ద్వారా జరిగెను.”

అపొ. కార్య. 2 : 47

“... మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను.”

అపొ. కార్య. 2 : 12

“ప్రజల మధ్య అనేకమైన సూచక క్రియలను మహత్కార్యములను అపొస్తలులచేత చేయబడుచుండెను.”

అపొ. కార్య. 5 : 14-16

“పురుషులను, స్త్రీలను అనేకులు మరి యెక్కువగ విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి అందుచేత పేతురు వచ్చి చుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవని మీదనైనను అతని నీడయైనను పడవలెనని మంచముల మీదను పరుపుల మీదను వారిని ఉంచిరి.” మరియు యెరూషలేము చుట్టు నుండు పట్టణముల జనులు రోగములను అపవిత్రాత్మలచేత పీడింపబడిన వారిని మోసికొని కూడి వచ్చిరి వారందరు స్వస్థత పొందిరి.

## ఉదాహరణలు

### పేతురు యోహానులు

పేతురు యోహానులు దేవాలయమునకు వెళ్ళుచుండగా పుట్టినది మొదలకొని కుంటివాడైన యొక మనుష్యుడు దేవాలయపు ద్వారాము నొద్ద భిక్ష మడుగుకొనుట చూచిరి.

అపొ. కార్య. 3 : 6-10

"అంతట పేతురు - వెండి, బంగారములు నాయొద్ద లేవు గాని, నాకు కలిగినదే నీ కిచ్చు చున్నాను. నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడుపుమని చెప్పి, వాని కుడి చెయ్యి పట్టుకొని లేవనెత్తెను. వెంటనే వాని పాదములను చీలమండలును బలము పొందెను. వాడు దిగ్గున లేచి నిలి నడిచెను. నడచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితోకూడ దేవాలయములోనికి వెళ్ళెను. వాడు నడచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి, శృంగారమన దేవాలయపు ద్వారము నొద్ద భిక్షము కొరకు కూర్చుండినవాడు వీడే అని గుర్తెరిగి వానికి జరిగిన దానిని చూచి విస్మయముతో నిండి పరవశులైరి."

ఈ అద్భుతమునకు ఫలితముగా అయిదు వేలమంది రక్షింపబడిరి.

అపొ. కార్య. 4 : 4

"వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదువేల ఆయెను."

**ఫిలిప్పు**

ఫిలిప్పు సమరయకు వెళ్ళునప్పుడు , అద్భుత కార్యములు జరిగినందుచేత, అనేకులు యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించి బాప్తీస్మము పొందిరి.

అపొ. కార్య. 8 : 5-8

"అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణము వరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించు చుండెను. జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏకమనస్సుతో లక్ష్యముంచగా, అనేకులను పట్టిన అపవిత్రాత్మలు కేకలు వేసి వారిని వదలిపోయెను. పక్షవాయువుగలవారును కుంటివారును అనేకులు స్వస్థతపొందిరి. అందుకు అ పట్టణములో మిగుల సంతోషము కలిగెను."

అపొ. కార్య. 8 : 12-13

"అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులను స్త్రీలను బాప్తీస్మము పొందిరి. అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తీస్మము పొంది ఫిలిప్పును ఎడబాయకుండి, సూచక క్రియలను గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను."

*** పౌలు**

పౌలు ఎఫెసుకు వెళ్ళినప్పుడు , అద్భుతములు చేయు సువార్త ప్రకటన ద్వారా దేవుడు తన వాక్యమును స్థిరపరచెను."

అపొ. కార్య. 19 : 11 -12

"మరియు దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములను చేయించెను. అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డలైనను, నడికట్లయినను రోగుల యొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను. దయ్యములు కూడ వదలి పోయెను."

ఈ అద్భుతాలు చేసే సువార్తమూలముగాను, అద్భుతముల సువార్త కొరకై ఆ పట్టణపు పాఠశాలలో పౌలు ఇతరులకు తర్భీతు నిచ్చినందుచేతను - ఆసియాలో కాపురమున్న వారందరు సువార్త విన్నారు.

అపొ.కార్య. 10 : 10

"రెండేండ్ల వరకు ఈలాగున జరిగెను గనుక యూదులేమి గ్రీసు దేశస్థులేమి ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యము వినిరి."

### నేటికాలపు సంఘము

అద్భుతములు జరిగే సువార్తను దేవుడు ఈనాడు సంఘములో తిరిగి స్థాపించుచున్నాడు. సువార్తికులు తమ కార్యమును నెరవేర్చుచు, ప్రతి విశ్వాసిని అద్భుతములు జరిగించు సువార్త కొరకు సిద్ధపర్చినప్పుడు, క్రీస్తు రాకడకు ముందుగా ప్రపంచమంతటా – అద్భుతాలతో సువార్త బలముగా వ్యాపించగలదు.

మత్తయి 24 : 14

"మరియు ఈ రాజ్య సువార్త సకల జనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును. ఆటు తరువాత అంతము వచ్చును."

### క్రమముగా హెచ్చుచున్న ఫలితాలు

మొట్ట మొదట ప్రభువు 12 మంది శిష్యులను పంపెను తరువాత 70 మందిని పంపెను పెంతెకోస్తు దినము నాడు, యేసు ప్రభువు వాగ్దాన మిచ్చిన శక్తిని 120 మంది పొందారు. పరిశుద్ధాత్మ దిగి వచ్చిన అద్భుతమును చూచినప్పుడు వేల కొలది రక్షణ పొందారు. ఫిలిప్పు చేసిన అద్భుత కార్యములను చూచినప్పుడు సమరయలోని జనసమూహము యేసు క్రీస్తు సువార్తను విని విశ్వసించారు. ప్రతిచోట విశ్వాసులు యేసు చేసిన కార్యములు చేసినందుచేత, ఆది సంఘము కూడికలతోగాక, హెచ్చువేతలతో పెరిగినది. ఈనాటి సువార్తికులు, యేసు చేసిన కార్యములను చేయునట్లు విశ్వాసులను పురికొల్పవలసి యున్నారు.

## నూతన స్థానిక సంఘమును స్థాపించుట

సువార్తికుడైన ఫిలిప్పు ద్వారా రక్షణపొందిన వారితో పేతురు యోహానులు సమరయలో ఒక నూతన సంఘమును స్థాపించినట్లు స్పష్టమగుచున్నది.

అపొ. కార్య. 9 : 31

"కావున యూదయ, గలలియ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధి నొందుచు సమాధానము కలిగి యుండెను మరియు ప్రభువునందు భయము పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచు కొనుచు విస్తరించుచుండెను.

### ఇతరులతో కలసి పనిచేయును

సువార్తికుడు తన స్థానిక సంఘములోని పెద్దలతోను, తక్కిన నాలుగు విధముల పరిచర్య వరములు గల వారితోను సన్నిహితుడుగా కలసి పని చేయవలెను. అతడు, ఇతర పరిచర్యలను విడిచి, తన మట్టుకు తాను మాత్రమే పని చేసికొనువాడుగా నుండదగదు.

దీనికి సమరయ మంచి ఉదాహరణ పసిబిడ్డలను కనిస తర్వాత ఆకలికి మాడి చచ్చునట్లు విడిచి వేయుదురని తలంచుటకు వీలు లేదు. సమరయలో, అపొస్తలులు వెంటనే వెళ్ళి, పనిని కొనసాగించి, దేవుని యేర్పాటు చొప్పున శక్తివంతమైన పరిచర్య పద్ధతి ప్రకారము ఒక సంఘమును నెలకొల్పియున్నారని చూస్తున్నాము.

సమరయ సంఘము, సంఘము పెరుగుటకై దేవుడేర్పరచిన మాదిరి.

* అక్కడ సమాధానమున్నది.

* సంఘము క్షేమాభివృద్ధి నొందినది
* పరిశుద్ధాత్మ ఆదరణ కలిగినది
* అది విస్తరించినది
* దేవుని యందు భయభక్తులు గలిగి ఆయనతో సన్నిహిత సంబంధము కలిగి యున్నది.

అపొస్తలులు ప్రవక్తలు అను పునాదిమీద దేవుని ఏర్పాటు చొప్పన ఆయన ఉద్దేశ ప్రకారముగా కట్టబడిన సంఘము ఇది.

### సువార్తికుని లక్షణములు

సువార్తికుని పరిచర్యలో ఉండవలసిన అనేక లక్షణములను ఈ భాగములో ఫిలిప్పు నుండి తెలిసికొను చున్నాము.

### తనకుగల హద్దులను గుర్తించెను

ఫిలిప్పు తన పరిచర్య యొక్క హద్దును గుర్తించినవాడు సమస్తము తానే చేయవలెనని ఎంచుకొనలేదు.

### ఇతరులతో కలిసి పనిచేయును

ఇతరుల పరిచర్యలతో కలసి పని చేయుటకు ఫిలిప్పు యిష్టపడిన వాడుగా నుండెను.

### నాయకులకు సన్నిహితుడుగా నుండును

అతడు తానున్న సంఘములోని ఆత్మీయనాయకులతో దగ్గర సంబంధము కలిగి యుండి, తనకు సహాయము కావలసివచ్చినప్పుడు స్థానిక సంఘనాయకులపై ఆధారపడును.

### ఇతర పరిచర్యల నాహ్వానించును

నూతన విశ్వాసులు గుంపును అతడు సహాయకులు లేకుండ విడువడు వారికి విశ్వాసమునందు ఎదిగి, స్థిరులగునట్లు, వారికి అపొస్తలులు, ప్రవక్తలు, ఉపదేశకులు, కాపరుల యొక్క పరిచర్య కూడ అవశ్యకమని గుర్తించును.

### దేవుని నడిపింపును పొందును

దేవుని యొద్ద నుండి స్పష్టమైన నడిపింపు రాకుండ అతడు విడిచి వెళ్ళడు.

అపొ. కార్య. 8 : 26

"ప్రభువు దూత నీవు లేచి దక్షిణముగా వెళ్ళి యెరూషలేము నుండి గాజాకు పోవు అరణ్య మార్గమున కలిసి కొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్ళెను.

## సువార్తికుడు - వ్యక్తిగత సువార్త

### నేర్పరియైన ఆత్మల సంపాదకుడు

తన పరిచర్యయందు మితముగా నుండి సువార్తికుడు, సాముహిక సౌవార్తీకరణమునందు చూపించిన శ్రద్ధను,

నేర్పును, వ్యక్తిగతమైన సువార్త యందు కూడ చూపును, సువార్తికుడు నిపుణుడైన ఆత్మల సంపాదకుడైయుండును. అతడెల్లప్పుడు క్రీస్తుకై సాక్షిగా ఉండుట కొరకు తరుణములు వెదకుచుండును.

### దేవుని నడిపింపుకు లోబడును

ఫిలిప్పు అరణ్యములో ఒకనికి సాక్ష్యమిచ్చుటకై సమరయలోని ఉత్సాహాన్ని ఘనతను విడిచిపెట్టుకొన్నాడు. ఇది నిజముగా విధేయత కొక పరీక్ష ఫిలిప్పు దేవునికి లొబడ్డాడు. ఐతియెపీయుల ధనాగార మంతటి మీదనున్న ఒక ముఖ్య ఉద్యోగిని యేసు నొద్దకు నడిపంచే తరుణాన్ని పొందాడు.

అపొ. కార్య. 8 : 26-29

"ప్రభువు దూత – నీవు లేచి దక్షిణముగా యెరూషలేము నుండి గాజాకు పోవు అరణ్య మార్గమున కలిసి కొమ్మని ఫిలిప్పుతో చెప్పగా అతడు లేచి వెళ్ళెను. అప్పుడు ఐతియోపీయుల రాణియైన కందాకే క్రింద మంత్రియై ఆమె యొక్క ధనాగారమంతటి మీద నున్న ఐతియోపీయుడైన నపుంసకుడు అరాధించుటకు యెరూషలేమునకు వచ్చియుండెను. అతడు తిరిగి వెళ్ళుచు తన రథము మీద కూర్చుండి ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువు చుండెను. అప్పుడు ఆత్మ ఫిలిప్పుతో – నీవు ఆ రథము దగ్గరకు పోయి దానిని కలసికొనుమని చెప్పెను."

### ప్రకటించుటకు త్వరపడును

ఫిలిప్పు దగ్గరకు పరుగెత్తు కొనిపోయి అతడు ప్రవక్తయైన యెషయా గ్రంథము చదువుచుండగా విని, నీవు చదువునది గ్రహించు చున్నావా? అని అడుగగా, అతడు ఎవడైనను నాకు త్రోవచూపకుంటే ఏలాగు గ్రహింప గలనని చెప్పి, రథమెక్కి తనతో కూర్చుండమని ఫిలిప్పును వేడుకొనెను. అతడు లేఖనమందు చదువుచున్న భాగ మేదనగా...

"ఆయన గొఱ్ఱెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించు వాని యెదుట గొఱ్ఱెపిల్ల ఏలాగు మౌనముగా ఉండునో, అలాగే ఆయన నోరు తెరువకుండెను. ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయ విమర్శ దొరకకపోయెను. ఆయన సంతానము ఎవరు వివరింతురు. ఆయన జీవము భూమి మీద నుండి తీసివేయబడినది.

అప్పుడు నపుంసకుడు – ప్రవక్త యెవని గూర్చి యీలాగు చెప్పుచున్నాడు? తన్ను గూర్చియా? వేరొకని గూర్చియా? దయచేసి నాకు తెలుపుమని ఫిలిప్పునడిగెను. అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను.

### నూతన విశ్వాసులకు బాప్తిస్మ మిచ్చును

వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుసంకుడు – ఇదిగో నీళ్ళు నాకు బాప్తీస్మమిచ్చుటకు ఆటకంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి అంతట ఫిలిప్పు అతనికి బాప్తీసమిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. అతడు ఫిలిప్పును మరి యెన్నడు చూడలేదు. అయితే ఫిలిప్పు ఆజోతులో కనబడెను అక్కడ నుండి కైసరయకు వచ్చువరకు అతడు పట్టణములన్నిటిలో సంచరించుచు సువార్త ప్రకటించుచు వచ్చెను."

పరిశుద్ధాత్మ నడిపింపు నెల్లప్పుడు సువార్తికుడు గ్రహించవలసి యుండును. ఫిలిప్పు సమరయకు నడిపించబడినాడు. ఆ పట్టణము కోతకు సిద్ధముగా ఉన్నది తరువాత ఫిలిప్పు ఐతియోపీయుడైన నపుంసకుని యొద్దకు నడిపింపబడెను ఈ మనుష్యుడిదివరకే దేవుని వెదకుచున్నాడు. సువార్తికుడు పరిశుద్ధాత్మ నడిపింపును, సమయమును గుర్తింపగలిగి యున్నచో అతడు తన పరిచర్య యందు మరింత ఫలవంతముగా నుండగలదు.

### ఒక ఉదాహరణ

సర్వ సృష్టికి సువార్త ప్రకటించుడనెడి గొప్ప ఆజ్ఞను గూర్చి చదివినప్పుడు విశ్వాసులు, అది తమ శక్తికి మించినదని చాలాసార్లు అనుకొంటారు.

చాలా మంది సమరయలో ఫిలిప్పు బోధించినట్లు తాము బోధించలేమునుకొంటారు. అయితే ఫిలిప్పు రథ మెక్కినప్పుడు నపుంసకునితో పాటు కూర్చుండెనని చూస్తున్నాము కింగ్ జేమ్సు ప్రతితో అతనికి ప్రకటించెను అని వ్రాయబడింది.

అపొ. కార్య. 8 : 35

"అందుకు ఫిలిప్పు నోరు తెరచి, ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను"

ప్రకటించుట అనగా చెప్పుట లేదా, తనకు తెలిసిన దానిని పంచుకొనుట ఫిలిప్పు ఆ మనుష్యునితో కూర్చున్నప్పుడు అతనికి సాక్ష్యమిచ్చాడు. ఆట్లు చేయుట ద్వారా, యేసు అప్పగించిన గొప్ప అజ్ఞను నెరవేర్చాడు. సర్వసృష్టికి సువార్త ప్రకటించుట అనే పనిలో కొంత భాగాన్ని నెరవేర్చాడు.

### వాక్య జ్ఞానము

దైవ వాక్యాన్ని గురించిన సంపూర్ణ జ్ఞానం సువార్తికునికి ఉండాలి ఫిలిప్పుకు ఆ జ్ఞానమున్నది. గాబట్టి ఆ మనష్యుడు చదువుచున్న చోట నుండి మొదలు పెట్టి, సువార్తను ప్రకటించగలిగాడు.

### పరిచర్య యందు సమస్థితి (Balance)

ఫిలిప్పు తన పరిచర్య యంతటిలో సమస్థితిని కలిగి యున్నాడని చెప్పవచ్చు. అతడు దేవుని వాక్యముతోను, ఆత్మతోను నిండుకొనిన వ్యక్తి.

సువార్తికుడుగా ఫిలిప్పు తాను వెళ్ళిన ప్రతిచోట యేసును గూర్చి ప్రకటించెను.

అపొ. కార్య. 8 : 40

"అయితే ఫిలిప్పు ఆజోతులో కనబడెను. అక్కడనుండి కైసరయకు వచ్చువరకు అతడు పట్టణములన్నిటిలో సంచరించుచు సువార్త ప్రకటించుచు వచ్చెను."

## క్రీస్తు శరీరమునకు పరిచర్య

### సిద్ధపర్చుటకు

సాధారణంగా మనము సువార్తికుడంటే పెద్ద సువార్త కూటాలను జరిగించే వాడని తలంచుతాము. అతని ప్రయాణాలు ముఖ్యమైనవిగా సువార్త సేవలో యెంచబడ్డాయి. అయితే – ఎఫెసి 4 వ అధ్యాయము ప్రకారము, సువార్తికుని మొదటి పని – పరిచర్యా ధర్మము జరిగించుటకై పరిశుద్ధులను సిద్ధపరచుట కొరకని చెప్పబడినది."

ఎఫెసి 4 : 13

"పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపొస్తలులను గాను, కొందరిని ప్రవక్తలను గాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను."

### శిక్షణనిచ్చుటకు

అపొస్తలుడు, ప్రవక్త, కాపరి, ఉపదేశకుని వలెనే సువార్తికుడు కూడా, యేసు చేసిన కార్యములు చేయుటకు ప్రజలకు శిక్షణ నియ్యవలసియున్నాడు. అది వారి మొదటి కర్తవ్యము.

సువార్తికుడుగా యేసు ప్రభువు చేసిన కార్యములను మనము చూచి యున్నాము.

"యేసు ప్రభువు – నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటి కంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని చెప్పినప్పుడు ఆయన విశ్వాసులందరిని గూర్చి చెప్పియున్నాడు.

## పరిచర్యా ధర్మములు

### * సువార్తను ప్రకటించుట * దయ్యములను వెళ్ళగొట్టుట

విశ్వాసులందరు యేసు ప్రభువు చేసిన కార్యములు చేయుటకు శిక్షణ పొందవలసి యున్నారు. వీనిలో సువార్త ప్రకటించుట, దయ్యములను వెళ్ళగొట్టుట, రోగులను స్వస్థపర్చుటకూడా నున్నవి.

### * రోగులను స్వస్థపరచుట

పరిచర్య ధర్మమును తానుచేయుట సువార్తికుని మొదటి పని కాదు. పరిచర్యా ధర్మము జరిగించునట్లు పరిశుద్ధులకు శిక్షణ నిచ్చుట అతని మొదటి కర్తవ్యము

"పరిశుద్ధులు సంపూర్ణులగుటకును, పరిచర్యా ధర్మము జరుగుటకును, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును" అని కింగ్ జేమ్స్ ప్రతితో ఉన్నది.

### డ్రిల్లు చేయించు సైనికులు

ఐదు విధములైన పరిచర్యలలో ఉన్నవారు, దేవుని సైన్యములో డ్రిల్లు నేర్పు సైనికుల వంటివారు. డ్రిల్లు నేర్పించే వారు, యుద్ధము చేయుట నేర్చిన నిపుణులైనప్పటికి, వారు యుద్ధభూమికి వెళ్ళి జయించి వచ్చే వారు కారు. సైనికులను బలమైన యోధులుగా తయారు చేసే శిక్షణ యివ్వడం వారి పని. సైనికులందరూ కలసి బలమైన సైన్యంగా యేర్పడి యుద్ధభూమిలో పోరాడి గెలిచి రావడం వారి పని.

### ప్రతి విశ్వాసి

* ప్రతి విశ్వాసి పరిచర్యా ధర్మము జరిగించవలసి యున్నాడు
* ప్రతి విశ్వాసి క్రీస్తుకు సాక్షిగా నిలబడవలసి యున్నాడు.
* ప్రతి విశ్వాసి సువార్త ప్రకటించవలసి యున్నాడు
* ప్రతి విశ్వాసి యేసు చేసిన కార్యములను అదే విదముగా చేయవలసి యున్నాడు
* ప్రతి విశ్వాసి దయ్యములను వెళ్ళగొట్టి రోగులను స్వస్థపరచ వలసి యున్నాడు

"నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును" అని ప్రభువు చెప్పినప్పుడు ఆయన ఐదు విదాలైన పరిచర్యలలో నున్నవారిని గురించి మాత్రమే కాక, విశ్వాసులందరిని ఉద్దేశించి చెప్పియున్నాడు.

మార్కు 16 : 17

"నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును. ఏవనగా నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు, క్రొత్త భాషలు మాటలాడుదురు. పాములను ఎత్తి పట్టుకొందురు, మరణకరమైన దేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను."

* విశ్వాసులందరూ సువార్త "ప్రకటించా"లంటే
* వివ్వాసులందరూ దయ్యములను వెళ్ళగొట్టాలంటే

* విశ్వాసు లందరూ రోగులపై తమ చేతులుంచాలంటే అప్పుడు విశ్వాసులందరూ తర్ఫీతు పొందాలి.
* ఎట్లు ప్రకటించాలో
* ఎట్లు విడిపించారో
* ఎట్లు రోగులను స్వస్థపర్చాలో అని శిక్షణ పొందాలి

విశ్వాసులందరూ అద్భుత కార్యములతో కూడిన ప్రకటనలో శిక్షణ పొందినప్పుడు, విశ్వాసులందరూ క్రీస్తు కొరకు అద్భుతాలు చేసే సువార్తికులైనప్పుడు, ప్రవచనమంతా క్రీస్తుకు స్వాధీనము చేయబడుతుంది.

### విశ్వాసులను కదలించు

ప్రపంచమంతటికి సువార్తను అందించడానికి, సువార్తికులుగా పిలువబడిన వారి మీద మాత్రమే మనము ఆధారపడగూడదు మనము ప్రతి విశ్వాసినీ సువార్తకై తర్ఫీదు నిచ్చి పంపవలసి యున్నాము. ఈ తర్ఫీతు నిచ్చేపని సువార్తికులది, సువార్తకులు విశ్వాసులను, శక్తివంతము, ఫలవంతము ఆయన అద్భుత కార్యాల సువార్తకై తర్ఫీదు చేయవలసియునారు. సువార్తికులు సువార్త దళాలనుతయారుచేసి, నశించుచున్న వారి యొద్దకు పంపి సువార్త నందింపజేయవలసి యున్నారు.

యేసు ప్రభువు పరిచర్యలోకూడా, ఆయన సువార్త ప్రకటించుచు, రోగులను బాగుచేయుచు, మృతులనులేపుచు, దయ్యములను వెళ్ళగొట్టుచు ఉన్నప్పుడు – తన కార్యములను జరిగించునట్లు మరికొందరికి తర్ఫీదును కూడా యిచ్చియున్నాడు. వారి జీవితాల్లో ప్రవేశించి ఆయన ఒక్కడు అనేకులుగా వెలసెను.

### హెచ్చింపు దీన రహస్యము

ఫలవంతమైన సువార్తికుడుగా ఉండాలంటే కూడిక చాలదు. హెచ్చింపు కావాలి "పెద్ద పరిచర్యను" తయారు చెయ్యడం కాదు గాని, ఒక్కరు అనేకులుగా మారాలి.

2 తిమోతి 2 : 2

"నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము.

## ప్రశ్నలకు – జవాబులు వ్రాయుము:

1. సువార్తికుడైన ఫిలిప్పుతో తక్కిన విశ్వాసులతో సంబంధం గల మూడు లక్షణాలను వర్ణించుము.

2. క్రీస్తు శరీరముతో సంబంధించిన సువార్తికుని ప్రయోజనమేమి?

3. అద్భుతములు చేయు సువార్త యెట్టిది? వాక్యములో నుండి కొన్ని ఉదాహరణలిండు.

## పాఠము - 9

# కాపరి పరిచర్య

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగానునియమించెను."

## ఉపోద్ఘాతము

ఈనాడు సంఘంలో స్పష్టంగా కనిపించే పరిచర్యా వరము కాపరి, అయితే నూతన నిబంధన సంఘ ప్రారంభ దినాల్లో అవిధంగా లేదు. కాపరి అనే పదము బైబిల్లో ఒక్కమారే వాడబడింది (ఎఫెసి 4 : 13)

### సాంప్రదాయిక దృష్టి

ఈ పరిచర్యావరమును మనము గ్రహించినందుచేత ఒక అసాధ్యమైన భారము కాపరిపై మోపబడింది. స్థానికమైన అనేక సమాజాల్లో అన్ని పనులకు కాపరియే బాధ్యతను, ఆత్మల రక్షణ, మందను కాయుట, ఆర్థిక వ్యవహారములను చూచుకొనుట, ఉపదేశించుట, సువార్త ప్రకటించుట మొదలైన సమస్త కార్యాలూ కాపరియే చక్కపెట్టుకొనవలసివస్తున్నది. ఈ స్థితిలో ఒంటరిగా ఎవరు నిలిచినాసరే నష్టపడక తప్పదు. వేలాదిమంది కాపరులు నైతికంగా, ఆత్మీయంగా, శారీరకంగా గానీ, లేక మానసికంగా తలంపుల్లో గానీ కూలిపోయిన వారున్నారు. అనేకులు ముఖస్తుతుల మూలంగా జీవపు డంబానికి ఎఱయైపోయారు. కొందరు ధనమోసానికి దాసులై దేవుడు పెట్టిన హద్దులు పరిమితులు లేనందుచేత ఆర్తిక పరిస్తితులను దుర్వినియోగపర్చారు.

### బైబిలు దృష్టి

స్థానిక సంఘంలో ఈ ఐదు విధాలైన పరిచర్యాధర్మములు కూడుకొని ఒక దళముగా పనిచేయ వలసియున్నవి. ప్రతి పరిచర్య తనపనిని చేయవలెను. క్రొత్త నిబంధన సంఘంలో మన పద్ధతి ప్రకారం ఒకరి నాయకత్వముగాక, అనేక మంది పెద్దల నాయకత్వమున్నట్లు మనము చూచుచున్నాము. సంఘములో ఐదు విధాలైన పరిచర్యా దళము ప్రభువైన క్రీస్తు ద్వారా అనుగ్రహించబడింది.

పరిశుద్ధులగుటకును, పరిచర్యా ధర్మము జరుగుటకును

క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును

విశ్వాస విషయములోను, దేవుని కుమారునిగూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొందుటకు

క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగుటకు

కాపరి యొక్క పరిచర్యావరము సాధారణముగా ఒకే స్థానిక సంఘములో పనిచేసేది. ఇతర పరిచర్యావరాలు ఒకస్థానిక సంఘములో పనిచేసినప్పటికి ఇతర విశ్వాసులను బలపర్చడానికి, ఇతర సంఘాలను స్థాపించడానికి బయటికి పంపబడుతూ ఉండవచ్చు.

### పాస్తరు నిర్వచనము కాపరి

ఎఫెసి 4 : 11 లో చెప్పబవిన పాస్టర్ పదానికి గ్రీకు భాషలో "పోయ్‌మెన్" అని చెప్పబడింది. అనగా గొఱ్ఱెలను

కాచ కాపరి లేక, మందను కాపాడువాడు అని అర్థము.

ఐదు విధాలైన పరిచర్యా వరముల పట్టిక యివ్వబడిన ఎఫెసి 4వ అధ్యాయంలో (పాస్టరు) కాపరి అనే పదం వాడబడింది. గనుక మనం తరచుగా (పాస్టరు) కాపరి అని వాడతున్నాము. అయితే లేఖనాను సారంగా ఉండాలన్ని "పోయ్‌మెన్" అర్థం సరిగా చెప్పాలన్నా గొఱ్ఱెల కాపరి అనడం (షెపర్డ్) సరియైన బైబిల్ పద్ధతి.

కొంతమందికి (షెపర్డ్) గొఱ్ఱెల కాపరి అనడం సరిగా అనిపించలేదు కొన్ని సంవత్సరాల క్రితం వారికి కలిగిన అనుభవం మూలంగా ఈ అయిష్టం కలిగింది ఆత్మీయోద్యమంలోని ఒక గుంపువారు గొఱ్ఱెల కాపరి (షెపర్డ్) పదాన్ని వాడారు, వారిని కొందరు షెపర్డింగ్ ఉద్యమం అని పిలిచారు అయినాసరే, మనం క్రియ చెయ్యాలే గాని, ప్రతి క్రియ చెయ్యగూడదుగదా. దేవుడు ఈ దినాల్లో నూతన నిబంధన సత్యాలను తిరిగి తన సంఘంలో నెలకొల్పుచున్నాడు గనుక, దైవవాక్యము ప్రకటించిన విధంగా మనము క్రియ చేయవలసియున్నాము.

ఈ రెండు పదాలు (పాస్టరు, షెపర్డ్) లేఖనానుసారమైనవి గాబట్టి మేము ఈ పుస్తకంలో రెండింటినే వాడ ి యున్నాము.

## పాస్టరు - ఉపదేశకుడు

కాపరి బోధకులిద్దరూ వేరుకాదు. పరిచర్యా వరాలు నాలుగే ఉన్నాయి అనేవారు కొందరున్నారు. దీనికి కారణమేమంటే ఎఫెసి 4 : 13లో "ఆయన కొందరిని అపొస్తులులనుగాను కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, అని వేర్వేరుగా చెప్పిన తరువాత కాపరులు ఉపదేశకులని కలిపి చెప్పబడింది – "కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను."

కాపరిపరిచర్య ఎక్కువ భాగం ఉపదేవకుని పరిచర్యగాబట్టి ఈ వాక్యానానికి ఎక్కువ ఆదరణ లభించింది.

పాస్టరుగా బాగా పని చేయగలిగి, కాపరి హృదయాన్ని కలిగియుండి కూడా ఉపదేశించుట చేతగాని వారున్నారు. అలాగే ఉపదేశించుటలో గొప్ప నిపుణులై, వాక్య బోధవరమును గలిగిన వారు, కాపరి హృదయము లేనివారు, తాము ఉపదేశించే ప్రజలలో కాపరివలె సంబంధాన్ని పెంచుకోలేనివారుకూడా ఉన్నారు.

ఈ వాక్యాన్ని గూర్చిన భేదాభిప్రాయాలేవి లేకుండా, ఐదు విధాలైన ప్రత్యేక పరిచర్యావరములుగా ఈ గ్రంథంలో నేర్చుకొంటున్నాము.

## అనేకులైన నాయకులు

ఐదు విదాలైన పరిచర్యల కొరకై పిలువబడి పనిచేసే వారందరూ కొన్ని శక్తి సామర్థ్యాలను, మరి కొన్ని హద్దులనూ కలిగియున్నారు. అందువలన ప్రతి స్తానిక సంఘములోనూ నాయకులు అనేకులు ఉండుట అవసరమైనది. విశ్వాసులందరూ "క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత పొందునట్లు "పరిచర్యా వరములన్నియు ఏకముగా కూడి, సంఘమంతటిని సిద్ధపర్చుచు, క్షేమాభివృద్ధిని సంపూర్ణతను కలిగించుటకు పరిచర్య చేయవలెను.

యేసు ప్రభువు సంఘములో వివిధములైన పరిచర్యలను ఉద్దేశపూర్వకముగానూ, గొప్ప శ్రద్ధతోను ఏర్పాటు చేసియున్నాడు. ఆయన తన ప్రజలలోని వివిధములైన అవసరతలను గుర్తించి, ప్రతి స్థానిక సంఘములోను పరిచర్య వరములన్నియు పని చేయుట ద్వారా వారి అవసరతలన్నియు తీర్చబడవలెనని ఉద్దేశించియున్నాడు.

ఒక్కొక్క స్థానిక సంఘములో ప్రతి పరిచర్యావరము ఒక క్రమ పద్ధతిలో పని చేయకపోయినట్లయితే, ఆ విశ్వాసుల సంఘము తమ క్రైస్తవ జీవితములోను, క్రైస్తవ సేవలోను సంపూర్ణతలోని కెదుగుట అసాధ్యము.

## కాపరుల అధ్యక్షులు

అపొ. కార్య. 20 : 23

"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేని యందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి."

### గొఱ్ఱెలను మేపుము

అధ్యక్షుడు తను మాటకు గ్రీకు భాషలో – "ఎపిస్కోపస్" అని చెప్పబడినది. దానిని "బిషప్" అని కూడా తర్జుమా చేసారు. అనగా మందను మేపువాడు అని అర్థము. అది కాపరిని లేక పాస్టరును చెప్పుచున్నది. బైబిలు ప్రకారం బిషప్ లేక అధ్యక్షుడు అనేది స్థానిక సంగములో ఒక పనిని చెప్పుచున్నదేగాని, అపొస్తలుని వలె కొన్ని స్థానిక సంఘములపై అధికారాన్ని చెప్పడం లేదు.

### సాంప్రదాయిక దృష్టి

ప్రసంగీకుల అధికారాల్లో ఒక భాగంగా బిషప్పు లేక అధ్యక్షుడు అనే పదవి వచ్చిందే కాని, అది నూతన నిబంధన ప్రకటన లేక పద్ధతినిబట్టి వచ్చిందికాదు స్వతంత్రమైన స్థానిక సంఘం కొరకు దేవుడేర్పరచిన ప్రణాళికను, ప్రయోజనాన్ని, ఇంకా మెరుగుపర్చాలని మానవులు సంవత్సరాల కొలది చేసిన ప్రయత్నాలకు ఫలితంగా ఏర్పడింది. దేవుడు తనకు అపొస్తలులుగాను, ప్రవక్తలుగాను నియమించుకొన్న వారి స్థానాన్ని బిషప్పులు ఆక్రమించగూడదు.

కాబట్టి షెపర్డ్ మందకు అధ్యక్షుడు ఒక కాపరి కొండ ప్రక్కను కూర్చుండి, తన కప్పగించబడిన మందను శ్రద్ధగా కావలి కాయు దృశ్యాన్ని ఇది జ్ఞాపకం చేస్తుంది.

పాస్టరు, కాపరి బిషప్పు మొదలైన పదాలన్నీ స్థానిక సంఘంలోఒకే పరిచర్యావరాన్ని తెలియజేస్తున్నవి.

ఈ పరిచర్యావరాన్ని కోరేవారు ఉన్నతమైన (దొడ్డ) పనిని కోరుతున్నారని పౌలు చెప్పాడు.

1 తిమోతి 3 : 1

"ఎవడైనను అధ్యక్ష పదవిని ఆశించిన యెడల అట్టివాడు దొడ్డ పనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మ దగినది.'
'

### అది చేసే పనియేగాని, బిరుదు కాదు

అధ్యక్షుడు, బిషప్పు, పాస్టరు, కాపరి అనే పేర్లు వారి పనిని చెప్పుచున్నది. అవి సన్మానముగా యివ్వబడిన బిరుదులు కావు మిగిలిన నాలుగు పరిచర్యా ధర్మములు కూడా అలాటివే అపొస్తలుడు, ప్రవక్త, సువార్తికుడు, ఉపదేశకుడు వారు చేయు పనులు అవి బిరుదు నామములు కావు.

### విశ్వాసులు గొఱ్ఱెల వంటివారు

దేవుని ప్రజలను వర్ణించడానికి, "గొఱ్ఱెలు, మంద" అనేవి అంత ఘనమైన పదాలు కావు.

అయినప్పటికీ, మన అనుదిన జీవితంలో దేవుని నడిపింపు, పోషణ, కాపుదలలపై సంపూర్ణంగా అధారపడే స్థితిని ఈ మాటలు చక్కగా తెలియజేస్తున్నావి.

### ప్రత్యేక మైన శ్రద్ధ అవసరం

గొఱ్ఱెలకు ప్రత్యేకమైన శ్రద్ధ అవసరం దేవుని దృష్టిలో యితరులపై ఎక్కువ ఆధారపడే ప్రాణులు అవే అవితమంతట తాముగా జీవించలేనివి.

ఆదికాండము 4 : 2

"తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను. హేబెలు గొఱ్ఱెల కాపరి, కయీను భూమిని సేద్య పరచువాడు."

ఆదికాలం నుండీ, గొఱ్ఱెలకు ఒక కాపరి అవసరమయ్యాడు.

**మేపబడవలెను**

గొఱ్ఱెల వెంట ఉండి వాటిని మేపాలి.

1 సమూయేలు 17 : 15, 20

"దావీదు బెత్లేహేములో తన తండ్రి గొఱ్ఱెలను మేపుచు సౌలు నొద్దకు తిరిగిపోవుచు వచ్చుచుండెను....

దావీదు ఉదయమున లేచి, ఒక కాపరికి గొఱ్ఱెలను అప్పగించి, ఆ వస్తువులను తీసికొని యెష్షయి తనకిచ్చిన ఆజ్ఞ చొప్పున ప్రయాణమై పోయెను."

దావీదు గొఱ్ఱెలను ఒంటరిగా విడువలేదు. ఇతర జంతువుల వలె గొఱ్ఱెలు తమ మేతను, నీటిని వెదకుకోలేవు గొఱ్ఱెలు తాము పోయేదారిని కూడా గుర్తించలేవు.

**సులభంగా తప్పిపోవును**

గొఱ్ఱెలు తేలికగా దారి తప్పుతాయి. వాటిని తిరుగులాడే స్వభావమున్నది.

యిర్మియా 50 : 6

"నా జనులు త్రోవ తప్పిన గొఱ్ఱెలుగా ఉన్నారు. వారి కాపరులు కొండలమీదికి వారిని తోలుకొనిపోయి వారిని త్రోవ తప్పించిరి. జనులు కొండ కొండకు వెళ్ళుచు తాము దిగవలసిన చోటు మరచిపోయిరి.

యెహెజ్కేలు 34 : 12

"తమ గొఱ్ఱెలు చెదరిపోయినప్పుడు కాపరులు వాటిని వెదకునట్లు నేను నా గొఱ్ఱెలను వెదకి, చీకటి గల మబ్బుదినమందు ఎక్కడెక్కడికి అవి చెదరిపోయెనో, అక్కడి నుండి నేను వాటిని తప్పించి."

యెషయా 53 : 6

"మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడు తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను."

**రక్షణ కావాలి**

గొఱ్ఱెలు నిస్సహాయంగా ఉండేవి. అవి తేలికగా గాయపర్చబడేవి. స్వరక్షణ చేసికొవడానికి సాధనంగా గొళ్ళుగాని, పటిష్టమైన కోరలు గాని, వేగంగా పరుగెత్తే శక్తిగానీ వాటికి లేవు. ప్రతి విదమైన క్రూర జంతువుకూ అవి ఎరగా దొరికేవి.

మత్తయి 10 : 6

"ఇదిగో తోడేళ్ళ మధ్యకు గొఱ్ఱెలను పంపినట్లు నేను మిమ్మును పంపుచున్నాను. గనుక పాములవలె వివేకులను, పావురమువలె నిష్కపటులునై యుండుడి."

గొఱ్ఱెలన్నీ మందగా కూర్చబడినప్పుడే వాటికి క్షేమం దొరికేది. రాత్రివేళ వాటిని కాపాడతానికి గొఱ్ఱెల దొడ్డియు, గొఱ్ఱెల కాపరియు అవసరము.

### విలువైనవి

ఇన్ని బలహీనతలున్నప్పటికీ, అవి చాలా విలువైన ఆస్తిగా ఎంచబడుచున్నవి. ఆహారమునకు మాంసమూ వస్త్రములకు ఉన్నినీ అవి యిచ్చును. వాటికి వెంబడించే గుణమున్నది. కాపరి స్వరము విని, అవన్నీ కలసి వెంబడిస్తాయి.

యోహాను 10 : 3, 4

“అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును, గొర్రెలు అతని స్వరము వినును. తన స్వంత గొర్రెలకు పేరు పెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపించును, మరియు అతడు తన స్వంత గొర్రెలన్నిటిని వెలుపలికి నడిపించునప్పుడెల్ల వాటికి ముందుగా నడుచును. గొర్రెలు అతని స్వరమెరుగును గనుక అవి అతనిని వెంబడించును.”

### జీవించియుండుటకు కాపరి కావాలి

తన ప్రజలు నిస్సందేహమైన గుణగణాలను ప్రత్యక్షపర్చాలని దేవుడు కొరుచున్నాడు. అయినప్పటికి వారిని మేపుచు, కాపాడుచు, శ్రద్ధతో చూచుకొనునట్టి కాపరులు లేకుండా తన ప్రజలు జీవించలేరని ఆయన ఎరుగును.

## మన కాపరియైన యేసు

యేసు ప్రభువు పరిచర్యా కాలంలోనూ, ఆది సంఘం స్థాపించబడే దినాల్లోనూ కాపరి అనే మాట చాలా విపులమైన అర్థాన్ని తెలిపింది. ఆనాటి ప్రజలు దైనందిన జీవితంలోనూ, ఆర్థిక పరిస్థితుల్లోనూ కాపరి, గొర్రెలు చాలా ముఖ్యపాత్ర ధరించారు ఎటు చూచినా కాపరులే ఉండేవారు. అయితే కాపరి ఉద్యోగం ఘనమైనదీ, గౌరవప్రద మైనది మాత్రం కాదు.

యోహాను 10 : 1 – 3లో యేసు ప్రభువు కాపరిని సంపూర్తిగా వర్ణించాడు.

యోహాను 10 : 1 – 3

“గొర్రెల దొడ్డిలో ద్వారమును ప్రవేశింపక వేరొక మార్గమున ఎక్కువాడు, దొంగయు, దోచుకొనువాడునై యున్నాడు. ద్వారమున ప్రవేశించువాడు గొర్రెల కాపరి. అతనికి ద్వారపాలకుడు తలుపు తీయును. గొర్రెలు అతని స్వరము వినును అతడు తన సొంత గొర్రెలకు పేరుపెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపించును.”

చుట్టూ గోడ కలిగిన ఖాళీస్థలం గొర్రెల దొడ్డి దీనిని లోపలికి గొర్రెలు పోతూ వస్తూ ఉంటాయి. అప్పుడప్పుడూ చాలా మందలు దొడ్డిలో కూర్చబడతాయి. కాబట్టి రాత్రివేళ కావలి కాయుటకు అనేకమంది కాపరులుంటారు. ఆ విధంగా వారికి విశ్రాంతి కూడా దొరుకుతుంది.

### యేసే ద్వారము

కొన్ని గొర్రెల దొడ్లకు నిజంగా ద్వారముండదు (తలుపు) కాపరి సురక్షిత స్థలములోనికి గొర్రెలను తీసి కొని వెళ్ళిన తరువాత దారిగా ఉన్న ఖాళీ స్థలములో తాను పరుండి వాటికి కావలి కాయును.

నేనే ద్వారమునని యేసు పలికెను ఈ ద్వారము గుండా ప్రవేశించువాడు లేదా దేవుని ద్వారా పిలువబడిన వాడు గొర్రెలకు నిజమైన కాపరి.

### అతని స్వరము వినును

4,5 వచనములు “మరియు అతడు తన సొంత గొర్రెలన్నిటిని వెలుపలికి నడిపించునపుడెల్ల వాటికి ముందుగా

నడుచును. గొర్రెలు అతని స్వర మెరుగును గనుక, అవి అతనిని వెంబడించును. అన్యుల స్వరము అవి యెరుగవు గనుక అన్యుని యెంత మాత్రమును వెంబడింపక వాని యొద్దనుండి పారిపోవునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

యేసు ప్రభువు కాలంలో పెద్ద మందలకు ప్రధాన కాపరులు, మందలోని రకరకాల గొర్రెలకు సహాయ కాపరులు కూడా ఉండేవారు. ఉదయకాలం తన గొర్రెలను తీసికొనిపోయే మొదటి కాపరి వెంట అన్ని గొర్రెలూ వెళ్ళేవి కావు. అవి తమ కాపరి స్వరమెరుగును గనుక, అతడు వచ్చి పిలిచేవరకు అవి కనిపెట్టుకొని ఉండేవి.

యేసు ప్రభువు ఈ సాదృశ్య రూపముగా మాట్లాడినప్పుడు ఆయన ఏమి చెప్పుచుండోనో వారు గ్రహించ లేదు.

వచనం 6 - 10

"ఈ సాదృశ్యము వారితో చెప్పెను గాని ఆయన తమతో చెప్పిన సంగతులెట్టివో వారు గ్రహించుకొన లేదు.

యేసు మరల వారితో ఇట్లనెను. గొర్రెలు పోవు ద్వారమును నేను నాకు ముందు వచ్చిన వారందరు దొంగలను దోచుకొనువారునై యున్నారు. గొర్రెలు వారి స్వరము వినలేదు నేనే ద్వారమును నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై లోపలికి పోవుచు, బయటికి వచ్చుచు మేత మేయుచు నుండును దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చునుగాని, మరి దేనికిని రాడు. గొర్రెలకు జీవము కలుగుటకును, అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

**మంచి కాపరి**

వచనము 11 - 14

"నేను గొర్రెలకు మంచి కాపరిని, మంచి కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము పెట్టును. జీతగాడు గొర్రెల కాపరికాడు గనుక, గొర్రెలు తనవి కానందున తోడేలు వచ్చుట చూచి , గొర్రెలను విడిచిపెట్టి పారిపోవును. తోడేలు ఆ గొర్రెలను పట్టి చెదరగొట్టును. జీతగాడు జీతగాడే గనుక గొర్రెలను గూర్చి లక్ష్యము చేయక పారిపోవును."

సొమ్ముకొరకు గొర్రెలను కావలికాయు జీతగానికి, గొర్రెలను కాపాడుటకై తన ప్రాణము పెట్టు నిజమైన కాపరికిని గల భేదమును యిక్కడ ప్రభువు చూపించెను

వచనం 15, 16

"నేను గొర్రెల మంచి కాపరిని, తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగురునో అలాగే నేను నా గొర్రెలను ఎరుగుదును. నా గొర్రెలు నన్ను ఎరుగును మరియు గొర్రెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను. ఈ దొడ్డిఇ కాని వేరే గొర్రెలను నాకు కలవు వాటిని కూడ నేను తోడుకొని రావలెను. అవి నా స్వరము వినును. అప్పుడు మంద ఒక్కటియు, గొర్రెల కాపరి ఒక్కడును అగును."

**గొప్ప కాపరి**

గొర్రెల గొప్ప కాపరి యేసే.

హెబ్రీ 13 : 20

"గొర్రెల గొప్ప కాపరియైన యేసు అనుమన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలో నుండి లేపిన సమాధాన కర్తయగు దేవుడు ... "

**ఆత్మలను కాయువాడు**

యేసు మన కాపరి మన ఆత్మలను కాయువాడు

1 పేతురు 2 : 25

"మీరు గొర్రెలవలె దారి తప్పిపోతిరి గాని, యిప్పుడు మీ ఆత్మల కాపరియు, అధ్యక్షుడునైన ఆయన వైపునకు మళ్ళియున్నారు."

**ప్రధాన కాపరి**

ప్రధాన కాపరి యేసు

1 పేతురు 5 : 4

"ప్రధానకాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు."

**జాలిగల కాపరి**

యేసు జనులపై జాలిపడెను. వారు కాపరి లేని గొర్రెలవలె విసిగి చెదరియున్నారని చెప్పెను. పాస్టరు వారిపై జాలిపడి వారికి కాపరిగా నుండవలెను.

మత్తయి 9 : 36

"ఆయన సమూహములను చూచి వారు కాపరి లేని గొర్రెలవలె విసికి చెదరియున్నందున వారిమీద కనికర పడి."

స్థానిక సంఘములో ఈనాడు కాపరులుగా (పాస్టర్లుగా) ఉండుటకై పిలువబడిన వారికందరికి నిజకాపరియైన యేసు ప్రభువు యొక్క పరిచర్య మాదిరిగా నుండవలెను.

## ప్రశ్నలు - జవాబులు

1. పాస్టరు , కాపరి , అధ్యక్షుడు, బిషప్ అను మాటలను వివరించుము.

2. విశ్వాసులలోని గొర్రెల లక్షణాలను వర్ణించి, మనకు నిజమైన కాపరియొక్క అవసరతను తెలియపర్చుము.

3. యేసు ప్రభువులోని ఏ గుణాలు, మన కాపరిగా ఆయనను బయలుపరచుచున్నవి?

## పాఠము - 10

# కాపరి లేక పాస్టరు పరిచర్య

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగానునియమించెను."

## కాపరి (పాస్టరు) యొక్క ప్రత్యేక గుణాలు

పెద్దల కుండవలసిన సాధారణ యోగ్యతలతోపాటు, కాపరులకు మరికొన్ని లక్షణాలు కలిగి, ఈ పరిచర్యా వరమునకు సహాయకరముగా ఉండే కొన్ని ప్రత్యేక నిలపుణతలను కూడా అలవరుకొనవలసి యున్నారు.

### గొర్రెలకు ముందుగా నడుచుట

ఒక కాపరి తన మందకు నాయకుడుగా ఉండి నడిపించవలెను.

యోహాను 10 : 4

"మరియు అతడు తన సొంత గొర్రెల నన్నిటిని వెలుపలికి నడిపించునప్పుడెల్ల వాటికి ముందుగా నడచును. గొర్రెలు అతని స్వరమెరుగును గనుక అవి అతనిని వెంబడించును."

ఒక స్థానిక సంఘములోని విశ్వాసులను నడిపంచవలసిన కాపరులు, ఆ విశ్వాసుల కంటె ముందుగా దేవుని మార్గములందు వారు నడిచినవారుగా ఉండవలెను. దైవ వాక్యములోని సత్యములను క్రియా పూర్వకముగ ఎరిగినవారై యుండి, ఆ సత్యములు తమ జీవితములలో పనిచేసిన అనుభవమును పొందినవారుగా కూడ ఉండవలెను.

నాయకుడుగా కాపరి, తన సంఘ విశ్వాసులు ప్రార్థన చేయవలెనని కోరినప్పుడు తాను కూడా ప్రార్థనాపరుడై యుండుట అవసరము తమ విశ్వాసులు దశమ భాగములు అర్పణముల విషయములో నమ్మకస్థులుగా ఉండవలెనని కోరినప్పుడు, తాము కూడా నమ్మకముగా యిచ్చువారై యుండవలెను. జనులు ఆత్మలను సంపాదించువారుగా నుండ వలెనని కోరినప్పుడు, తాము కూడా ఆత్మల సంపాధించువారుగా నుండవలెను. కాపరులు విశ్వాసులకు మాదిరిగా ఉండవలెను.

హెబ్రీ 13 : 7

"మీకు దేవుని వాక్యము బోధించి మీపైని నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకోనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి."

1 తిమోతి 4 : 12

"నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింప నియ్యకుముగాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరిగా నుండుము."

1 పేతురు 5 : 2 , 3

"బలిమి చేతకాక, దేవుని చిత్త ప్రకారము యిష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధ మనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడిన వారిపైన ప్రభువు లైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి."

1 కొరింథి 11 : 1

"నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి."

## మందను మేపవలెను

కాపరి తన మందను మేపువాడ గానుండవలెను

యిర్మియా 23 : 4

"నేను వాటి మీద కాపరులను నియమించెదను ఇక మీదట అవి భయపడకుండును, బెదరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను మీరు నా గొర్రెలను మేపెదరు." ఇదే యెహోవా వాక్కు.

యిర్మియా 3 : 15

"నా కిష్టమైన కాపరులను మీకు నియమింతును వారు జ్ఞానముతోను వివేకముతోను మిమ్మునేలుదురు."

అపొ. కార్య. 20 : 28

"దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి."

గొర్రెలు ఆహారముతో పోషించబడి ఎదుగవలెనంటే వాటికి దేవుని వాక్యములో నుండి ఆత్మీయమైన మంచి మితాహార పానీయములు అందీయవలెను.

## తమ్మును తాము పోషించుకొనవలెను

"కాపరులు దేవుని వాక్య ధ్యానములోను, ప్రార్థనలోను గడుపవలెను. కాపరులు గొర్రెలను మేపవలెనంటే ముందుగా తాము వాక్యహారమును భుజించుటలో కాలము గడుపవలెను.

అపొ. కార్య. 6 : 4

"అయితే మేము ప్రార్థన యందును వాక్య పరిచర్యయందును ఎడతెగక యుందుమని చెప్పిరి."

యిర్మియా 10 : 21

"కాపరులు పశుప్రాయులై యెహోవా యొద్ద, విచారణ చేయరు గనుక వారే వర్ధిల్లక యున్నారు. వారి మందలన్నియు చెదరిపోవుచున్నవి."

## సమీకృతాహారము

విశ్వాసులకు సమపాళ్ళలో ఆహారము దొరుకునట్లు కాపరులు చూచుకొనవలెను. అపొస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు ఉపదేశకులు మొదలగు పెద్దలందరి పరిచర్య విశ్వాసులకు ఎడతెగక దొరుకునట్లు చూచుకొనవలెను. దేవుడు ఈ దినాల్లో జరిగించే కార్యాలూ, ఈ దినాల్లో తెలియపర్చే మాటలూ అనే నూతనమన్నా మరి కాహారంగా దొరికేటట్లు చూచుకోవాలి.

యిర్మియా 15 : 16

"నీ మాటలు నాకు దొరకగా నేను వాటిన నిభుజించితిని, సైన్యముల కధిపతి యగు యెహోవా దేవా నీ పేరు నాకు పెట్టబడెను గనుక నీ మాటలు నాకు సంతోషమును, నా హృదయమునకు ఆనందమును కలుగజేయుచున్నవి."

ఎఫెసి 4 : 11

"మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది,

సంపూర్ణ పురుషుల మగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవార మగువరకు ఆయన ఈలాగు నియమించెను."

**నిపుణముగా మాటల నందించవలెను**

దైవ వాక్యమును మేపునప్పుడు కాపరులు నేర్పు కలిగి యుండవలెను మందలో చిన్నవి పెద్దవి అన్ని వయస్సులు గల గొర్రెలుండును గాబట్టి కాపరులు ఆత్మీయముగా అన్ని వయస్సులలో నున్నవారికి అర్థమగునట్లు సంగతులను విశదపర్చవలెను.

యోహాను 6 : 12

"నేను మీతో చెప్పవలసినవి అనేక సంగతులును కలవుగాని యిప్పుడు మీరు వాటిని సహించలేరు."

యెషయ 40 : 11

"గొర్రెల కాపరివలె ఆయన తన మందను మేపును తన బాహువుతో గొర్రె పిల్లలను కూర్చి రొమ్మున ఆనించుకొని మోయును. పాలిచ్చు వాటిని ఆయన మెల్లగా నడిపించును."

యెషయా 40 : 29

"సొమ్మసిల్లిన వారికి బలమిచ్చువాడు ఆయనే శక్తి హీనులకు బలాభివృద్ధి కలుగజేయువాడు ఆయనే."

**వ్యక్తిగత సంబంధము కలిగియుండును**

కాపరికి తన గొర్రెలతో వ్యక్తిగతమైన సంబందముండవలెను

యోహాను 10 : 27

"నా గొర్రెలు నా స్వరము వినును నేను వాటి నెరుగుదును అవి నన్ను వెంబడించును."

యోహాను 10 : 3

"అతనికి ద్వారపాలకుడు తలుపుతీయును గొర్రెలు అతని స్వరము వినును అతడు తన సొంత గొర్రెలను పేరుపెట్టి పిలిచి వాటిని వెలుపలికి నడిపించును."

స్థానిక సంఘములో పెద్దలుగా ఉండు కాపరులు అనేకులుండుట అవసరము అప్పుడు ప్రతి గొర్రె పేరు ఎరుగుటకును ప్రతి గొర్రెకు కాపరితో సంబంధముండుటకును వీలగును కాపరులు విశ్వాసులకు దూరముగా ఉండక, ప్రతివారి నెరుగుటకును, ప్రతి వారితో సంబంధము కలిగియుండుటకును కొంత సమయమిచ్చుచు వారికి అందుబాటులో నుండవలెను.

"జనులతో కలిసి కూర్చుండుటకై" కాపరులకు కొంత సమయ మవసరము

యెహెజ్కేలు కాపరి కాకపోయినప్పటికి – తాను నడిపించు ప్రజలతో గడుపుటకై అవసరమైన సమయమును పుచ్చుకొనుటలో మంచి నాయకుని మాదిరిగా నున్నాడు.

యెహెజ్కేలు 3 : 15

"నేను కెబారునది దగ్గర తేలాబీలు అను స్థలమందు కాపరముండు చెరపపట్టబడిన వారి యొద్దకు వచ్చి, వారు కూర్చున్న స్థలమందు కూర్చుండి యేమియు చెప్పకయు కదలకయు నున్న వాడనై యేడు దినములు వారి మధ్యనుంటిని."

**శక్తికి మూలాధారము**

ఆ విధముగా చేయుట ద్వారా కాపరులు తమకు సంబంధించిన జనుల ఉత్సాహబలములకు మూలాధారమగుచున్నారు.

ఫిలిప్పీ 1 : 27, 28

"మీరు ఏ విషయములోను ఎదిరించువారికి బెదరక, అందరును ఒక్క భావముతో సువార్త పక్షమున పోరాడుచు ఏక మనస్సు గలవారై నిలిచియున్నారని నేను మిమ్మును గూర్చి వినులాగున."

హెబ్రీ 13 : 7

"మీకు దేవుని వాక్యము బోధించి మీ పైన నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు వారి విశ్వాసమును అనుసరించుడి."

గొర్రెల యెడల కనికరముగల హృదయము కావలెనంటే కాపరికి ఈలాంటి సన్నిహిత సంబంధము అవసరమై యున్నది.

లూకా 15 : 4

"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొర్రెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి తప్పిపోయినది దొరుకు వరకు దానిని వెదకవెళ్ళడా?"

**ప్రాణము పెట్టును**

కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము పెట్టుటకు యిష్టపడినవాడై యుండవలెఉన.

యోహాను 10 : 15

"తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఏలాగు ఎరుగుదునో అలాగే నేను నా గొర్రెలను ఎరుగుదును ... " మరియు గొర్రెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను."

1 యోహాను 3 : 16

"ఆయన మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీని వలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నము. మనము కూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణము పెట్టబద్ధులమైయున్నాము."

ప్రకటన 12 : 11

"వారు గొర్రెపిల్ల రక్తమును బట్టియు తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు."

కాపరులు గొర్రెలకొరకై సమర్పణ చేసికొని నమ్మకస్థులుగా నుండవలెను తమ కాపరి తమ యెడల సమర్పణ గలిగియున్నాడని జనులు చూచినప్పుడు వారు కూడ కాపరి యెడల సమర్పణ కలిగి యెడబాయక యుందురు. సమర్పణ అనగా ప్రాణమును, సమయమును, ఆసక్తి బలమును గొర్రెల కొరకై హెచ్చించుటయై యున్నది.

యోహాను 10 : 11

"నేను గొర్రెలకు మంచి కాపరిని మంచి కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము పెట్టును."

**నిర్లక్ష్యమును బట్టి గద్దింపబడిరి**

గొర్రెల అవసరతలను తీర్చక నిర్లక్ష్యము చేసినందుకు కాపరులు గద్దించబడిరి.

యెహెజ్కేలు 34 : 4

"బలహీనమైన వాటిని మీరు బలపరచు, రోగము గల వాటిని స్వస్థపరచరు గాయపడిన వాటిని కట్టుకట్టరు, తోలివేసిన వాటిని మరల తోలుకొనిరారు తప్పిపోయిన వాటిని వెదకరు అది మాత్రమేగాక మీరు కఠినమనస్కులై బలాత్కారముతో వాటిని ఏలుదురు."

యోహాను 20 : 12

"జీతగాడు గొర్రెల కాపరి కాడు గనుక గొర్రెలు తనవి కానందున తోడేలు వచ్చుట చూచి గొర్రెలను విడిచి పెట్టి పారిపోవును తోడేలు ఆ గొర్రెలనుపట్టి చెదరగొట్టును."

యిర్మీయా 23 : 2

"ఇశ్రాయేలు దేవుడైన యెహోవా తన జనులను మేపు కాపరులను గూర్చి యీలాగున సెలవిచ్చుచున్నాడు – మీరు నా గొర్రెలను గూర్చి విచారణ చేయక, నేను మేపుచున్న గొర్రెలను చెదరగొట్టి పారదోలితిరి ఇదిగో మీ దుష్క్రియలను బట్టి మిమ్మును శిక్షింపబోవుచున్నాము ఇదే యెహోవా వాక్కు."

### గాఢమైన ప్రేమ

ప్రతి గొర్రె విషయములో దేవుని లెక్క అప్పగింపవలెనని ఎరిగినవారై కాపరులు మిక్కుటమైన ప్రేమతో గొర్రెలను కాపుకాయవలెను.

హెబ్రీ 13 : 17

"మీ పైన నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్ప జెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు వారు దుఃఖముతో ఆ పని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి."

కాపరి తన ప్రాణము కంటె తన సేవకంటె, గొర్రెల క్షేమమును ఎక్కువగా ఎంచుకొనవలసియున్నాడు.

## కాపరి పరిచర్య (పాస్టర్)

### తప్పి పోయిన వారిని వెదకుట

దారి తప్పిన వారిని వెదకుట కాపరి పరిచర్య

లూకా 15 : 4

"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొర్రెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు – తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకు వరకు దానిని వెదకవెళ్ళడా?"

దేవుని సహవాసం విడిచి చల్లబడిన వారిని కాపరి ఎల్లప్పుడు వెదకి చేరుకొంటాడు తప్పిపోవడానికి ఆరంభించిన గొర్రెల విషయంలో మెలకువగా ఉంటాడు వాటి వెనుక వెళ్ళుతాడు వారి యొద్దకు వెళ్ళి వారిని దర్శించి తిరిగి దొడ్డిలోనికి రమ్మని హెచ్చరిక లిస్తాడు.

### మందనుకాయును

అపాయములనుండి కాపరి మందను కాపాడును

అపొ. కార్య. 20 : 29

"నేను వెళ్ళిపోయిన తర్వాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును."

లోపలి నుండిగాని, వెలుపలి నుండిగాని మందకు కలిగే అపాయాల విషయమై కాపరి ఎంతో మెళుకవ కలిగి

ఉండను ఎవరు బాధింపబడు చున్నారో లేక ఎవరు జారిపడి పోయారో కాపరికి తెలుసు అబద్ధ బోధలను సంఘములోనికి తెచ్చువారు లేక తగవులు, విమతములు కలిగించే వారి విషయంలో జాగ్రత్తగా ఉంటాడు.

### అవసరతలోనున్న వారిని అదుకొనును

కాపరి అవసరతలో నున్న వారిని అదుకొనును

యెషయా 58 : 6–7

"దుర్మార్గులు కట్టిన కట్లను విప్పుటయు, కాడిమాను మోకులు తీయుటయు, బాధింపబడిన వారిని విడిపించుటయు, ప్రతి కాడిని విరుగగొట్టుటయు నే నేర్పరచుకొనిన ఉపవాసము గదా! నీ ఆహారము ఆకలిగొనిన వారికి పెట్టుటయు, నీరక్త సంబంధికి ముఖము తప్పింప కుండుటయు, దిక్కు మాలిన బీదలను నీ యింట చేర్చుకొనుటయు, వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రములిచ్చుటయు యిదియేగదా నాకిష్టమైన ఉపవాసము."

కాపరి ఎల్లప్పుడు బాధింపబడు వారికి సహాయము చేయును పేదలను, విధవారాండ్రను, దిక్కులేని వారిని ఆదరించును రోగులను దర్శించి పరిచర్య చేయును. ప్రియులను పోగొట్టుకొని మరణ దుఃఖములో నున్న వారిని ఓదార్చును.

### గద్ధించి బుద్ధిచెప్పును

కాపరి పాపము చేసిన వారిని గద్దించి బుద్ది చెప్పును

కాపరి యొద్ద దుడ్డుకర్ర, దండము రెండు నుండును, దండముతో గొఱ్ఱెలను చేదుకొని రక్షించును దుడ్డుకర్రతో సరిదిద్ది సంరక్షించును.

కీర్తన 23 : 4

"గాఢాంధ కారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డు కఱ్ఱయు, నీ దండమును నన్ను అదరించును."

గొఱ్ఱెలు సంపూర్ణత పొందుటకు శిక్షణ అవసరము గొఱ్ఱెలను ప్రేమించు కాపరి వాటిని శిక్షించును

### నాయకులకు నాయకులు

కాపరులు నాయకులపై నాయకులుగా ఉందురు కాపరులు తమ సమయమును సద్వినియోగము చేసికొంటారు. బాధింప బడువారితో సమయము గడుపుట మాత్రమేగాక, క్రైస్తవ జీవితములో ఎదిగి సంపూర్ణత పొందు గొరు వారితో మరి ఎక్కువ సమయాన్ని గడుపుతారు.

వారు తమ సమయమంతా "తగులబెట్టే నిప్పు" నార్పడంతో గడిపి వేయక సంపూర్ణతగల వారి జీవితాల్లో "అగ్ని జ్వాలలను" వెలిగించడానికి మరి యెక్కువ సమయం వాడుకొంటారు నాయకులను ఐదు విధములైన పరిచర్యా ధర్మము లకొరకై దేవుడు పిలిచిన వారిని, వారు గుర్తించి, దేవుడు వారిని పిలిచిన పని కొరకై శిష్యులను గావించుటకు సమయం వెచ్చిస్తారు.

### గొఱ్ఱెలను మేపును

కాపరి గొర్రెలను మేపును

కాపరి తన మందకు దేవుని వాక్యమనెడి మేతను ఎంతో ప్రేమతోను నేర్పుతోను మేపును

యోహాను 21 : 15

"వారు భోజనము చేసిన తరువాత, యేసు సీమోను పేతురును చూచి – యోహాను కుమారుడవైన సీమోనూ వీరి కంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించు చున్నావా అని అడుగగా

అతడు – అవును ప్రభువా – నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను. యేసు – నా గొఱ్ఱెలను మేపుమని అతనితో చెప్పెను మరల ఆయన – యోహాను కుమారుడవైన సీమోనూ నన్ను ప్రేమించు చున్నావా? అని రెండవ సారి అడుగగా అతడు – అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించు చున్నాని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను. ఆయన – నా గొర్రెలను కాయుమని చెప్పెను మూడవసారి ఆయన – యోహాను కుమారుడవైన సీమోనూ నన్ను ప్రేమించుచున్నావా అని అతనిని అడిగెను.

నన్ను ప్రేమించు చున్నావా అని మూడవసారి అడిగినందుకు పేతురు వ్యసన పడి – ప్రభువా నీవు సమస్తము ఎరిగిన వాడవు నిన్ను ప్రేమించు చున్నాని నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను. యేసు – నా గొర్రెలను మేపుము."

ఒక కాపరి యేసు ప్రభువు యెడల గొప్ప ప్రేమను చూపించే మార్గం – దేవుని వాక్య సత్యములను ఆయన గొర్రెలకు మేపుట యేసు ప్రభు విచ్చిన సూచనలను బట్టి కాపరియొక్క ముఖ్యమైన కర్తవ్యము గొర్రెలను మేపుటయని ముమ్మారు ఒత్తి చెప్పెను.

కాపరి తన సమయాన్ని శక్తివంతముగా వినియోగించు కొనుట ద్వారా – అన్ని భాగాలలో తన పరిచర్యను సమానముగా జరిగించునట్లు చూచుకొనవలెను. తన కప్పగింపబడిన వాటన్నిటిలో కాపరి నమ్మకస్థుడుగా ఉండిన యెడల, గొర్రెలు కూడా నమ్మకముగా ఉండి స్థానిక సంఘములో దేవుని పనికై సమర్పణ చేసికొనును అట్లు చేయుట ద్వారా స్థానిక సంఘము ఎదిగి, పరిచర్యను అభివృద్ధి పరచుకొనును కాపరి తనకుగల గొర్రెల విషయమై నమ్మకముగా నుండిన యెడల దేవుని మరి ఎక్కువ గొర్రెల ననుగ్రహించును.

మత్తయి 25 : 21

"అతని యజమానుడు భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని అతనితో చెప్పెను."

**ఆత్మ వరములతో పనిచేయుట**

1 కొరింథి 12 : 31

"కృపావరములలో శ్రేష్ఠమైన వాటిని ఆసక్తితో అపేక్షించుడి ఇదియుగాక, సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను." కాపరులు కృపావరము లన్నిటియందును స్వాతంత్ర్యముగా క్రియ చేయువారై యుండవలెను. అయితే కాపరి పరిచర్యకు ప్రకటన వరములు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగియున్నవి.

బుద్ధి వాక్యము, జ్ఞాన వాక్యవరములు ద్వారా కాపరి ఒక విశ్వాసి జీవితములోని అవసరతను తెలిసికొన వచ్చును. అట్టి వారికి పరిచర్య చేయుటకై దేవుని ఏర్పాటు చొప్పున సమయమునకు ఆ విశ్వాసిని పిలిపించుట గాని, లేక కాపరి అక్కడికి వెళ్ళుటగాని చేయును.

ఆత్మల వివేచన వరము ద్వారా దేవుడు రాబోవు అపాయమును కాపరికి బయలు పర్చును పరిశుద్ధాత్మ ప్రకటన వరముల మూలముగా క్షణ క్షణము కాపరి నడిపించబడినప్పుడు, అతని పరిచర్య మరి గొప్ప శక్తివంతమైనదిగా ఉండును. సంఘమునకు మరి ఎక్కువ కాపుదల ఉండును.

**ప్రశ్నలకు - జవాబులు వ్రాయుము**

1. ఒక నిజమైన కాపరి జీవితములోను, పరిచర్యలోను ప్రత్యేకముగా అవసరమైన కొన్ని ముఖ్యమైన అర్హతలను వివరించుము.

2. గొఱ్ఱెలకు పరిచర్య చేయుటతో కాపరి చేయవలసిన కొన్ని ముఖ్య కార్యములను వ్రాయుము.

## పాఠము - 11

# ఉపదేశకుని వరములు

ఎఫెసి 4 : 13

"ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను."

1 కొరింథి 12 : 28, 29

"మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులనుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలనుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, ఆటు పిమ్మట కొందరిని అద్భుతములు చేయువారినిగాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములుగల వారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారినిగాను, కొందరిని నానా భాషలు మాటలాడు వారినిగాను నియమించెను అందరు అపొస్తలులా? అందరు ప్రవక్తలా? అందరు బోధకులా? అందరు అద్భుతమలు చేయువారా? అందరు స్వస్థపరచు కృపావరము గలవారా?

రోమా 12 : 4 – 7

"ఒక్క శరీరములో మనకు అనేక అవయవము లుండినను, ఈ అవయవములన్నిటికి ఒక్కటే పని ఏలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకని కొకరము ప్రత్యేముగా అవయవములమై యున్నాము.

మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వేర్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము గనుక ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము. పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగి యుందుము.

## ఉపోద్ఘాతము

### గొప్ప అజ్ఞ

యేసు ప్రభువు గొప్ప ఆజ్ఞ నిచ్చినప్పుడు సువార్తను ప్రకటించుడని విశ్వాసులకు అప్పగించుట మాత్రమేగాక, సమస్త జనులను శిష్యులుగా చేయుడనెను. ఈ పని బోధించుట ద్వారా చేయగలము.

మత్తయి 28 : 19–20

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నాయములోనికి వారికి బాప్తీస్మమిచ్చును నేను మీకు ఏయే సంగతులను అజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి, ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలముమీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.

### నిర్వచనము

బోధకుడనగా ఉపదేశించువాడు, తనబోధ మూలముగా యితరులు నేర్చుకొనునట్లు చేయును. అతడు లేఖనములోని గూఢార్థములను వెలికిదెచ్చి వివరించును. ఉపదేశ సిద్ధాంతములను ఇరుల కందించును.

క్రొత్త నిబంధనలో బోధకుని పరిచర్య కెంతో ప్రాధాన్యమున్నది బైబిలులోని పరిచర్యా వరముల పట్టికలు మూడ ింటిలోను బోధకుని పేరు చెప్పబడియున్నది.

### ఉద్దేశ్యము

ఐక్యతకు, అభివృద్ధికి, పరిపూర్ణతకు పరిచర్యకు బోధ అవసరము

ఎఫెసి 4 : 11 – 13

“మనమందరము విశ్వాస విషయములోను, దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను, ఏకత్వము పొంది సంపూర్ణ పురుషుల మగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవార మగువరకు ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకొను, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.”

విశ్వాసులు అభివృద్ధి చెంది ఎదుగుటకు బోధకుని పరిచ్య తప్పక అవసరము.

ఎఫెసి 4 : 15

“ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదుము.”

**హెబ్రీ పదములు**

బోధకుని పరిచ్యను తెలియజేయునట్టి రెండు హెబ్రీ మాటలు పాత నిబంధనలో వాడబడినవి.

**తెలియ పర్చుట**

“యారా నీటి వలె పడుట (వర్షము వలె) (వ్రేలెత్తి) చూపుట. దీనిని – మార్గము చూపు తెలియపర్చు, ఉపదేశించు, ఉంచు, గురిచూచు, ప్రదర్శించు, బోధించు, కురిపించు అను అర్థములలో అనువాదము చేయబడినది

నిర్గమ 4 : 12, 15

“కాబట్టి వెళ్ళుము, నేను ని నోటికి తోడైయుండి నీవు ఏమి పలుక వలసినది బోధించెదనని అతనితో చెప్పెను.”

“నీవు అతనితో మాటలాడి అతని నోటి మాటలు అందించవలెను, నేను నీ నోటికి అతని నోటికి తోడైయుండి మీరు చేయవలసిన దానిని బోధించెదను.”

నిర్గమ 18 : 20

“నీవు వారికి ఆయన కట్టడలను ధర్మశాస్త్ర విధులను బోధించి వారు నడువవలసిన త్రోవను వారు చేయవలసిన కార్యములను వారికి తెలుపవలెను.”

నిర్గమ 35 : 34

“అతడు దాసుగోత్రికుడును, అహీసామాకు కుమారుడునైన ఆహోల్ యాబును ఇతరులకు నేర్పునట్టు వారిని బుద్ధి పుట్టించెదను.”

**శ్రద్ధగా బోధించుట (LAMAD)**

“లామాద్” అనగా బ్రతిమాలి, లేక బెత్తము వాడి బలవంతముగా నేర్పుట, దీనినే శ్రద్ధగా బోధించు, నేర్పు, నిపుణునిచేయు, ఉపదేశించు, ఉపదేశకుడు, లేక తెలియపర్చుట అని తర్జుమా చేసిరి.

ద్వితీయోపదేశ 5 : 1

“మోషే ఇశ్రాయేలీయులందరిని పిలిపించి యిట్లనెను – ఇశ్రాయేలీయులారా, నేను మీ వినికిడిలో నేడు వున్న కట్టడలను, విధులను విని వాటిని నేర్చుకొని వాటి ననుసరించి నడుపుడి.”

కీర్తన 119 : 7

“నీతి గల నీ న్యాయ విదులను నేనునేర్చుకొనునప్పుడు యధార్థ హృదయములో నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను.”

ద్వితీయోప 11 : 19

“నీవు నీ యింట కూర్చుండునప్పుడు త్రోవను నడుచునప్పుడు పండుకొనునప్పుడు, లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి”

ఎజ్రా 7 : 10

“ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడచుకొనటకును, ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను, విధులను నేర్పుటకును ధృఢ నిశ్చయము చెపికొనెను.”

కీర్తన 25 : 4 , 5

“యెహోవా నీ మార్గములను నాకు తెలియజేయుము నీ త్రోవలను నాకు తేటపరచుము. నన్ను నీ సత్యము ననుసరింపజేసి నాకు ఉపదేశము చేయుము. నీవే నా రక్షణకర్తవైన దేవుడవు దినమెల్ల నీ కొరకు కనిపెట్టు చున్నాను.”

ఈ హెబ్రీ పధముల ప్రకారము బోధకుడు అనగా మార్గమును వ్రేలెత్తి చూపువాడు, నడిపించువాడు, తెలియపర్చువాడు, ఉపదేశించువాడు, దేవుని మార్గములను చూపించువాడు అని అర్ధము.

అతని బోధ వర్షము దిగివచ్చినట్టు కురియును బోధకుడు ఉపదేశించుట యందు నేర్పుగలవాడై యుండి, యితరులు నేర్చుకొనజేయును. ప్రజలు దేవుని మార్గములలో నడుచుకొనునట్లు అతని బోధ బ్రతిమాలును లేదా, బెత్తముతో దండ ించినట్లుండును.

**గ్రీకు పదములు**

క్రొత్త నిబందనలో బోధకుని గూర్చి ఆరు పదములు వాడబడినవి. అవి యివన్నీ ఒకే మూలపదము నుండి వచ్చినవి.

*** ఉపదేశించుటకు (DIDASKO)**

“డైదాస్కో” అనగా నేర్పుటకు, బోధించుటకు అని అర్ధము. “బోధించు” అని తర్జుమా చేయబడింది.

*** ఉపదేశకరమైన (DIDASTIKOS)**

“డై డాక్టికొస్” అనగా ఉపదేశకరమైనది “బోధించ గలిగినది” అని తర్జుమా చేయబడినది

*** ఉపదేశించబడినది (DIDAKTOS)**

“డైడాక్టోస్” అనగా బోధవలన ఒప్పుకొనిన దానిని గూర్చి ఉపదేశింపబడినది.

“బోధించు దానిని గూర్చి బోధించబడినది” అని తర్జుమా చేయబడినది

*** ఉపదేశము (నామ) (DIKASKALIA)**

“డైకాస్కలిను” అనగా ఉపదేశము చేసిన లేక చెప్పబడినది. దీనిని “సిద్ధాంతము, విద్య, బోధ” అని తర్జుమా చేసిరి.

### * ఉపదేశకుడు (DIKASKOLOS)

డైకాస్కోలోస్ (Dikaskolos) అనగా ఉపదేశకుడు

"వైద్యుడు" అని 11 సార్లు

"జయమానుడు" అని 47 సార్లు

"బోధకుడు" అని 10 సార్లు

"శాస్త్రీ" అని 67 సార్లు ఇది తర్జుమా చేయబడినది.

### * ఉపదేశించు (క్రియ)

డైడాచి (Didache) అనగా ఉపదేశించు లేక ఉపదేశించు కార్యము. ఇది "సిద్ధాంతము, బోధించబడినది" అని తర్జుమా చేయబడినది.

కాబట్టి బోధకుడు అనగా ఉపదేశించువాడు, తన బోధ వలన యితరుల నేర్చుకొనజేయువాడు అని అర్థమిచ్చు చున్నది.. సిద్ధాతంతములను ఇతరులకు విపులీకరించి, వివరముగా బోధించువాడు అని చెప్పవచ్చును.

ఐదు విధములైన పరిచర్యలో ఒక భాగముగా న్ను బోధకుడు, ఇతరులకు ఉపదేశించుటకై దేవుని ద్వారా ఎన్నుకొనబడినవాడు.

### బోధకుడుగా యేసు ప్రభువు

బోధకునికి మన ప్రధానమైన ఉదాహరణ యేసు ప్రభువు బోధకుడుగా ఉండుటకై పిలువబడిన వారెవడైనను, సువార్త లన్నిటిలో నుండి బోధకుడైన ఆయన జీవితమునెత్తి చదువుకొనవలసి యున్నాడు."

### గుర్తించబడెను శిష్యుల ద్వారా

శిష్యులు ఆయనను బోధకునిగా ఎరిగి, బోధకుడని పిలిచి యున్నారు.

మార్కు 4 : 38

"ఆయన దోనె అమరమున తలగడ మీద తలవాల్చుకొని నిద్రించుచుండెను. వారయనను లేపి – బోధకుడా మేము నశించిపోవుచున్నాము నీకు చింతలేదా? అని ఆయనతో అనిరి."

యోహాను 13 : 13

"బోధకుడనియు, ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు నేను బోధకుడును, ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే."

### పరిసయ్యు ద్వారా

పరిచసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు యేసు బోధకుడని ఎరిగి బోధకుడని పిలిచిరి. రాజ్య సంబంధమైన తగవులలోను, యూదుల ధర్మ శాస్త్ర సంబందమైన తగవులలోను ఆయనను యిరికించుటకై ఆయన బోధలను వాడుకొనజూచిరి.

మత్తయి 22 : 15 – 17

"అప్పుడు పరిసయ్యులు వెళ్ళి మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని ఆలోచన చేయుచు – బోధకుడా, నీవు సత్యవంతుడనై యుండి దేవుని మార్గము సత్యముగా బోధించుచున్నావనియు నీవు ఎవనిని లక్ష్యపెట్టవనియు మోహమాటము

లేనివాడవనియు ఎరుగుదుము నీకేమి తోచుచున్నది? కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా? మాతో చెప్పుమని అడుగుటకు హేరోదీయులతో కూడ తమ శిష్యులను ఆయన యొద్దకు పంపిరి.

**ధనవంతుడైన యౌవన అధికారి ద్వారా**

ధనవంతుడు, యౌవనుడైన అధికారి యేసును "సద్బోధకుడా" అని పిలిచెను.

మార్కు 10 : 17

"ఆయన బయలు దేరి మార్గమున పోవుచుండగా ఒకడు పరుగెత్తికొని వచ్చి ఆయన యెదుట మోకాళ్ళూని, సద్బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయుదునని ఆయన నడిగెను."

నికోదేము బోధకుడై యుండియు, యేసు ప్రభువు నొద్దకు బోధుకుడని వచ్చెను.

యోహాను 3 : 2

"అతడు రాత్రియందు ఆయన యొద్దకు వచ్చి, బోధకుడా, నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడనని మేమెరుగుదుము. దేవుడుతనికి తోడై యుంటేనేగాని, నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను."

**ఆయన వెళ్ళిన ప్రతి స్థలమందు**

ఆయన వెళ్ళిన ప్రతి స్థలమందు ఆయన బోధకుడనబడెను. జన సమూహములకు బోధించుటలో ఆయన ఎక్కువ సమయము గడిపెను.

మత్తయి 9 : 35

"యేసు వారి సమాజ మందిరములలో బోధించుచు, రాజ్య సువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన రోగమును, ప్రతి విధమైన వ్యాధిని స్వస్థపరచుచు సమస్త పట్టణముల యందును గ్రామముల యందును సంచారము చేసెను."

మత్తయి 11 : 1

"యేసు తన పండ్రెడుమంది శిష్యులకు ఆజ్ఞాపించుట చాలించిన తరువాత వారి పట్టణములలో బోధించుటకును, ప్రకటించుటకును అక్కడ నుండి వెళ్ళిపోయెను.

మత్తయి 13 : 54

"ఆయన అక్కడనుండి వెళ్ళి స్వదేశమునకు వచ్చి సమాజ మందిరములలో వారికి బోధించుచుండెను. అందువలన వారాశ్చర్యపడి – ఈ జ్ఞానమును ఈ అద్భుతములును ఇతని కెక్కడి నుండి వచ్చినవి?"

మత్తయి 21 : 33

"ఆయన దేవాలయములోనికి వచ్చి బోధించుచుండగా ప్రధాన యాజకులను ప్రజల పెద్దలును ఆయన యొద్దకు వచ్చి, ఏ అధికారము వలన నీ ఈ కార్యములు చేయుచున్నావు? ఈ అధికారి మెవడు నీ కిచ్చెనని అడుగగా... "

మార్కు 10 : 1

"ఆయన అక్కడనుండి లేచి యూదయ ప్రాంతములకును, యొర్దాను అద్దరికిని వచ్చెను. జనసమూహములు తిరిగి ఆయన మొద్దకు కూడి వర్చిరి ఆయన తన వాడుక చొప్పున వారికి మరల బోధించుచుండెను."

యేసు ప్రభువు సమాజమందిరములలో, దేవాలయములో, వీధులలో, కొండలపై తాను వెళ్ళిన ప్రతి స్థలమందు బోధించుచుండెను.

మార్కు 14 : 49

"నేను ప్రతి దినము దేవాలయములో మీ యొద్ద ఉండి బోధించు చుండగా మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే లేఖనములు నెరవేరునట్లు ఈలాగు జరుగుచున్నదని చెప్పెను."

లూకా 21 : 37

"ఆయన ప్రతి దినము పగటి యందు దేవాలయములో బోధించుచు రాత్రి వేళ ఒలీవల కొండకు వెళ్ళుచు కాలము గుడుపుచుండెను."

## యేసు ప్రత్యేకమైన విధముగా బోధించెను

### అధికారముతో

యేసు ప్రభువు దినములలో అనేకమంది బోధకులుండినప్పటికి ప్రజలు గుర్తించునంత భిన్నంగా ఆయన బోధ యుండెను తాము వినిన యితర బోధలలో లేని శక్తియు, పరిశుద్ధాత్మాభిషేకమును ఆయన బోధ యందుండెను గనుక జన సమూహములు ఆయన బోధకు ఆకర్షింపబడెను.

ఆయన గొప్ప అధికారముతో బోధించుట చూచి ఆశ్చర్యపడిరి.

మత్తయి 7 : 28, 29

"యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక, అధికారముగల వాని వలె వారికి బోధించెను."

ఈనాడు తన సంఘములో బోధించు బోదకులకు కూడా ఆయన ఆ విధమైన ఆత్మాభిషేకమును, అధికారమును అనుగ్రహించెను.

యేసు ప్రభువు బోధలలోని విజయము ఆయన నైపుణ్యము వలన గాని, ఆయన వాడిన పద్ధతుల వలన గాని వచ్చినది కాదు. ఆయన స్వరూప దర్శనమందుగాని, ఆయన వస్త్రధారణయందుగాని లేదు అది ఆయన అధికరాము వలన వచ్చినది.

### దేవుని ద్వారా పొందెను పరిశుద్ధాత్మాభిషేకము

యేసు ప్రభువు బోధలోని విజయమునకు కారణము ఆయన తండ్రి వలన పొందిన దానిని మాత్రమే బోధించెను. పరిశుద్ధాత్మాభిషేకముతోను, శక్తితోను బోధించెను.

యోహాను 8 : 28

"కావున యేసు మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయన ననియూ, నా యంతట నేనే ఏమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడు చున్నాననియు గ్రహించెదరు.

యోహాను 7 : 16

"అందుకు యేసు – నేను చేయు బోధ నాది కాదు నన్ను పంపిన వానిదే"

### ఉదాహరణలతో బోధించెను

యేసు ప్రభువు గ్రామములలో సంచారము చేయునప్పుడు దృశ్యమైనవి గాని లేక మాటల రూపములో న్ను

ఉదాహరణలను వినియోగించెను.

మత్తయి 9 : 16

"ఎవడును పాతబట్టకు క్రొత్త బట్ట మాసిక వేయుడు. వేసినయెడల ఆ మాసిక బట్టను వెలితి పరచును. చినుగు మరి యెక్కువగును."

**ఉపమానములు చెప్పెను**

యేసు ప్రభువు ఒక కథనుగాని, ఉపమానమునుగాని చెప్పి, ప్రజల జీవితములలో వానిలోని సత్యములకు అన్వయించెను

**ప్రజలుండిన పరిస్థితిలోనుండి మొదలు పెట్టెను**

ప్రజలేపరిస్థితిలో ఉన్నారో చూచి అక్కడ నుండి ప్రారంభించి తాను కోరిన స్థితికి వచ్చునట్లు బోధించెను. సమరయ స్త్రీ దీనికి చక్కని ఉదాహరణ.

యోహాను 4 : 10, 15, 25, 26

"అందుకు యేసు నీవు దేవుని వరమును నాకు దాహమున కిమ్మని నిన్ను అడుగుచున్న వాడెవడో అదియు ఎరిగి యుంటే నీవు ఆయనను అడుగుదవు. ఆయన నీకు జీవజలమిచ్చునని ఆమెతో చెప్పెను."

" ఆ స్త్రీ ఆయనను చూచి అయ్యా నేను దప్పిగొనకుండునట్లును, చేదుకొనుట కింత దూరము రాకుండునట్లును ఆ నీళ్ళు నాకు దయచేయుమని అడుగగా."

ఆ స్త్రీ ఆయనతో క్రీస్తనబడిన మెస్సియ వచ్చునని నేనెరుగుదను. ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియ జేయునని చెప్పగా, యేసు నీతో మాటలాడుచున్న నేను ఆయనని ఆమెతో చెప్పెను."

**ఆయన సందేశమును అద్భుతములు ఋజువు చేసినవి**

ఆయన చేసిన అద్భుతములు, ఆశ్చర్య కార్యముల ద్వారా జనులు యేసు నొద్దకు ఆకర్షింపబడిరి. ఆయన సందేశము దేవుని యొద్దనుండి వచ్చినదని అవి స్థిరపరచినవి.

లూకా 5 : 16, 17

"ఆయన ప్రార్థన చేయుటకు అరణ్యములోనికి వెళ్ళుచుండెను.

ఒకనాడాయన బోధించుచుండగా, గలలియ యూదయ దేశముల ప్రతి గ్రామము నుండియు యెరూషలేమునుండ ియు వచ్చిన పరిసయ్యులును ధర్మశాస్త్రోపదేశకులను కూర్చుండి యుండగా ఆయన స్వస్థపరచునట్లు ప్రభువు శక్తి ఆయన కుండెను.

యేసు ప్రభువు నొద్దకు వచ్చిన నికోదేము పరిసయ్యుడు, యూదుల అధికారియునై యుండెను. ఆయన చేయుచున్న అద్భుతములను బట్టి యేసు ఎవరో తాను ఎరిగియుంటినని నికోదేము చెప్పెను.

యోహాను 3 : 1

"యూదుల అధికారియైన నికోదేమను పరిసయ్యుడొకడుండెను. అతడు రాత్రి యందు ఆయన యొద్దకు వచ్చి – బోధకుడా, నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోదకుడనని మేమెరుగుదుము. దేవుడతనికి తోడై యుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని ఆయనతో చెప్పెను."

## బోధకులకు ఉదాహరణలు

### తిమోతి

తిమోతి అపొస్తలుడు, సువార్తకుడు, బోధకుడునై యుండెను

1 తిమోతి 2 : 7

"ఈ సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడనుగాను, అపొస్తలుడనుగాను, విశ్వాస సత్యములు విషయములో అన్యజనులకు బోధకుడను గాను నియమింపబడితిని, నేను సత్యమే చెప్పుచున్నాను అబద్ధమాడుట లేదు."

1 తిమోతి 1 : 11

"అయినను శ్రీమంతుడగు దేవుడు నాకు అప్పగించిన ఆయన మహిమ గల సువార్త ప్రకారము."

### బర్నబా పౌలు

శ్రమల పాలై పారిపోయిన కొందరు విశ్వాసులు గ్రీసు దేశీయులకు సాక్ష్యమిచ్చునందువలన, అంతి యోకయలో ఒక సంఘము అరంభమాయెను.

అపొ. కార్య. 11 : 21 - 26

"ప్రభువు హస్తము వారికి తోడై యుండెను. గనుక నమ్మినవారనేకులు ప్రభువు తట్టు తిరిగిరి.

వారిని గూర్చిన సమాచారము యెరూషలేములో నున్న సంఘపు వారు విని బర్నబాను అంతియోకయు వరకు పంపిరి. అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషించి ప్రభువును స్థిర హృదయముతో హత్తు కొనవలెనని అందరిని హెచ్చరించెను. అతడు పరిశుద్ధాత్మతోను విశ్వాసముతోను నిండుకొనిన సత్పురుషుడు. బహుజనులు, ప్రభువు పక్షమున చేరిరి అంతట అతడు సౌలును వెదకుటకు తార్సునకు వెళ్ళి అతనిని కనుగొని అంతియోకయకు తోడుకొని వచ్చెను వారు కలిసి ఒక సంవత్సరమంతయు సంఘములో ఉండి జహుజనులకు వాక్యమును బోధించిరి. మొట్టమొదట అంతియోకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి."

### నూతన విశ్వాసులకు బోధించెను

విశ్వాసులకు హింసించి వారు అంతియొకయకు పారిపోవుటకు కారకుడైన ఆ పౌలునే బర్నబా కనుగొని, నూతన విశ్వాసులకు బోధించుటకు తోడుకొని వచ్చెను.

ప్రవక్తల, అపొస్తలులతో కలసి పని చేసిరి. అందుచేతనే నూతన సంఘమును స్థాపించుటకై ప్రవక్తలు యెరూషలేమునుండి వచ్చిరి తరువాత బర్నబా వెళ్ళి సౌలును కనుగొని బోధించుటకై తోడుకొని వచ్చెను.

### ప్రవక్త - బోధకుడు

అపొస్తలులుగా పంపబడక పూర్వము, పౌలు బర్నబాలు ప్రవక్తలుగాను, బోధకులుగాను ఉండిరి.

అపొ. కార్య. 13 : 1

"అంతియొకయలో నున్న సంఘములో బర్నబా, నీగెరనబడిన సుమెయోను, కురేనీయుడైన లూకియా, చతుర్థాధిపతియైన హేరోదుతోడూడ పెంచబడిన మన యేసు, సౌలు అను ప్రవక్తలును, బోధకులును ఉండిరి."

### అపొస్తలుడు - బోధకుడు

పౌలు అపొస్తలుడుగాను, బోధకుడుగాను ఎడతెగక పరిచర్య చేసెను.

1 తిమోతి 2 : 7

"ఈ సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడనుగాను, అపొస్తలుడనుగాను, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు బోధకుడను గాను నియమింపబడితిని నేను సత్యమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు.

2 తిమోతి 1 : 11

" ఆ సువార్త విషయములో నేను ప్రకటించువాడనుగాను, అపొస్తలుడనుగాను, బోధకుడనుగాను నియమింపబడ ితిని."

### అపొల్లో

అపొల్లో బోధకుడై యుండెను

అపొ. కార్య. 18 : 24-26

"అలెక్సంద్రియ వాడైన అపొల్లో అను ఒక యూదుడు ఎఫెసుకు వచ్చెను అతడు విద్వాంసుడును లేఖనముల యందు ప్రవీణుడునై యుండెను. అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తిస్మము మాత్రమే తెలిసికొనిన వాడైను యేసునుగూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచు, సమాజ మందిరములో ధైర్యముగా మాటలాడ నారంభించెను.

## బోధ ఐక్యతను తెచ్చును

బోద మూలముగా క్రీస్తు శరీరములో విమతములు కలుగవు అది సంఘములో ఐక్యతను కలిగించవలెను.

1 కొరింథి 3 : 5 - 11

"అపొల్లో ఎవడు? పౌలెవడు? పరిచారకులే గదా, ఒక్కొక్కరికి ప్రభువను గ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి. నేను నాటితిని అపొల్లో నీళ్ళు పోసెను. వృద్ధి కలుగుజేసినవాడు దేవుడే కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గాని, నాటువానిలోనైనను నీళ్ళు పోయివానిలోనైనను ఏమియు లేదు. నాటువాడును, నీళ్ళుపోయి వాడును ఒక్కటే ప్రతివాడు తాను చేసిన కష్టము కొలది జీతము పుచ్చుకొనును. మేము దేవుని జతపనివారమైయున్నాము. మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు.

దేవుడు కనుగ్రహించిన కృప చొప్పున నేను నేర్పరియైన శిల్పాకారుని వలె పూనాది వేసితిని. మరియొకడు దానిమీద కట్టుచున్నాడు. ప్రతివాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచుకొనవలెను. వేయబడినది తప్ప మరియొక్క పునాది ఎవడును వేయనేరడు ఆ పునాది యేసు క్రీస్తే."

### ప్రశ్నలకు - జవాబులు వ్రాయుము

1. మత్తయి 28 : 9, 20 ప్రకారము సమస్త జనులను శిష్యులనుగా ఎట్లు చేయగలము?

2. బోధకుని కొరకు వాడబడిన మూడు గ్రీకు, హెబ్రీ భాషా పదములలో ఒక దానికి నిర్వచనమును గాని, అనువాదమునుగాని తెలియజేయుము?

3. యేసు ప్రభువు పరిచర్యలో ఆనాటి బోధకులనుండి ఆయన బోధన, ప్రత్యేక్షపరచి చూపించునట్టి మూడు విషయములను వ్రాయుము?

## పాఠము - 12

# బోధకుని పరిచర్యావరము

# బోధకుని గుర్తులు

### ప్రత్యేకమైన అభిషేకము

ఏ క్రైస్తవుడైనను బైబిలును గూర్చి తనకు తెలిసిన దానిని బోధించగలడు అయితే బోదకుడుగా పిలువ బడుట దేవుని వరము.

బోధంచుటకు సహజ సామర్థ్యము గలిగినందు చేతగాని, బోధించుటకు సహజమైన అభిలాష కలిగి యున్నందుచేతగాని అతడు బోధకుడు కాడు.

బోధకుని పరిచర్యావరము శుష్కించి యుండునది కాదు. అది పరిశుద్ధాత్మాభిషేకముతో జీవజల ప్రవాహములను అందించునట్టిది.

1 యోహాను 2 : 20, 27

"అయితే మీరు పరిశుద్ధుని అభిషేకమును పొందినవారు గనుక సమస్తమును ఎరుగుదురు."

"అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింప నక్కరలేదు ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే కాని అబద్ధము కాదు. అని అన్నిటిని గూర్చి మీకు బోధించుచున్న ప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారముగాను ఆయనలో మీరు నిలుచుచున్నారు."

### సాధు స్వభావము

బోధకులు ప్రజల యెడల సాధువులుగాను, దీనులుగాను నడచుకొనవలెను. ప్రజలు తమ బోధ విని అంగీకరించవలెనంటే వారు వారించు గలవారుగా నుండరాదు.

బోధకుడు (వినుబుద్ధి గలవాడుగా) శిష్యుని స్వభావము గలవాడై యుండవలెను.

బోధకుని పరిచర్యావరము క్రీస్తు శరీరమునకు అవసరమై యున్నది.

### వాక్యమును నేర్చుకొనువాడు (విద్యార్థి)

తిమోతి అభిషిక్తుడైన బోధకుడని మెరుగుదుము. అతడు అపొస్తలుడు కూడా, ఆయినను పౌలు వాక్యమును నేర్చుకొనుమని ప్రోత్సహించెను.

2 తిమోతి 2 : 15

"దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము."

### పరిశుద్ధాత్మనిపై ఆధారపడినవాడు

బోధకుడు బోధించుటకు సిద్ధపడునప్పుడు పరిశుద్ధాత్మపై ఆదారపడవలెను. దైవ వాక్యమును వెలిగించి జీవ

మిచ్చువాడు పరిశుద్ధాత్ముడే.

యోహాను 14 : 26

"ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మా సమస్తమును మీకు బోధించి, నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును."

ఎఫెసి 1 : 17

"మరియు మీ మనోనేత్రములు వెలిగింపబడినందున ఆయన మిమ్మును పిలిచిన పిలుపు వల్లనైన నిరీక్షణ యెట్టిదో, పరిశుద్ధులలో ఆయన స్వాస్థ్యము యొక్క మహిమైశ్వర్య మెట్టిదో, ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తి యొక్క అపరిమితమైన మహాత్మ్యమెట్టిదో మీరు తెలిసికొనవలెనని, మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క దేవుడైన, మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుటయందు, మీకు జ్ఞానమును, ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు నేను నా ప్రార్థనలయందు మిమ్మును గూర్చి విజ్ఞాపన చేయుచున్నాను."

1 కొరింథి 2 : 3

"మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక, ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము."

**అధికారముతో మాట్లాడును**

మనకు మాదిరి బోధకుడైన యేసు, అధికారముతో బోధించియున్నాడు గనుక, బోధకుడు అధికరాముతో బోధించవచ్చును.

మత్తయి 7 : 28, 29

"యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జన సమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక, అధికారముగల వానివలె వారికి బోధించెను."

**హెచ్చు సంఖ్య**

మంచి సామర్థ్యము గల బోధకులు తాము బోధించిన వారి జీవితములు ద్వారా తమ సంఖ్యను రెట్టింపు చేసి కొందురు.

2 తిమోతి 2 : 2

"నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకును బోధించుటకు సామర్థ్యము గల నమ్మకమైన మనుష్యులకు అప్పగించుము."

బోధకులు వాక్య పరిచర్యకై తమ్మును అప్పగించుకొందురు వారి బోధ దేవుని ప్రజలలో వాక్యముయెడల ప్రేమా గౌరవములను పుట్టించును విశ్వాస విషయములో వారిని పరిపూర్ణులను చేయును.

## ఇతరుల బోధకు చెవి యొగ్గుదురు

బోధకులు ఇతరుల బోధను అంగీకరించు మంచి మనస్సును కలిగియుందురు తమ మట్టుకు తాము ఎల్లప్పుడు వాక్య ధ్యానమునందు మునిగియుండ వలసియున్నారు.

రోమా 2 : 21

"ఎదుటి వానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా?"

## పరిశుద్ధాత్మ ద్వారా బోధింపబడును

బోధకుడు పరిశుద్ధాత్మ ద్వారా బోధింపబడవలసియున్నాడు.

1 కొరింథి 2 : 13

"మనుష్య జ్ఞానము నేర్పు మాటలతోగాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము."

నిజమైన బోధకులు తమకు గల శక్తినంతటిని బోధించుటలో వినియోగింతురు తమకు తెలిసిన ఏ సత్యము నైనను విను వారికి బోధించకుండ విడిచిపెట్టరు.

మత్తయి 10 : 24, 25

"శిష్యుడు బోధకుని కంటె అధికుడు కాదు, దాసుడు యజమానుని కంటె అధికుడు కాదు. శిష్యుడు తన బోధకుని వలెను, దాసుడు తన యజమానునివలెను ఉండిన చాలును.

అపొ. కార్య. 20 : 20

"మరియు ప్రయోజనకరమైనది ఏదియు దాచుకొనక బహిరంగముగాను, ఇంటింటను మీకు తెలియజేయుచు బోధించును..... "

అపొ. కార్య. 20 : 27

"దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు."

## దేవుని వాక్యము నెరిగియుండును

బోధకుడు తాను బోధించు వాటన్నిటి విషయములో దేవుని వాక్య జ్ఞానము సంపూర్ణముగా కలిగియుండును బోధకులను కష్టమైన ప్రశ్నలడుగుట నేర్చుకొనువారి స్వభావము.

మార్కు 12 : 14, 15

"కైసరుకు పన్నిచ్చుట న్యాయమా? కాదా? ఇచ్చెదమా? ఇయ్యకుందుమా? అని ఆయనను అడిగిరి. ఆయన వారి వేషధారణను ఎరిగి మీరు నన్ను ఎందుకు శోధించుచున్నారు...."

విషయములను బోధపరచుటకు అవసరమైన నిష్కర్షమైన పదజాలము నుపయోగించుటలో బోధకుడు బహు జాగ్రత్త కలిగియుండును.

మత్తయి 22 :15

“అప్పుడు పరిసయ్యులు వెళ్ళి మాటలలో ఆయనను చిక్కుపరచవలెనని ఆలోచన చేయుచు...”

జీవితములోని ప్రతి పరిస్థితికి వాక్యమును అన్వయము చేసికొను శక్తి బోధకుని కుండవలెను, బోధకుడు ఎడతెగక విశ్వాసులకు ఎడతెగక వాక్యమును నూరిపోయిచు వారిని స్థిరులను గావించవలెను.

హెబ్రీ 5 : 12

“కాలమును బట్టి చూచితే, మీరు బోధకులుగా ఉండవలసిన వారైయుండగా దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు మీకు మరల బోధింపవలసి వచ్చెను.”

## మాదిరికరమైన జీవితము

యేసు ప్రభువు బోధించిన వానిని నేర్చుకొనుట కంటె ముందుగా శిష్యులు ఆయన చేసిన వాటిని నేర్చు కొనిరి.

అపొ.కార్య. 1 : 1

“ ఓ థెయోఫిలా .... ఆయన చేయుటకును, బోధించుటకును అరంభించిన వాటి నన్నిటిని గూర్చి నా మొదటి గ్రంధమును రచించితిని.”

బోధకుడు మాదిరికరమైన జీవితం గలవాడై యుండి, తాను బోధించు వాటినన్నిటిని జరిగించువాడై యుండ వలెను.

మత్తయి 23 : 1-3

“అప్పుడు యేసు జన సమూహములతోను తన శిష్యులతోను యిట్లనెను. శాస్త్రులును, పరిసయ్యులను మోషే ఫీఠమందు కూర్చుండువారు గనుక, వారు మీతో చెప్పు వాటన్నిటిని అనుసరించి గైకొనుడి. ఆయినను వారి క్రియల చొప్పున చేయకుడి వారు చెప్పుదురే గాని చేయరు.”

## జీవితములను మార్చుటకు బోధించును

దేవుని హృదయమును, మనస్సును వినువారు గ్రహించి తాము వినిన దానికిలోబడి అనుగుణముగా నడుచుకొనుట చూచినప్పుడు బోధకుల పనికి నెరవేర్చు కలుగుచున్నది.

ద్వితీయో 4 : 5

“నా దేవుడైన యెహోవా నా కాజ్ఞపించినట్లు మీరు స్వాధీనపరచుకొనబోవు దేశమును మీరాచరింపవలసిన కట్టడలను విధులను మీకు నేర్పితిని ఈ కట్టడలన్నిటిని మీరు గైకొని అనుసరింపవలెను.”

ద్వితీయో 31 : 12, 13

“మీ దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి నడచుకొనునట్లు పురుషులేమి, స్త్రీలేమి, పిల్లలేమి, నీ పురములలో నున్న పరదేశులేమి, వాటిని విని నేర్చుకొనుటకై అందరిని పోగుచేయవలెను. ఆలాగు నేర్చుకొనిన యెడల దాని నెరుగని వారి సంతతి వారు దానిని విని, మీరు స్వాధీనపరచుకొనుటకు యొర్ధానును దాటబోవుచున్న దేశమున మీరు బ్రతుకు దినములన్నియు మీ దేవుడైన యెహోవాకు భయపడుట నేర్చుకొందురు.”

దేవుని వాక్యములో నుండి అనుభవపూర్వకమైన జీవిత సత్యములను బోధకుడు బోధించినప్పుడు గొప్ప ఫలితములను

చూడగలము. పౌలు ఎఫేసులో నున్న విశ్వాసులకు బోధించుట ద్వారా తన శిష్యులందరి జీవితములలో తన్ను తాను అగపరచుకొనగలిగినాడు తత్ఫలితముగా ఆసియాలో నున్న వారందరు సువార్తను వినిరి.

అపో. కార్య. 19 : 9, 10

"అతడు శిష్యులను ప్రత్యేకపరిచుకొని ప్రతిదినము తురన్ను అను ఒకని పాఠశాలలో తర్కించుచు వచ్చెను. రెండేండ్లవరకు ఈలాగున జరిగెను గనుక యూదులేమి, గ్రీసు దేశస్థులేమి, ఆసియాలో కాపురమున్న వారందరును ప్రభువు వాక్యమును వినిరి."

### ఆర్థిక సహాయము

తాను బోధించుచున్న వారి ద్వారా బోధకుడు ఆర్థిక సహాయమును పొందవలెను.

గలతి 6 : 6

"వాక్యోపదేశము పొందువాడు ఉపదేశించువానికి మంచి పదార్థములన్నిటిలో భాగమియ్యవలెను."

స్థానిక సంఘము కాపరికి సంపూర్ణమైన ఆర్థిక సహాయమిచ్చి పోషించినట్లే, అపొస్తలుడు, ప్రవక్త, సువార్తికుడు, బోధకుడు అను వారికి కూడా ఆర్థిక సహాయమిచ్చుటకు ఒక పద్ధతి యుండవలెను.

అపొస్తలుడు, ప్రవక్త, ఒక క్రొత్త సంఘమును స్థాపించు తరుణములలో వారిని పంపిన సంఘము ద్వారా వారు ఆర్థిక సహాయమును పొందవలెను. అయితే ఆ సంఘము అభివృద్ధి చెందిన కొలది సువార్తికులను, బోధకులను, కాపరులను తాను పోషించుకొనవలెను.

సంఘము తగినంతగా అభివృద్ధి చెందిన తర్వాత ఆర్థిక సహాయముతో తానై అపొస్తలులను, ప్రవక్తలను యితర ప్రాంతములకు పంపుచుండవలెను.

## బోధించు పద్ధతులు

### మాదిరి చూపుట ద్వారా

తాను చేయు క్రియల ద్వారా బోధకుడు బోధించును. తన్ను తాను మాదిరిగా ఆగపరచుకొనును బోధకుని జీవితము "తెరువబడిన గ్రంథము" వలెను, ఇతరులకు మంచి ఉదాహరణగాను ఉండవలెను.

2 తిమోతి 3 : 10

"అయితే నీవు నా బోధను నా ప్రవర్తనను, నా ఉద్దేశమును, నా విశ్వాసమును, నా దీర్ఘ శాంతమును నా ప్రేమను, నా ఓర్పును.... తెలిసికొనినవాడవై నన్ను వెంబడించితివి."

యోహాను 13 : 12-15

"వారి పాదములు కడిగి తనపై వస్త్రము వేసికొనిన తరువాత, ఆయన మరల కూర్చుండి, నేను మీకు చేసిన పని మీకు తెలిసినదా? బోధకుడనియు, ప్రభువనియు, మీరు నన్ను పిలుచుచున్నారు నేను బోధకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే. కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను

ఒకరు కడుగవలసినదే నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని.”

## వెల్లడించుట ద్వారా

బోధకుడు మాదిరి చూపించుట ద్వారా, బోధించుటయే గాక, దైవ వాక్యములోని సత్యములను వెల్లడించుట ద్వారా కూడ బోధించును. బోధించుటలో సామర్థ్యము నగపరచును వాక్యజ్ఞానముపైనను, సత్యమును గ్రహించుటయందును, ఆ సత్యములను ఏలాగు సమన్వయము చేసికొనవలెననెడి తెలివిపైనను, అతని బోధలు ఆధారపడుట ముఖ్యము.

## బోధకులనేలాగు పరీక్షించవచ్చును

యాకోబు 3 : 1

“నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి.”

బోధకుని పరిచర్యను తెలికగా ఎంచుకొనకూడదు అది సంఘ విషయములో గొప్ప అధికారము గల పరిచర్య గాబట్టి బోధకునికి గొప్ప బాధ్యత యున్నది.

మన మధ్య పని చేయువారిని మన మెరుగవలసి యున్నామని చెప్పబడినది సంఘములో ఏ పరిచర్య కొరకైనను ఒక వ్యక్తిని నియమించుటకు ముందుగా, ఆ వ్యక్తి యొక్క పరిచర్యను గూర్చి తెలిసికొనుటకై శ్రద్ధ తీసుకొనవలెను.

1 థెస్స 5 : 12

“మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారై యుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్నన చేసి.”

1 తిమోతి 6 : 3-5

“ఎవడైనను మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క హితవాక్యములను దైవభక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింపక, భిన్నమైన బోధ నుపదేశించిన యెడల, వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు, వాగ్వాధములను గూర్చియు వ్యర్థముగా ప్రయాసపడుచు గర్వాంధుడగును వీటి మూలముగా అసూయ కలహము, దూషణలు దురనుమానములను కలుగుచున్న చెడిపోయిన మనస్సు కలిగి సత్యహీనులై దైవభక్తి లాభసాధకమనుకొను మనుష్యుల వ్యర్థ వివాదములను కలుగుచున్నవి.”

## అబద్ధ బోధలు

వ్రాయబడిన దైవవాక్యమునకు విరోధమైన దేనినైనను ఒకడు బోధించిన యెడల అది అబద్ధ బోధ దాని జాగ్రత్తగా విడువవలెను.

2 తిమోతి 2 : 1

“మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి అటువలె మీలోను అబద్ధ బోధకులుందురు మీరు తమ్మును కొనినిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగుజేసికొనుచు, నాశనకరమగు

భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.

2 తిమోతి 4 : 3

"ఎందుకనగా జనులు హిత బోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని."

## నాశనకరమగు భిన్నాభిప్రాయములు

### మనుష్యుల పారంపర్యా చారములు

ఏ బోధకుడైనను ప్రకటిచబడిన దేవుని వాక్యమునకు విరోధమైన నాశనకరమగు భిన్నాభిప్రాయములను గని, మనుష్యుల పారంపర్యాచారములను గాన బోధించిన యెడల వానిని ఖండించి బుద్ధిచెప్పి వెళ్ళగొట్టవలెను.

### వాక్యము ద్వారా పరీక్షించవలెను

దేవుని వాక్యములో నుండి మనము జాగ్రత్తగా పరీక్షించుకొనవలెను

అపో. కార్య. 17 : 11

(బెరయలోనివారు) థెస్సలోనీకలో నున్న వారికంటె ఘనులై యుండిరి. గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయను చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి."

### కోరిన ప్రయోజనమును బట్టి పరీక్షించవలెను

నాయకుడు పురికొల్పబడిన ప్రయోజనమేమై యున్నదా? అని జాగ్రత్తగా పరీక్షించవలెను.

దుర్లాభాపేక్షతో బోధించువారిని, పరిచర్య చేయువారిని మనము జాగ్రత్తగా కనిపెట్టి చూచుకొనవలెను.

తీతు 1 : 10, 11

"అనేకులు విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులను వదరుబోతులను మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్ళు మూయింపవలెను అట్టివారు ఉపదేశింపకూడని వాటిని దుర్లాభము కొరకు ఉపదేశించుచు కుటుంబములకు కుటుంబములనే పాడు చేయుచున్నారు."

2 పేతురు 2 : 3

"వారు అధికలోభులై కల్పనా వాక్యములు చెప్పుచు మీ వలన లాభము సంపాదించుకొందురు. వారికి పూర్వమునుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు వారి నాశనముకునికి నిద్రపోదు."

### సంబంధములను పరీక్షించుము

స్థానిక సంఘ హద్దులకును, పరిమితులకును వెలుపల పనిచేయు పరిచర్యలు ఏవైన కలవా యని చూచుకొనవలెను.

రోమా 13 : 1, 2

"ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికరాములు దేవుని వలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించువాడు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు."

ముగింపు

క్రీస్తు శరీరములో బోధకుల పరిచర్య చాలా ప్రాముఖ్యమైనది కొందరు పరిచర్య ఒక ప్రత్యేక స్థానిక సంఘమునకే పరిమితమై యుండవచ్చును. కాని తక్కిన వారు ఇతర సంఘములలో బోధించుటకై పంపబడవలెను.

మనము వాక్యమందు సమస్థితి యందు నిలిచి యుండునట్లు బోధకులు సహాయపడుచున్నారు. దేవుని వాక్యములో మంచి పునాది వేసి మనము తిన్నని మార్గములో ఉండునట్లు చూచుచున్నారు.

---- 0 ----